# డిషేన్ ఔషధ దర్శిని

(హెర్బో మినరల్ గైడ్)

**డిషేన్ ఔషధ దర్శిని**
**(హెర్బో మినరల్ గైడ్)**

ప్రచురణ
**జే & జే డిషేన్ ల్యాబోరేటరీస్ ప్రేవేట్ లిమిటెడ్**
4-1-324, రెసిడెన్సి రోడ్, హైదరాబాద్-500 001 (ఇండియా)
www.dechane.com

ముద్రణ
**జనవరి 2013**

**తెలుగు అనువాదం మరియు టైప్ సెట్టింగ్**
**ఎస్సెస్వి క్రియేషన్స్, హైదరాబాద్**
9247806642 - essesvi@gmail.com

పుస్తక ప్రతులు మరియు మందులకు

**J & J DeChane Laboratories Private Limited**
#4-1-324, Residency Road
Hyderabad- 500 001
Andhra Pradesh, India

# పరిచయము

వైద్యులకు మార్గదర్శియగు డీషేను హెర్బో మినరల్ గైడు అను ఈ పుస్తకము పరిష్కరింపబడిన తరువాత మీకు అందజేయగలిగినందుకు చాలా సంతోషించుచున్నాము. ఇది ముఖ్యముగా సమర్థులైన వైద్యులు మరియు ప్రాజ్ఞులకు పేద ప్రజల సహాయము నిమిత్తము, సామాన్య కుటుంబీకులకు సాధారణ వ్యాధుల తాత్కాలిక చికిత్సకై తోడ్పడుటకు ఉద్దేశించబడినది. దీనిలో మా ఔషధములు, వాటి ప్రభావము, కాల పరిమితి, పథ్యము, మొదలైన విషయములు వివరించబడినవి. రోగ లక్షణములను అనుసరించి చికిత్సా పద్ధతులు సూచించబడినవి. ఈ విధముగా చికిత్స చాలా సులభతరము చేయబడినది. వివిధ ఔషధముల మిశ్రమములు సరియైన మోతాదులో మర్దన చేసి స్థిరపరచబడిన మందులు, మాచే నిర్ణయించబడిన చిన్న చిన్న ప్రమాణములు కూడా త్వరగా మరియు సంతృప్తికరముగా పని చేయగలవు. మా మందులు చాలా వరకు నిరపాయకరములు, కనుక సామాన్య విజ్ఞానము కలవారు, తమతమ అనుభవము వలన రోగ పరీక్ష చేయగలిగి రాబోయే ఉపద్రవములను ఊహించి కనిపెట్టగలిగే వారు ఈ మందులను సులభముగా వాడగలుగుదురు. ఈ మందులను ఉపయోగించు వారందరు ఎప్పటికప్పుడు వైద్య విజ్ఞానము సంపాదించుటలో కృషి చేయుచు అవసరమైనచో అనుభవజ్ఞులతో పరీక్ష చేయించుకొని రోగముతీవ్రదశ పొందకుండా ప్రయత్నము చేయుట మంచిది.

సుమారు 93 సంవత్సరముల నుండి మా కంపెనీ చాలా వరకు గ్రామస్థులకు మరియు నగర వాసులకు తోడ్పడుచున్నది. విస్తృతంగా మరియు సులభంగా ఔషధ సేవ చేయుటకు మందుల పెట్టె మాచే సిద్ధపరచ బడినది. చికిత్సా విధానము సూచించుటకు "సంపూర్ణ వైద్యశాల లేక సంపూర్ణ చికిత్సా విధానము" అను గ్రంధము మరియు హెర్బోమినరల్ గైడ్ అను మార్గదర్శి 14 భాషలలో ప్రచురించబడినది. ఎంతోకాలము నుండి మేము చేయు స్వల్ప సేవ దిదినాభివృద్ధి గాంచుటకు వైద్యుల ఆదరాభిమానాలే ముఖ్యకారణము. ఇంతకాలమునుండి మాతో సహకరిస్తున్న వైద్యులకు మా కృతజ్ఞతలు. మన దేశమందే కాక ఇతర దేశములలోను ఖ్యాతిగాంచిన మా ఔషధములు సక్రమముగా పంపిణీ చేయుటకు చాలా ఏజెన్సీలను ఏర్పాటు చేయడము జరిగినది. మా ఔషధముల లభ్యతయందు కష్టమైనను, లేదా ఏదైనా సమస్య ఉత్పన్నమైనచో మాతో సంప్రదించిన ఎడల మా ఏజెంట్లు లేదా స్టాకిస్టుల ద్వారా మీకు తగిన సౌకర్యము కలుగజేయుదుము.

హైదరాబాద్

జనవరి 2013

# విషయ సూచిక


**పేజి నెం.**

**ప్రథమ భాగము: చికిత్సా సహాయని** 7 - 27

ఆధునిక సమస్యలు-జ్ఞానము-ఆవశ్యకత

చికిత్సయొక్క మూల సిద్ధాంతము

**ద్వితీయ భాగము: వస్తుగుణ దీపిక సాధారణ సూచనలు** 28 - 122

మా ఉత్పాదనలు అక్షర క్రమమున

వ్రాయబడినవి. ఔషధముల వర్ణన ప్రధాన

గుణము, మోతాదు మరియు ఉపయోగములు

**తృతీయ భాగము: వ్యాధులు వాటి చికిత్సలు** 123 - 198

ప్రాథమిక వివరణ, శారీరక - రోగ విభజన

చికిత్స - పథ్యము మొదలగునవి

(అక్షర క్రమములో)

**చతుర్థ భాగము: వ్యాధుల వర్గీకరణ** 199- 205

ఔషధములను నిర్ణయించు విధానము

ఔషధముల మరియు వ్యాధుల విషయసూచిక

## ప్రథమ భాగము

# ఔషధ సహాయము

జె & జె యొక్క ప్రయోగశాల (ల్యాబ్) 1917లో ప్రారంభించ బడినది.

సంస్థయొక్క ముఖ్య ఉద్దేశ్యము గ్రామీణ ప్రజానీకమునకు వైద్య సహాయము అందుజేయుటయే. అనేక గ్రామములలో వైద్య సహాయము అందుబాటులో లేని పరిస్థితులు వున్న విషయము మనందరికీ తెలిసిందే. భారత దేశములో సుమారు 5 లక్షల గ్రామాలున్నాయి. మన దేశ మొత్తం జనాభాలో 3/4 వంతు మంది గ్రామాల్లోనే నివశిస్తున్నారు. ప్రజల శ్రేయస్సు మరియు వారి ఆరోగ్యాబివృద్ధి దృష్టితో గత 93 సంత్సముల నుండి మేము ఇట్టి గ్రామీణ ప్రాంతవాసులకు సాధారణ వ్యాధుల చికిత్సకొరకు ఉపయోగపడు ఔషధములు తయారు చేయుటలో కృషి చేయుచున్నాము. మా ఔషధములు చాలా శక్తివంతమైనవి మరియు చౌక అయినవి. వీటిని ఉపయోగించుట చాలా సులభము. సరియైన పద్ధతిలో వీటిని వాడినచోదుష్ఫలితములు కలిగే ప్రమాదము ఏమాత్రమూ లేదు. మోతాదు చిన్నది, మిన్నది. ఇదియే మా మందుల విశిష్టత.

వ్యాధులు వచ్చాక చికిత్స చేయుటకంటే వ్యాధుల నిరోధమే మా ధ్యేయము. ప్రజలకు సరియైన శరీర ఆరోగ్యమును గురించి, సాధారణ వ్యాధులను నిరోధించి వారి జీవన ప్రమాణమును పెంపొందించుటకు ఈ

గ్రంథము తోడ్పడును. చికిత్సకంటే వ్యాధి నివారణే సరియైన పద్ధతి అని మా విశ్వాసము. దీనికై "పోయిన ఆరోగ్యాన్ని పునర్నిర్మించుట" అనుమా గ్రంథమును చదువవలసిందిగా కోరుతున్నాము. ఈ గ్రంథము పుష్టికరమైన ఆహార సదుపాయములను మరియు సామాన్య జీవన సూత్రములను సూచించుటకు ఉద్దేశించబడినది.

ఎవరైననూ తమ ఆరోగ్య విషయమై అశ్రద్ధ వహించుట హానికరమే. వేలాది మంది ప్రజలు సాధారణ వ్యాధులను గురించిన చిన్న చిన్న విషయములను గ్రహింపజాలక అనవసరమైన బాధలను కొనితెచ్చుకొందురు. సాధారణ వ్యాధులను తొందరగా గుర్తించి సరియైన సమయములో సరియైన చికిత్స చేసినచో ముందుముందు రాబోయే ఉపద్రవలముల నుండి కాపాడుకొనవచ్చును.

ప్రతి రోగమునకు అనేక కారణములుండును. అందరికిని కలుగు వ్యాధులకు కారణము ఒకే విధముగా ఉండకపోవచ్చును. ఒకే విధమైన బాధకు వివిధ కారణములు కూడా ఉండవచ్చును.

సాధారణముగా పోషకాహార లోపము, అజీర్ణము - సమ్యఃకరణ, బహిష్కరణ లోపము, మానసిక స్నాయవిక వికారము మరియు రక్త దోషము - మొదలగు వాని వలన వివిధ రోగములు కలుగవచ్చును అని మన పూర్వీకులు భావించిరి. రోగములు వాంశపారంపర్యంగా వచ్చునవి, గర్భావస్థలో చికిత్సవలన కలిగిన పొరపాటువలన వచ్చునవి, అంటువ్యాధులు మొదలగు రోగములు అనేకములు గలవని ఆధునిక వైద్య నిపుణులు తెలుపుచున్నారు.

మానసిక వికారము (ఉద్రేకము) నరముల బలహీనత వలన అన్నద్రవము అధికమగును లేదా పరిణామ శూల కలుగువచ్చును. సంసారిక అశాంతి వలన క్షయవ్యాధి అతిశయించ వచ్చును. ఇట్లే మనోవ్యాధి వలన సాధారణ వికారములే అనేక వ్యాధి రూపములు ధరించవచ్చును.

నేత్రవ్యాధులు, దృష్టిదోషములు, మరియు దంత వ్యాధులు ఎన్నియో విధములైన క్రిముల వలన కలుగును. అజీర్ణము - నరముల వికారము - రక్తదోషము, పోషకాహారలోపము మొదలగునవి కూడా నేత్రములు మరియు దంతములపై దుష్ప్రభావమును కలుగుజేయవచ్చును. పైన వివరించబడిన వికారములలో అన్నీగాని, లేదా కొన్నిగాని శరీరము నందలి వివిధ అవయవములకు సంబంధించిన రోగములను కలిగింపవచ్చును.

## రోగి శరీరతత్వ పరిశీలన ప్రాముఖ్యము

రోగి శరీర తత్త్వమును పరశీలించుట చాలా అవసరము - కంటి బాధ - కాలేయ వ్యాధి - మల బద్ధకము - ఊపిరి తిత్తుల వ్యాధులు - కురుపులు - చెవి పోటు - వీనికి బాహ్య లేక అంతర ఔషధ చికిత్స ప్రత్యేకముగ అవసరము కాని రోగి శరీర తత్వము అర్థము చేసుకొననిచో ఆ చికిత్స అసంపూర్ణమై సంతృప్తికరమైన ఫలితమునీయదు. కావున శరీర తత్త్వాలోచన పూర్వకమగు, నిర్మాణాత్మకమైన చికిత్సా విధానము అవసరము, శరీర నిర్మాణ తత్త్వ రోగము నివారణముల సమ్మేళన రూపమున నున్న చికిత్సా విధానమే బహుశా మా స్వల్ప కృషి సఫలమునొందుటలో గల రహస్యము.

వివిధ ఔషధముల సమ్మేళనము - వివిధ వైద్యశాస్త్ర సిద్ధాంతములు వీనిని అనుసరించియే మా ఔషధములు సిద్ధాంతము చేయబడినవి.

ఏ వ్యాధికైనను చికిత్సా విధానము ఒకే విధముగా వుండదు. కానీ, సాధారణ వ్యాధుల చికిత్సకు సాధారణమైన మందులే అవసరము.

వివిధ సిద్ధాంతములు సరయైనవే కావచ్చును. వానిని అట్లే సంపూర్ణముగా, గుడ్డిగా అనుసరించుట సరియైన పద్ధతి కాదు. ఏలనన మానవ దృక్పధములు సంకీర్ణములైనవి అందుకే వివిధ ఔషధములు వివిధ శాస్త్రముల సమన్వయము అవసరమని మేము భావించి దానియందే శ్రద్ధ వహించితిమి.

డిషేను వారి హెర్బో - మినరల్ ఔషధములు ఆయుర్వేదము, హెూమియోపతి, మరియు అల్లోపతి వైద్యసూత్రములను అనుసరించినవి. ఈ సందర్భముగా మాకు ఎంతయో విజ్ఞానము లభించినది, దానిని మేము నమ్రతతో స్వీకరించినాము. ఒక వ్యక్తి నమ్రత పొందవలసియున్నచో అతడు వైద్య శాస్త్రమును దాని వివిధ శాఖలను పరిశీలించవలయును. అల్లోపతి వైద్యుడు తన పద్ధతుల ద్వారా చికిత్స చేయును. హెూమియోపతి వైద్యుడు ఆ రోగమునే భిన్నమైన పద్ధతులతో చికిత్స చేయును. ఆయుర్వేద వైద్యుడు ఈ రోగమునకు ప్రత్యేక పద్ధతులతో చికిత్స చేయును. యూనానీ, ప్రకృతి, మానసిక వైద్యుల పద్ధతి కూడా ఇంతే.

అందరి నుండి నమ్రతతో విషయమును గ్రహించువాడే గొప్ప వైద్యుడు. ప్రాజ్ఞుడు తనకు గల విజ్ఞానము అల్పమని భావించి నమ్రతతో

ఉండు వాడు గొప్ప వైద్యుడు. వ్యక్తి యొక్క ఆర్థిక స్తోమతను గమనించి దానికి అనుకూలముగా మందులు కనిపెట్టుటకు ప్రయత్నించువాడే ఉత్తమ వైద్యుడు. మానసిక స్థితి, శారీరక బలహీనత, ఆత్మసంబంధమైన దైవ భావము లను పరిశీలించుటకు ప్రయత్నించువాడు అత్యంత గొప్ప వైద్యుడు. రోగ చికిత్సలో ఈ మూడు అంశములకు ప్రధానమైన పాత్ర కలదు. వీటికి గల పరస్పర సంబంధము తెలియని వాడు సామాన్య వైద్యుడే.

వివిధ వైద్యశాఖలకు చెందిన నిపుణులు మరియు పరిశోధకుల గూర్చి మాకు భక్తి గౌరవములు కలవు. వారి మూల సూత్రములను పరిశీలించి సర్వాంగీకారము గల అంశములను కనుగొనుటకు ప్రయత్నించితిమి. ఈ విధముగా మేము ప్రాచ్య పాశ్చాత్య చికిత్సా విధానముల సమన్వయమునకు పాటుపడినాము. మేము కనిపెట్టిన చికిత్సా పద్ధతే సమగ్రమైనదని మేము భావించుట లేదు. కాని వివిధ పద్ధతులలోని మంచి గుణములను గ్రహించితిమి. వాని లోని చెడ్డ గుణములను త్రోసిపుచ్చితిమి.

## ఆయుర్వేద, హోమియోపతి, అల్లోపతి వైద్యమునకు చెందిన ప్రధాన సూత్రములు

### 1) ఆయుర్వేదము

మర్దనము గుణవర్ధకమని సామాన్య సూత్రము. హోమియోపతి చెప్పిన ఔషధ బలవర్ధకత్వము ఇటువంటిది కాదు. బాగుగ మర్దన చేయుట వలన మూల ఔషధముకంటే ఎక్కువ శక్తి మందుకు కలుగునని ఆయుర్వేద

వైద్యుల అభిప్రాయము. కనుక మా మందులు చక్కగా మర్దింపబడినవి. మరియు అణుమాత్రముగా చేయబడినవి. ఈ కారణము చేతనే కొద్ది మోతాదులుగా సేవించినను అవి త్వరగానే శక్తివంతముగా పనిచేయును. ఈ గైడులో "అణువుగా చేయబడినవి" అను పరిభాష 93 సంవత్సరముల నుండి ఒకే విధముగా వాడబడుచున్నది. నిరంతర మర్దన వలన ఔషధములు అతి సూక్ష్మ రూపమును పొందు పద్ధతి ఇదియే.

ఇటువంటి మందులు త్వరగా ఎట్లు పనిచేయునో ప్రయోగముల ద్వారా కనిపెట్టబడినవి. అణురూపములొందిన ఔషధములు మిక్కిలి వేగముగా పనిచేయును. గ్రీప్స్ వాల్డు విశ్వవిద్యాలయములో ఫార్మొకాలజీ పీఠాచార్యుడు ఈ సత్యము ప్రయోగముద్వారా నిరూపించెను. అతడు భిన్న భిన్న శక్తులుగల మెర్క్యురీ క్లోరైడు ద్రావకములలో ఈస్టు యొక్క జీవాయువుల నుంచెను. గాఢ ద్రావణములలో అవి శీఘ్రముగా చనిపోయినవి. బలహీన ద్రావణములలో అవి ఎక్కువ కాలముండినవి. అతి బలహీనమైన ద్రావణములలో (ఏడెనిమిది మిలియనుల భాగము) నుంచినపుడు ఈస్టు జీవాణువుల శక్తి విపరీతముగా పెరిగి అవి అసంఖ్యాకములైనవి. ఇట్లు చూడగా చిన్న మోతాదులలో మందు ఇచ్చుట వలన విశేషముగా పరమాణుకృత ఔషధములు మానవ శరీరమునకు తగిన శక్తి నిచ్చును. పెద్ద మోతాదులలో నిచ్చుట వలన శారీరక శక్తి అరికట్టబడుటయో లేక నశించుటయో సంభవించును. అంతియేకాక నివారించవలసిన వ్యాధి నివారించబడక పోవుటయే కాక కొత్త వ్యాధులు సంభవించవచ్చును.

అంతేగాక అణురూపమునొందిన మందులు నోటినుండి కడుపు లోనికి చేరకముందే నోటియొక్క శ్లేష్మపు పొరద్వారా శరీరమునందు ప్రవేశించి పనిచేయును. ఈ విధముగా తీవ్ర పరిస్థితిలో మందులు నిముషములలో పనిచేయును.

డాక్టర్ మెండల్ దీనిని గురించి సూక్ష్మ పరమాణు రూపములలో ఉన్న ఔషధములు నాలుక యొక్క శ్లేష్మపు పొరద్వారా రక్తమునందు కలియుట సంభావ్యమని నిరూపించుటకు ప్రయోగమును చేసెను.

పరమాణు రూపములో నున్న డిజిటాలిస్ అను పేరుగల మందు యొక్క ద్రవములో గాజు కడ్డీని ముంచి దానితో ఒక వ్యక్తి యొక్క నాలుక పై భాగమును స్పృశించెను. కొద్ది క్షణముల తర్వాత యంత్రము ద్వారా అతని హృదయము మీద కలిగిన ప్రభావము గర్తించబడినది. తరువాత పరమాణు రూపమున విభక్తమైన మార్ఫియాను తీసుకొని ఒక బిందువును ఆ వ్యక్తి యొక్క నాలుకపై వేయగా, రెండు నిముషముల తర్వాత అతని ధమనిగత రక్తమును తీసిచూడగా దానిలో అది చేరియుండుటను అతడు ఋజువు చేసెను.

అందువలన మా మిశ్రమములు చిన్నచిన్న మోతాదులలో వాడి నప్పుడు లేదా తీవ్రపరిస్థితులలో నీటిలో కలిపి ద్రవరూపమున వానిని వాడినప్పుడు వైద్యునకు కూడా ఆశ్చర్యము కలిగించునంత శీఘ్రముగా పనిచేయును.

## సమ్మేళనము

ఈ సమ్మేళన విధానము ఆయుర్వేదము నందును, కొంతవరకు యూనానీ వైద్యమునందును ప్రత్యేకతను వహించుచున్నది. వివిధ ఖనిజములను, లోహములను మూలికా ద్రవములతో కలిపి నూరుటయని దీని భావము. లేక ఖనిజముల యొక్కయు లోహముల యొక్కయు ద్రవములను మూలికా ద్రవములతో కలుపుటయన్నను నిదియే భావము. ఈ రెండింటికి గల భేదమేమనగా ద్రవమిశ్రమములు వాని యొక్క సహజ శక్తిని పూర్తిగా కలిగియుండును. అందువలన చూర్ణముల గుణముల అద్భుత ప్రభావమును కలిగి చురుకుగా దీర్ఘకాలముగా పనిచేయును.

అణువుగా చేయబడిన ఔషధములు మూల ఔషధములు చేయు పని కంటే వ్యతిరేకముగా పనిచేయునని ఆయుర్వేద వైద్యుల అభిప్రాయము. ఇది హెూమియోపతి కంటె భిన్నమైనది (పారిభాషిక పద రూపములో) అల్లో పతిలో కూడా ఈ సూత్రము అనుసరింపబడుచున్నది. రెండు పద్ధతుల వారు దీనిని శాస్త్రీయమైనదని భావింతురు. కాని ముగ్గురి సూత్రములు ఒక విధమైనవే. వాని ఫలితములు స్వల్ప బేధములు తప్ప దాదాపు ఒకే రీతిగా వున్నవి.

## అల్లోపతి

అధిక మోతాదులలో ఇచ్చే మందులు, క్రిములకు సంబంధించిన అంటురోగ నిరోధకశక్తిని తగ్గించునని, తక్కువ మోతాదుల మందులు దీనిని

పెంచునని అల్లోపతికి చెందిన ప్రసిద్ధ వైద్యుల అభిప్రాయము. చిన్న మోతాదుల మందు యాంటిజెన్ వలె పని చేసి శరీరములో విరుగుడు పదార్థమును పుట్టించి శరీర పోషణ, రోగ నివారణకు తోడ్పడును. మందు పరిమాణము ప్రధానము కాదు. IONS శరీరమునందు ఎంత ఇముడునో అదియే ముఖ్యమని కూడా వారి అభిప్రాయము. అణురూప ఔషధములోని IONS సులభముగా రక్తములోనికి చేరి శరీరమునందు ఇముడును. డా॥ కరో మూత్రాశయ మరియు పురుషగ్రంధ వ్యాధులు అను గ్రంధమునందు హెూమియోపతి మరియు అల్లోపతి రెండును తమ తమ సామర్థ్యమును తెలుసుకొని పరస్పరము సహకారము నొందవలయునని, పరస్పర సహకారము వలన భావి కాలమునకు ఆదర్శవంతమైన చికిత్స రూపొందించ వచ్చునని తెలిపెను.

## వైద్యశాస్త్రము-ఆధ్యాత్మిక దృష్టి

వైద్య విషయములో ఆధ్యాత్మిక తత్వమును చేర్చి చెప్పుట తగదని కొందరు భావించిరి. వైద్యుడు రోగియొక్క శరీరమునేగాక రోగి మనసును కూడ గమనించవలసి యుండును. మనసు ప్రభావము శరీరముపై ఉండును కనుక మనసును గూర్చి ప్రత్యేకముగా ఆలోచించుట అవసరము. మనసు యొక్క స్థితి పూర్తిగా ఆత్మపై ఆధారపడి ఉన్నది. ఈ విధముగా మనసు-శరీరము-ఆత్మ అను వానికి గాఢ సంబంధము కలదు. అంతేగాక ఒకదాని మీద మరియొకటి ఆధారపడి యున్నది.

డిషేనువారు ఇటువంటి దృక్పథములో మందులను చికిత్సా విధానమును గురించి ఆలోచించిరి. మా దృష్టిలో మానవుడు వివిధ అంగములు మరియు వాటి చర్యల సమగ్రమైన రూపము. శరీరములోని ఒక అంగమే రోగగ్రస్తమగునని మేము భావింపము. వ్యక్తియొక్క సమగ్ర రూపమునకు చెందిన ఒక అంగమునకు సంబంధించిన బాధ అని మా అభిప్రాయము.

ప్రపంచములోని పరిశోధక విధ్వాంసుల సిద్ధాంతములను పరిశీలించినచో  అతడి సుఖమునకు లేక దు:ఖమునకు, జయమునకు అపజయమునకు, రోగమునకు, ఆరోగ్యమునకు అతడి మనసే (spirit) మూల కారణమని స్పష్టమగుచున్నది.

వైద్యుడు రోగిని బాగు చేయవలయును రోగమును కాదు,  అను సూత్రమునకు అర్థము అతడు రోగియొక్క అన్నపానములు, జీవన విధానము - ఆలోచనా విధానములు - గమనించవలయుననియు, జీవితమును గూర్చి అతని ప్రవర్తన వలన  ఇవి అన్నియు ప్రభావితములు అగుచుండును. ~~ఈ~~ ప్రవర్తన సరియైనది కానిచో అతని ఆలోచనలు చర్యలు సరిగా నుండజాలవు.

**మానసిక చికిత్సా విధానము**

మనస్సు ద్వారా శరీరమునకు చికిత్స. చికిత్స నరములకు సంబంధించిన రోగములకు, రోగియొక్క అధ్యాత్మిక దృష్టికి వికాసము

కలిగించుటయే ఉత్తమమైన చికిత్స అని అందురు. నాస్తిక వైద్యులు దీనిని మానసిక చికిత్స అనిరి.

సామాన్య రోగముల చికిత్సలో, ప్రత్యేకముగా నరములకు సంబంధించిన వానికి, మానసిక ప్రభావము సాధారణముగా ఎంతయో ప్రభావము కలిగించును. రోగియొక్క ఆలోచనా పద్ధతులను మార్చి మనస్తత్వ శక్తి రోగ చికిత్సకు సంబంధించినంత వరకు ఆత్మవిశ్వాసము కలిగించును. అది వైద్యుడు రోగమునకు చేయు చికిత్స యొక్క శక్తి వంటిది. కనుక మానసిక చికిత్స తప్పనిసరిగా కొంతమేలును కలిగించును.

ఆధ్యాత్మిక ఆలోచనా విధానము అతని దృక్పథముపై ప్రభావమును చూపుటయేగాక ఆత్మయొక్క ప్రత్యేక శక్తులను ఉత్తేజ పరుచును. ఈ శక్తికి వైద్యుడు మరియు అతడు ఇచ్చు మందులు తోడగునపుడు రోగి బాధ నుండి ఉపశమనము పొందును. తేలికగా చిరునవ్వుతో బాధను సహించ గలుగును.

**రోగనిరోధక - నివారణ మూలసూత్రములు**

ఆధ్యాత్మికముగా జీవితమును గ్రహించు విధానమును, తన మరియు తనపై ఆధారపడిన వారి ఆరోగ్యమును గూర్చి జాగ్రత్త వహించుటను గూర్చి ప్రతి విద్యార్థికుడు గ్రహించవలయును. ఆధ్యాత్మికముగా జీవించుట అనగా మనము మన ఇచ్ఛను అనుసరించి కాక, సృష్టికర్త యొక్క ఇష్టము ననుసరించి ప్రపంచమునకు వచ్చితిమి అను విషయము గ్రహించుట

సృష్టికర్తకు మనను పంపుటలో ఒక ప్రయోజనము కలదు. మనము ఆ లక్ష్యమును పూర్తి చేయవలయును. దీనిపైననే మన సుఖము లేదా దు:ఖము ఆధారపడి ఉన్నది. అని గమనించుట అవసరము. దీనిని గ్రహించనిచో జీవితములో కర్తవ్యమేదియో తెలియక జీవితకాలమును వ్యర్థము చేయుదుము. మనము చేయునది మనకు గాని ఇతరులకు గాని ఉ పయోగించనపుడు జీవితము వ్యర్థమగును.

ప్రతి వ్యక్తి ప్రాధమిక ఆరోగ్య సూత్రములను తెలుసుకొనవలెను. తమ అనారోగ్యమునకు తాము బాధ్యులముకాము అని చెప్పగల విద్యావంతులు ఎందరు కలరు? కనుక మంచిగా ఆరోగ్యమును కాపాడు కొనుటకు, వ్యాధులను నివారించుకొనుటకు సాధారణ సూత్రములను పరిశీలింతుము.

ఆరోగ్యమును కోల్పోయినపుడే దాని విలువ తెలియును. మనలో దాదాపు అందరము గతములో చేసిన తప్పులను గూర్చి పశ్చాత్తాపము పొందవలసి వచ్చును. రోగియొక్క అనారోగ్యమునకు అతడే బాధ్యుడైనచో నిరాశ చెందవలదు. అతడు మరల ఆరోగ్యము పొందవచ్చును. అతని వలె ఇతరులు కూడ రోగములకు గురికాకుండా వ్యాధి నిరోధక మార్గములను తెలుసుకొనుట అవసరము.

మానవుని ప్రకృతిలోని సామాన్య లోపము క్రమశిక్షణ రాహిత్యము. మన ఇంద్రియ ప్రబోధములను మనము కాదనలేకపోవుచున్నాము. మనము పూర్తిగా ఇంద్రియములకు లోబడి ఉన్నవారము. ప్రకృతి మనకు ఇచ్చిన

భాగ్యము ఇంద్రియములు. వీని యొక్క సద్వినియోగము వలన మేలు, దుర్వినియోగము వలన కీడు కలుగును.

అనారోగ్యములకు ఇంద్రియములు మరియు ఇంద్రియ లోలత్వము కారణము. అందువలన అన్నపానములను మితముగ గ్రహించుట, వ్యధను బాధను తగ్గించుట, ఆరోగ్యకరమైన వినోదములందు ఆసక్తి, సరియైన శారీరక శ్రమ, పనియొక్క కాలము, వినోదము, నిదుర అను వానిని గూర్చి క్రమ పద్ధతిని పాటించుట చాలా అవసరము.

కష్టపడి పనిచేయుట, ఇతరులకు సేవ చేయుట, స్వార్థములేక ఉండుట - మంచి మనిషి అగుటకు ప్రయత్నించుట, మేలు చేయుట, అనునవి ఆచరింపదగినవి, వైద్యశాస్త్రము ఆరోగ్యమును గూర్చి చెప్పు సూత్రములతో పాటు ఇవియే సరియైన ఆరోగ్య సూత్రములని గ్రహించవలయును.

**మనకు ఉన్నదానితో తృప్తినొంది జీవించుట అనునది ముఖ్యమైన ఆరోగ్యసూత్రము.**

ఇట్లు చెప్పినందువలన కొందరు పరిహసించవచ్చును. ఇది అందరికి అవసరమైన సూత్రము. మనము ఉన్నదానికంటే అధికముగా ఉన్నట్లు నటించుట హానికరము. దీనివలన మనలో విపరీత భావము కలిగి విపరీత చేష్టలకు దారితీయును.

ప్రాచీన ఋషులు అనారోగ్యమునకు గల వివిధకారణములను గమనించి ఉన్నదానిలో జీవించుట మంచిదని స్పష్టముగ ఉపదేశించిరి.

రోగ చికిత్సలో భగవంతుడు, వైద్యుడు, మందులు, మరియు తనయందు సంపూర్ణ విశ్వాసము చాలా అవసరము. సాధారణముగా అనారోగ్య దశలో మనసు చంచలముగా నుండును. ఎందరో వైద్యులకై పరుగులు తీయుదురు. ఎన్నియో మందులు మ్రింగుదురు. దీనితో స్థితి మరింత చెడిపోవును. అందువలన ప్రశాంతముగా ఉండవలయును. చికిత్స చేయు వైద్యుని గురించి విశ్వాసముతో ఉండవలయును. వైద్యునకు రోగ చికిత్సకు ఉచితమైన సమయమును, అవకాశమును కలిగించవలయును. దీర్ఘవ్యాధికి చికిత్సకు ఎక్కువ కాలము పట్టవచ్చును. సాధారణముగా ఫలితము మంచిదిగా నుండును. చికిత్స వలన ఫలితము చాలా కాలము నిలుచును. దీర్ఘ వ్యాధులు త్వరగా కుదిరినచో పూర్తిగా బాగైనదని భావించి మోస పోవుదుము.

**మనము శాస్త్రయుగములో జీవించుచున్నాము. ప్రకృతిపట్ల అగౌరవము చూపుట తగదు.**

ఈ గ్రంధములోని సూచనలను అనుసరించి మా మందులతో చికిత్సకు పూనుకొనినచో మొదట శరీర తత్వమును గూర్చి బాగుగా అర్థము చేసుకొనవలయును. రోగ తత్వము-రోగ చికిత్సమరియు మందులను గూర్చి విజ్ఞానము అవసరము. మందులు సరిగా పనిచేయుటకు ఏ ఆలోచనలు, ఏ వస్తువులు, చర్యలు తగినవో గ్రహించుట ముఖ్యము. మందులకు పరిమితమైన శక్తి మాత్రమే ఉండునను సత్యమును మరువరాదు. అవి ప్రకృతికి సహాయము చేయునని మాత్రమే అని గుర్తించవలెను. ప్రకృతి సూత్రములను ఉల్లంఘించ రాదు. వీలైనంతవరకు వానిని తు.చ.తప్పకుండా పాటించవలయును.

మనము శాస్త్ర యుగములో జీవించుచున్నాము. కాని శాస్త్రమునకు విధేయత చూపుచూ శాస్త్రమునకు తల్లియగు ప్రకృతి పట్ల అగౌరవము చూపుట ఉచితము కాదు.

మందులు, టానిక్కులు, ఇంజక్షనులు, తమకు అవసరమైన సహాయము చేయుననియు, తాము ఏమియు చేయనవసరము లేదనియు జనులు భావించుట తగదు. మందులను అధికముగా విచక్షణ లేక ఉపయోగించుట వలన ఉన్న బాధతోపాటు కొత్త బాధలు కలుగ వచ్చును. ఇవి వ్యాధికంటే హానికరములు. ఘాటైన మందుల ఉపయోగ విషయములో జాగ్రత్త అవసరము. మేము సిద్ధము చేసిన మందుల వంటి సామాన్యములైన మందులు సహితము దుర్వినియోగము చేయరాదు.

**జీవశక్తి-రోగనిరోధక శక్తి**

జీవశక్తి గూర్చి కొందరు అపార్థము చేసుకొనుచున్నారు. మానవుని శరీరములోని వివిధ కోశములు సక్రమముగా పనిచేయుటయే వైద్యుల దృష్టి. సామాన్యులు దీనిని బలమునకు పర్యాయపదముగా గ్రహింతురు. దీనినెట్లు పొందవలయునని అందరు ఆలోచించుచున్నారు. జీవశక్తి, శరీరము-మనసు -ఆత్మకు సంబంధించినది అని మా అభిప్రాయము.

మానసిక శక్తి తక్కిన రెండింటికంటే ముఖ్యతరమైనది. శరీరమును పాలించునది మనసు. దుర్బల వ్యక్తి మానసిక శక్తి వలన చాలా కాలము జీవించును. అధికమైన మానసిక శక్తి గలవాడు సామాన్యశక్తి గలవానికంటే, రోగము నుండి త్వరగా విముక్తినొందును. అందువలనే ఆరోగ్యకరమైన మనసు, ఆరోగ్యవంతమైన శరీరానికే ఉండును అని పెద్దలనిరి.

ఆధ్యాత్మిక శక్తి మరియొక ప్రధానమైన శక్తి. మనమెవరిని గౌరవింతుము. బలమైన శరీరము కలవానిని లేక పండితుడు లేక అందగాడు లేదా ధనికుడు ? వీరిలో ఎవరిని గౌరవింతుము? ఆదరింతుము ? అధ్యాత్మిక శక్తి కలవాడు కేవలము సన్యాసి కానక్కరలేదు. భగవంతునిపట్ల మన హృదయమును ఆసక్తియొనర్చుట మన విధి. మనకు కలుగునవి అన్నియు ఆయన ఇచ్ఛవలన కలుగునని గ్రహించుట మన విధి.

దీనిని ఒకవిధమైన పరాజయవాదమని అనుకోవచ్చు మానవుడు భగవంతుడియందు విశ్వాసము కలిగియున్నచో అన్నియు మానావుడికి విధేయులై ఉండును. అని మా విశ్వాసము. అతడు భగవంతుని ఎదిరించినచో అన్నియు అతని అధీనము తప్పును. మందులు కూడా అతనికి ఎదురు తిరుగును.

**పునరుజ్జీవము-ఆహార పోషణము-సమ్య:కరణ, బహిష్కరణముల గూర్చి శ్రద్ధ**

మన శారీరకమైన శ్రేయస్సు మన జీవనము యొక్క క్రమ విధానముపై ఆధారపడియున్నది. మనము జీవించునది సుఖము కొరకు కాదు. కర్తవ్య నిర్వహణ కొరకు అనునది గ్రహింపవలయును.

పలువురు రోగులు వివిధ బాధలను గూర్చిన పూర్వ చరిత్రను వైద్యులకు తెలిపి వారి సలహాలను, చికిత్సను కోరుచుందురు. గతించిన, పోయిన శక్తిని తిరిగి పొందుటకొరకే వారి ఆతురత. అది మంచి ఆరోగ్యము వలన కలుగునని వారు విస్మరించుచున్నారు. ఆరోగ్యమునకు హానికరములైన పరిస్థితిని తొలిగించినచో జీవశక్తిని మరల పొందుట అసాధ్యము కాదు.

దీనికై ప్రాథమిక ఆరోగ్యసూత్రములను, ఆరోగ్యమును కాపాడుటకు చేయవలసిన పని అను వానిని గురించి వివరణ అవసరము.

1. ప్రాధమిక ఆరోగ్య సూత్రములు

పోషణ-జీర్ణశక్తి-సమ్యః:కరణము

2. శారీరక తత్త్వ సంబంధమైన చికిత్స అను శీర్షిక క్రింద రోగ చికిత్సను గూర్చిన భాగములో (మూడవ భాగము) మానవునకు శాస్త్రము వలన ప్రయోజనము. జీవశక్తిని కాపాడుకొనుటకు పద్ధతులు వివరింపబడినవి.

**పోషణము**

ఆహార పోషణమనగా సరియైన పద్ధతిలో ఆహారము గ్రహించుట. సరిగా తినుట అనగా భుజించుట కాదు. ప్రతి ఒక్కరికి అవసరమగు సహజమగు ఆహారమే సరియైన ఆహారము. అది ఒకరికి అమృతమైనది మరియొకరికి విషము కావచ్చును. పచ్చడి, చపాతీలు తినువారు పిట్టలు, బాతులు తినువారికంటే దృఢముగా కండబలము కలవారై ఉన్నారు. శాస్త్రీయ మైన పోషక ఆహారమనగా బలవర్ధకమైన ఆహారము అని అర్థము. మర పట్టిన బియ్యము రొట్టెలవాడు చేయు రొట్టె వీటిలో ఆహారపు విలువలు తక్కువ. బలవర్ధకములైన ఆహారము మన బలహీనమైన కడుపుకు భారమే. తగిన ఆహారము మన స్వల్ప ఆదాయమునకు అందుబాటులో లేదు. ఇక్కడ మనకు శాస్త్రము తోడ్పడుతున్నది. ఒక చెమ్చా ఆల్ఫోసాంగు దినమునకు రెండు సార్లు తీసుకున్నచో ఆహారలోపమును పూర్తి చేసి శక్తి నిచ్చి ఆరోగ్యమును కాపాడును.

## జీర్ణ శక్తి

మంచి ఆరోగ్యమునకు పునాది మంచి జీర్ణశక్తి. అది వ్యక్తి తిను ఆహారమును, తిను పద్ధతిని బట్టి యుండును. సరియైన పదార్థములను తినకుండుట, లేక సరియైన పద్ధతిలో తినకుండుట సాధారణముగా జరుగుచుండును. బాగుగా నమిలి మెత్తగా చేయనిదే ఏ ఆహారమునైనను మ్రింగరాదు. బాగుగ నములుట వలన అతిగా తినుట తగ్గును. జీర్ణ శక్తి సరిగా లేకున్నచో దంతాలు చెడిపోవును. మంచి జీర్ణశక్తి వలన పండ్లకు బలము కలుగును. మంచి దంతాల వలన జీర్ణశక్తి బాగుగ నుండును.

జీర్ణశక్తికి సంబంధించిన దోషములు పైకి స్పష్టముగ కనపడవు. అవి మోసగించు స్వభావము కలవి. సరిగా తినువారు, అతిగా తినువారు తమకు జీర్ణశక్తి బాగుగానున్నదని భావింతురు. వారే ఇతరులకంటె అధికమైన అజీర్ణ వ్యాధితో బాధపడవచ్చును. టీ, కాఫీలను అమితముగా సేవించుట వలన లేదా పొగత్రాగుట వలన కూడ అజీర్ణ బాధలు కలుగ వచ్చును.

## సమ్యకరణము

ఆహారము సరిగా తినినా, జీర్ణించుకోగలిగి యున్నా కొందరు బలహీనముగ కనబడవచ్చును. రక్తలోపము కలిగియుండును. ఇది సమ్య:కరణ దోషమును సూచించును. దీనికి తెలిసినవి, తెలియనివి అగు కారణములు ఎన్నియో కలవు. అవి అన్నియు మూడవ భాగమున చికిత్సా విధానములో వివరించబడినవి.

## సామాన్య సమస్యలు-నరముల వ్యాధులు-రక్త దోషములు

నరములకు గల సరియైన శక్తి వలన మంచి ఆరోగ్యము కలుగును. ఆధునిక అతినాగరికత వలన మెదడునకు, నరములకు ఎక్కువ భారము కలిగుచున్నది. పిల్లలు కూడా నరముల బలహీనతతో పుట్టుచున్నారు. నరముల బలహీనతను నివారించుటకు సక్రమమైన అలవాట్లు (నియమబద్ధమైన అలవాట్లు) విశ్రాంతికరమైన నిద్ర-మరియు మనశ్శాంతి తోడ్పడును. జీవితమును సరిగా అర్థము చేసుకొనినపుడే మనశ్శాంతి తోడ్పడును. సుఖము-కీర్తి మరియు ధనము నాసించి జీవించినచో అవియే మనకు ఒక నాడు శత్రువులుగా మారవచ్చును.

మన కర్తవ్యమును, విధిని సరిగా నిర్వహించినచో మనను పుట్టించిన పరమాత్ముడు - మనకు విధిని సూచించిన వాడు- మన బాధ్యతలను గుర్తించి నిర్వర్తించుటలో మనకు సహాయము చేసి జీవితమును సరిగా అనుభవించుటకు తోడ్పడును. ఇదియే జీవిత తత్వము. ఈ తత్వమునకు ప్రకృతి సహకారము అవసరము. కావున శాస్త్రరీత్యా మన నరముల వ్యాధుల గూర్చి శ్రద్ధ చూప వలయును.

నరములకు సంబంధించిన వ్యాధులు సహజ, సాధారణ కారణముల వలనను అసాధారణ కారణముల వలనను, రావచ్చును. అతి శ్రమ - అనారోగ్యము - మానసిక భారము - వేదన - దుఃఖము - జీవితమున వచ్చు ఒడిదుడుకులు - అనునవి సాధారణ కారణములు. ప్రకృతి విరుద్ధములైన పనులు, ఆదాయమును మించిన పనులు, దురభ్యాసములు. ప్రతి విషయమున అమితత్వము అసాధారణములైన కారణములు . ప్రకృతి సిద్ధాంతములకు విరుద్ధముగా వర్తించువారికి శిక్ష తప్పదు.

నరముల వ్యాధులు పోషకాహార లోపము, అజీర్ణము, మల విసర్జన లోపము వలన కలుగవచ్చును. వీనిని సరిదిద్దినచో రోగము పోవును ఇంతేగాక నరముల వ్యాధుల వలన కూడా జీర్ణ శక్తి సమ్య:కరణ, బహిష్కరణలు కూడ చెడిపోయి రక్తమును విషపూరితము చేయవచ్చును. ఇది ఒక పెద్ద విషవలయము. మరియు వైద్య సంబంధమగు సమస్యలలో జటిలమైనది.

"ఆధునిక చికిత్సా విజ్ఞానపు నూతన మార్గము" అని చెప్పబడును. ఉదాహరింపబడిన ఈ వాక్యము నరములకు సంబంధించిన అన్ని వ్యాధుల చిక్తిత్స ప్రాధాన్యత తెలుపుచున్నది.

"క్రీ.పూ.1000 సంవత్సరములకు పూర్వము సోక్రటీసు సైనిక ఉద్యోగము నుండి విరమించి వచ్చి గ్రీకు వారికి "ఒక విధముగా అనాగరికులకు " థ్రేషియను వారు గ్రీకు నాగరికత కంటె ఎక్కువగా పురోగమించిరని తెలిపెను." అంతియే గాక మనసు యొక్క స్థితిని గ్రహించకుండా శారీరక వ్యాధికి చికిత్స చేయలేము. అనియు, ఈ కారణము వలననే హెల్లాసి వైద్యులకు వ్యాధులు చికిత్స తెలియదనియు వివరించెను.

**రక్త పరిణామము**

ఏ కారణము వలన రక్తదోషము కలిగెనో అదే మందు నరముల వ్యాధులను, అజీర్ణ వ్యాధులను కలిగించవచ్చును. రక్తము యొక్క వివిధ స్థితులు చికిత్సా విధానములో వివరించబడును. వానిలో రెండు ముఖ్యమైనవి ఇవి:

**1) జీర్ణించిన చలిజ్వరము వలన రక్తములో కలుగు మార్పులు**

ఈ రోగము భారతదేశమందున సర్వవ్యాప్తమైన వినాశనము కలిగించుచున్నది. శరీరములో చాలాకాలము దాగియుండునని సామాన్య జనులకు తెలియదు. 25 రోజుల క్రితము వచ్చినను, 25 నెలల క్రితము వచ్చినను ఇది శరీరములో రహస్యముగా చేరియుండి విపరీతమైన నష్ఠము తెలియకనే కలగజేయును. కొందరికి జ్వరము వచ్చు లక్షణములు కలుగును. కొందరికి జ్వరము కనిపించదు.

**2) సుఖవ్యాధుల వలన రక్తములో కలుగు మార్పులు**

గనేరియా, మేహ వ్యాధులకు గురియై బాధపడి సరియైన చికిత్స పొందని వారు రోగచికిత్సలో మరియు ఆరోగ్య రక్షణములో అనేక ఆటంకముల నెదుర్కొనవలసి వచ్చును.

సుఖవ్యాధులను కలిగింపజేసే క్రిముల విషము శరీరములో అనేక సవంత్సరముల వరకు ఉండునని వైద్యుల అభిప్రాయము. కనుక ఆ వ్యాధులకు గురి అయిన వారు పెక్కు సంవత్సరముల పాటు చికిత్సను పొంది శరీరమును పరిశుభ్రముగా నొనర్చుకొనవలయును. మొదటి దశలో వ్యాధికి తగిన చికిత్స జరిగినను ఇట్లు చేయుట అవసరము. తాత్కాలికముగా కొంతకాలము వ్యాధి లక్షణములు కనిపించకపోయినంత మాత్రమున అది పూర్తిగా నివారించబడినదని భ్రమ పడరాదు. మేము ప్రజలను భయపెట్ట దలచుకోలేదు. వాస్తవిక పరిస్థితులను వివరించి కోల్పోయిన ఆరోగ్యమును తిరిగి పొందుటకు శాస్త్రీయమైన అనుభవ పూర్వకమైన విశ్వాసపాత్రమైన మార్గమును సూచించుచున్నాము.

## రెండవ భాగము

డిషేను కంపెనీ ఔషధముల మోతాదు సాధారణముగా స్వల్పమైనది. ఔషధపరిమాణము ఏమియు సూచించని పక్షమున చిన్న పిల్లలకు 1/2 మాత్ర పెద్దలకు 1 లేదా 2 మాత్రలు ఇవ్వ వచ్చును. సిద్ధాంత ప్రకారం చిన్న మోతాదు పైన ఉదాహరించిన రీతిగా పాటించవలెను. అయినప్పటికీ స్వస్థత చేకూర్చుటకై అనగా తీవ్ర జ్వరము లేదా శూల నొప్పి కలిగినప్పుడు ఎక్కువ మోతాదు ఔషధమునుపయోగించవలసి యుండును.

సాధారణముగా ప్రతి 4 గంటలకు ఒకసారి ఔషధము సేవించ వలెను. రోగికి స్వస్థత చేకూరినచో ఈ వ్యవధి పొడిగించుచు మోతాదు తగ్గించ వలెను. ఈ పద్ధతి వలన ప్రకృతి సహజశక్తి నిచ్చుటకు అవకాశము లభించును.

**అనుపానము వలన ఔషధ గుణము మారవచ్చును లేదా హెచ్చ వచ్చును**

వేడి నీటితో ఔషధము సేవించినప్పుడు లేక ఔషధము వాడిన తర్వాత  వేడి నీరు త్రాగిన చో గుణము త్వరగా కలుగును. 1/4 నుండి 1/2 స్పూన్  వరకు తేనె గ్రహించుట వలన కూడా ఎద లేక ఊపిరితిత్తుల వ్యాధులలో ముఖ్యముగా ఉత్తేజ శక్తి అవసరమైనపుడు ఇది లాభకారి యగును.

**ఔషధ సేవా సమయము**

వ్యాధినివారక ఔషధములు పరగడుపున (భోజనముకొక గంట ముందు) లేదా భోజనానంతరము మూడు గంటలకు సేవించినచో బాగుగా గుణము నిచ్చును. శక్తివంతమైన ఔషధములు సాధారణముగా భోజనానంతరమే లేదా ద్రవ ఆహారముతో కలిపి సేవించవలెను.

**డిషేను మందులకు పథ్యము పాటించనవసరము లేదు**

ఈ ఔషధములకు ఎటువంటి పథ్యము లేదు. రోగి తనకు సరిపడిన ఆహారమును గ్రహించవచ్చును. సరిపడని ఆహారము త్యజించ వచ్చును. రోగము యొక్క తీవ్రదశలో మాత్రము ఆహారము తేలికగా జీర్ణమగునదిగను, ద్రవరూపముగాను ఉండవలెను. ముఖ్యంగా జీర్ణశక్తి లోపము కలిగినప్పుడు సరియైన ఆహార నియమము పాటించుట వలన చికిత్స ఫలవంతమగును.

**మిశ్రమములు**

డిషేను ముందులను ఒకదానితో మరొకటి కలిపి సేవించ వచ్చును. ఫలితము సరిగా ఆలోచించి కలిపి గ్రహించుట వలన లాభించును. రెండు లేదా మూడు ఓషధుల మిశ్రమములు ప్రత్యేక మిశ్రమముగా రూపొంది ప్రత్యేక అవసరము తీర్చును. అవసరమునకనుగుణముగా ఔషధములను హెచ్చుగను, తగ్గుగను వాడవచ్చును.

## మర్దనము వలన డిషేన్ మందుల శక్తి హెచ్చుట

డిషేన్ హెర్బోమినరల్ మందులను చిన్న ప్రమాణములో చెక్కెరలో చేర్చి మర్దించినచో దాని శక్తి పెంపొందును. డిషేన్ మందులను బాగుగ పరిశీలించిన అల్లోపతిక్ వైద్యుడు మెడిటాబ్, అల్బోసాంగ్ మూడింతలు శక్తివంతములని కనిపెట్టిరి.

## కాపుటను గురించి ఒక మాట

కాపుట పురాతనమైన ఒక చికిత్సా పద్ధతి. కాని డీషేన్ మందులతో దీనిని ఒక్కొక్కప్పుడు సహాయ చికిత్సగా వాడుదురు. తడి బట్టతో కాపుట, వేడి కాపుట, లేక ఒట్టి కాపు కంటే ఎక్కువ తృప్తికరము. దీని పద్ధతి ఇది: ఇటుకను కాచి, నీరు పిండిన తడి బట్టలో చుట్టి దానిపైన పొడి బట్ట పొరలు కూర్చి బాధ కలిగిన చోట కాచవలెను. వేడి తగ్గినచో ఒక్కొక పొర తీసివేయ వలెను. ఈ పద్ధతి వాపు, నొప్పులు, శూలలు, దగ్గు మొదలైన వ్యాధులలో చాలా బాగుగ పని చేయును. కీళ్ళ నొప్పులు, ఇతరములైన వ్యాధులకు ఇటికపై గల తడిబట్టపై ఉప్పు చల్లవచ్చును లేదా ఆ బట్టను ఉప్పు నీటిలో ముంచి వాడవచ్చును.

## డీషేను లేపనములు

చర్మవ్యాధులలో డిషేన్ లేపనములు లోపలికి గ్రహించు ఔషధములకు తోడ్పడును. ఏది ఎట్లున్నను బాహ్య చికిత్సకన్నా అంతర్ చికిత్స ప్రధానము. కొన్ని సందర్భములలో బాహ్యచికిత్స సరిపోవును. అనగా

తీవ్రమైన నొప్పి, వాపు, గొంతు మరియు చెవి నొప్పి ఇటువంటి దశలలో తక్షణ బాధా నివారణమునకు తోడ్పడును. సాధారణముగా బాహ్య చికిత్స అంతర్ చికిత్సకు తోడుగా వాడవలెను. హీలింగ్ డస్ట్ లేపనములు తయారు చేయునపుడు **1** భాగము మందులో **5** భాగముల సామాన్య తైలము లేదా వ్యాజలైన్ వాడవచ్చును. సరియైన ఫలితముల కొరకు కాని, వ్యాధి తగ్గినపుడు కాని దీనిలో రిపాంటో కలిపి ఔషధమును తేలిక పరచ వచ్చును. నొప్పులు - ఇతర బాధలు - శ్వాసకోశముల వ్యాధులు, గొంతు నొప్పి, కీళ్ల నొప్పి మొదలగు వానిలో రబ్జాన్ మరియు చేసాల్ చాల ప్రయోజనకరములు.

డీ.షేన్ హెర్బోమినరల్ మందులు తీవ్ర మరియు దీర్ఘ వ్యాధులలో త్వరగా పనిచేయును. మందులు గుణమీయగానే మోతాదు తగ్గించి సామాన్య మోతాదు వాడి ప్రకృతి సహజ శక్తి పని చేయుటకు అవకాశమీయవలెను. నిర్ణయించబడిన మోతాదులు ఏ మాత్రము హానికరములు కావు భారత దేశములోని బీద ప్రజలకు శక్తివంతమైన నిరపాయకరమైన తక్కువ ధరగల ముందుల అవసరమున్నందున వీరి సహాయార్థమై **93** సంవత్సరముల నుండి మేము స్వల్ప ధరలకే లభింపజేయుటయే మా ధ్యేయముగా భావించుచున్నాము.

# అల్లోపతి మందులు

## ఆల్బోకాల్

మెగ్నీషియం, జింకు, విటమిన్-డి$_3$ ధాతువులతో కూడిన కాల్షియం బలవర్థకమైన ఔషధం

**మిశ్రమము:**

| | | ప్రతి కోటెడ్ మందుబిళ్ళలో |
|---|---|---|
| క్యాల్షియం కార్బోనేట్ ఐ.పి | Calcium carbonate I.P. | 1250 ఎం.జి |
| మెగ్నీషియం హైడ్రాక్సైడ్ ఐ.పి | Magnesium hydroxide I.P. | 240 ఎం.జి |
| జింక్ సల్ఫేట్ మోనో హైడ్రేట్ యు.ఎస్.పి | Zinc sulphate Monohydrate U.S.P. | 20.59 ఎం.జి |
| విటమిన్ డి3 (స్థిరపరచబడిన) | Vit D3 | 250 ఐ.యు |

**వివరణ:**

క్యాల్షియం శరీరములోని కణజాలాన్ని ఉత్తేజపరిచి, నరాల వ్యవస్థను మరియు కండరాల వ్యవస్థ సక్రమముగా పనిచేయుటలకు ముఖ్యమైన మూలకముగా తోడ్పడును. రక్తము గడ్డపట్టించుటలో ప్రధాన పాత్ర పోషించే ఈ మూలకము గుండె యొక్క విధులు సక్రమముగా నిర్వర్తించుటలో తోడ్పాటునందించును.

**ఔషధ గుణాలు**

గర్భము దాల్చిన సమయములో, పాలిచ్చు బాలింతలకు, ఎముకలు పెళుసుబారు జబ్బున్న వారికి ముట్లుడుగు దశలో వున్న స్త్రీలకు, పెరుగుతున్న పిల్లలకు ఉపయోగకరమగు ఔషధము.

**మోతాదు:**

పూటకు 1 మాత్ర చొప్పున రోజుకు 2 మాత్రలు వాడవలెను

**లభ్యత**

10 మాత్రలు గల 3 పట్టీల బాక్సు.

**డెసిల్**

జ్వరము మరియు శారీరక నొప్పుల మందు

**వివరణ:**

జ్వరాలు, నొప్పులు తగ్గించుటలో ప్రధానమైన మందులు కేఫిన్ తో సమ్మిళితమై యున్నవి.

**మిశ్రమము:**

| | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| అసిటైల్‌సాలిసిలిక్ యాసిడ్ ఐ.పి | Acetylsalicylic Acid I.P. | **225** మి.గ్రా |
| ప్యారాసిటమాల్ ఐ.పి | Paracetamol I.P. | **125** మి.గ్రా |
| కెఫిన్ ఐ.పి | Caffeine I.P. | |
| ఎన్‌హైగ్రస్ కెఫిన్‌తో సమానమైన | Equivalent to Anhydrous Caffeine | **30** మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**అసిటైల్‌సాలిసిలిక్ యాసిడ్** నొప్పులు, జ్వరాలు నిరోధించుటలో శక్తివంతమైన ఔషధము. అంతేగాక వాపులు తగ్గించుటలో కూడా ఇది అద్భుతముగా పని చేయును.

**ప్యారాసిటమాల్** ఇది కూడా పైన పేర్కొన్న అన్ని గుణములు కలిగియున్నది.
**కెఫిన్** కేంద్రక నాడీమండలముపై ఈ మందు అద్భుతముగా పనిచేయును.మానసిక ఉల్లాసమును కలిగించును. ఈ మందులు వేర్వేరుగా అధిక మోతాదుల్లో వాడుటకంటే మిశ్రమముగా తక్కువ మోతాదుల్లో వాడుట వలన దుష్ప్రభావలములను తగ్గించి త్వరిత నివారణకు ఉపకరించును,

**ఔషధ గుణాలు**

పార్శ్వపు నొప్పి, సాధారణ తలనొప్పి, పంటి నొప్పి, కండరాల నొప్పులు, నరాల నొప్పులు, ఎముకల నొప్పులు, ఋతుశూల (ముట్టునొప్పి), జ్వరము లక్షణాలు కనిపించినపుడు ఈ బిళ్లలు వాడవలెను.

**మోతాదు:**

పెద్దలకు: 1 - 2 బిళ్లలు ప్రతి 4 గంటలలకు ఒక సారి అవసరమును బట్టి వాడవలెను

**ముఖ్య గమనిక :**

- 12 సంవత్సరముల లోపు పిల్లలకు డాక్టర్ సలహా లేనిదే ఈ మందు వాడరాదు.
- పరగడుపున (ఖాళీ కడుపుతో) ఈ మందు వాడకూడదు.
- ఈ మందును మోతాదుకు మించి వాడిన కాలేయము దెబ్బతిను ప్రమాదము కలదు.

**లభ్యత**

10 మాత్రలతో కూడిన 10 పట్టీల బాక్సులు లభించును

500 మాత్రల హెచ్‌డిపిఇ జార్లు కూడా లభించును.

## ఫెర్రస్ ఫ్యూమరేట్ మాత్రలు

నిరపాయకరమైన, శక్తివంతమైన, చాలా ఉపయోగకరమైన సులభగ్రాహ్యమైన రక్తవృద్ధిని కలిగించు మాత్రలు. ఇనుపధాతువు లోపించిన పాండు వ్యాధిలో పనికి వచ్చును.

**మిశ్రమము:**

| | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| ఫెర్రస్ ఫ్యూమరేట్ | Ferrous Fumarate I.P | 0.2 గ్రా. |

**వివరణ:**

ఫెర్రస్ ఫ్యూమరేట్ - చాలా స్థిరమైన ఎంతో నిరపాయకరమైన, సులభంగా ఇమిడిపోవు ఇనుప ధాతు లవణము. ఇది మాత్రల రూపములో లభించును. ప్రతి మాత్రలో 65 మి.గ్రాములతో శుద్ధ ఇనుప ధాతువుతో సమానమైన 200 మి.గ్రాముల ఫెర్రస్ ఫ్యూమరేట్ కలదు..

**ఔషధ గుణాలు**

ఆర్శమొలల్లో రక్తస్రావము, ప్రేవుల్లో గల కొక్కి పురుగు, రక్త వమనము, వంటివ్యాధులవలన ఏర్పడు రక్తహీనత, పిల్లల్లో పాండురోగము, బలహీనత, బరువు తగ్గుట మొదలైన లక్షణాలు గల వ్యాధులను నివారించును. జబ్బులనుండి కోలుకొను దశలోను, వృద్ధాప్యములోను హిమోగ్లోబిన్ పరిమాణమును సరిచేయుటకు ఈ మాత్రలు వాడవచ్చును. ర్తహీనతకు సరైన కారణాలను తెలుసుకొని సకాలములో చికిత్స చేయని ఎడల మాత్రలు వాడడం మానివేసిన వెంటనే ఆ లక్షణాలు తిరిగి వచ్చే అవకాశం ఉంది.

**మోతాదు:**

ప్రతి రోజు భోజనానంతరము 1 - 2 మాత్రలు లేదా డాక్టర్ సూచనమేరకు తగిన మోతాదు వాడవలెను. పిల్లలకు 1/2 నుండి 1 మాత్ర భోజనం తర్వాత ఇవ్వాలి.

**ప్రత్యేక జాగ్రత్తలు**

కడుపు నొప్పి, కడుపులో శూల, అతిసారము, మందు ప్రభావము పడక పోవడము  మొదలగు లక్షణాలున్నపుడు ఈ మాత్రలు వాడకూడదు.

**లభ్యత**

50 మాత్రలు గల సీసాలు

## హీలింగ్ డస్ట్

గాయములపై చల్లు క్రిమి నివారక చూర్ణము. దీనిని పుండ్లపైన, గాయములపైన చల్లుటకు ఉపయోగించెదరు

**మిశ్రమము:**

| | | ప్రతి 100గ్రా. పొడరులో |
|---|---|---|
| ఐయడోఫాం ఎన్.ఎఫ్ | Iodoform N.F. | 2.29 గ్రా |
| ఆలం (పటిక) ఐ.పి | Alum I.P. | 2.29 గ్రా |
| బోరిక్ యాసిడ్ | Boric Acid I.P. | 6.86 గ్రా |
| టర్మరిక్ ఐ.పి. (పసుపు) | Turmeric I.P. | 6.80 గ్రా |

**ఔషధ గుణాలు**

ఐయోడి ఫాం, మరియు బోరిక్ యాసిడ్ లు పై పూతకు వాడే శక్తి వంతమైన శూక్ష్మక్రిమి నాశక మందులు. పటిక రక్తనాళములను శుద్ధిపరిచి వాపును తగ్గించును., పసుపు అందరికీ తెలిసిన శక్తివంతమైన క్రిమినాశక గుణము కల ఔషధి. అంతే గాక ఇది గాయముల బాధను తగ్గించుటలో గుణకారి. ఈ మిశ్రమమును గాయముపై చల్లినపుడు అయోడిఫాం నుండి అయోడిన్ వెలువడి శూక్ష్మజీవులు వృద్ధి చెందకుండా నిరోధించును. ఈ మిశ్రమము గాయమునుంచి రసికారుట తగ్గించి గాయము చుట్టు శుభ్రముగా నుండులా చేయును.

**ఉపయోగించు విధానము:**

ఎలాంటి గాయములు, పుండ్లకయినను ఈ పొడిని చల్లవచ్చును. అవసరమైన ఎడల కట్లు కట్టవచ్చును.

చెవిలో చీము కారుచున్నయెడల ఈ పొడిని చల్లి దూది పెట్టవలెను. ఒకటి రెండు రోజుల తర్వాత చెవిని శుభ్రపరచవలెను. ఈ విధముగా రెండుసార్లు చేసిన చాలును పుండు తగ్గి పోవును. చాలా కేసులలో మూడవసారి వాడవలసిన అవసరము రాదు.

**నిల్వ చేయు విధానము:**

చల్లని ప్రదేశములో ఉంచవలెను,. **లభ్యత:** 10 గ్రా, 110 గ్రా సీసాల్లో.

## మాగ్నైన్

కడుపులో మంట మరియు కడుపు నొప్పి నివారించు మాత్రలు.

**వివరణ**

ఉదరకోశ వ్యాధులను నివారించు శక్తివంతమైన ఓషధులు బెల్లడోనాతో మిశ్రమము చేయబడినవి. ఇది పెప్టిక్ అల్సర్, కడుపులో మంట (హైపర్ యాసిడిటి) నివారించును.

| మిశ్రమము: | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| మెగ్నీషయం ట్రైసిలికేట్ ఐ.పి | Magnesium Trisilicate I.P. | 250 ఎంజి |
| నిర్జల అల్యూమనియం హైడ్రాక్సైడ్ జెల్ ఐ.పి | Dried Alum. Hydrox. Gel I.P. | 125 ఎంజి |
| బెల్లడోనా | Ext. Belladonna Dry I.P. | 5 ఎంజి |

**ఔషధ గుణాలు**

ఆమ్లపిత్త నివారక ఔషధములు (యాంటాసిడ్స్) తరచూ ఎక్కువ ఉపయోగించే మందులు. కడుపులో నుండు ప్రేవుల్లో ఆమ్లము అధికమైనపుడు ఈ మందు ఉపయోగపడును. వీటివల్ల వచ్చు నొప్పులను ఇది నివారించును. యాంటాసిడ్స్ అమ్లతను తగ్గించును. అంతేగాక ఈ మందు ప్రభావము దీర్ఘకాలము నిలిచి ఉండును. మెగ్నీషయం ట్రైసిలికేట్ మరియు అల్యూమనియం హైడ్రాక్సైడ్‌లు అమ్లనివారిణులుగా దీర్ఘకాలము పనిచేయును. వీటిని ప్రేవుల కణజాలములు పీల్చుకొనవు కనుక ఎటువంటి దుష్ప్రభావములు ఉండవు. బెల్లడోనా వాగ్ నరము యొక్క అధిక చర్యను నిరోధించి ఆమ్ల ఉత్పత్తిని తగ్గించును. మరియు ఉదరశూలను నిరోధించును.

**ఉపయోగములు:**

కడుపులో పుండు (పెప్టిక్ అల్సర్), అధిక అమ్లము, కడుపులో మంట మరియు అజీర్తి లక్షణాల్లో ఈ మందు ఉపయోగకరము.

**దుష్ప్రభావములు:**

ఈ మందుకు దుష్ప్రభావములు ఏమీ లేవు.

**మోతాదు:**

పెద్దవారికి: భోజనానికి ముందు 2 బిళ్లలు చప్పరించవలెను. మధ్యలో మళ్లీ ఎప్పుడు నొప్పివచ్చినా వెంటనే 2 బిళ్లలు చప్పరించవలెను.

పిల్లలకు : 1 బిళ్ల

**లభ్యత**

10 మాత్రలు గల 50 పట్టీల బాక్స్

500 మాత్రలు గల ప్లాస్టిక్ డబ్బా

## స్కిన్‌మెంట్

తామర / క్రిమిసంబంధ చర్మ వ్యాధులకు వాడు ఆయింట్‌మెంట్

**వివరణ**

వివిధ చర్మవ్యాధులకు ఉపయోగపడు గుణకరములగు శక్తివంతమైప ఓషధుల మిశ్రమము. కేవలం పైపూత కోసమే.

**మిశ్రమము:**

| | | ప్రతి 100 గ్రా. ఆయింట్‌మెంట్‌లో |
|---|---|---|
| బెంజాయిక్ యాసిడ్ ఐ.పి | Benzoic Acid I.P. | 2 గ్రా |
| సాలిసిక్ యాసిడ్ ఐ.పి | Salicylic Acid I.P. | 4 గ్రా |
| ఇధామోల్ | Ichthammol I.P. | 8 గ్రా |
| డిథ్రానాల్ | Dithranol I.P. | 0.22 గ్రా |
| సబ్లిమ్డ్ సల్ఫర్ (గంధకము) | Sublimed Sulphur I.P. | 2.29 గ్రా |
| ప్యారాఫిన్ బేస్ | Paraffin Base | తగినంత |

**ఔషధ గుణాలు**

దీనిలో ఉపయోగించిన బెంజాయిక్ యాసిడ్, సాలిసిలిక్ యాసిడ్, డిథానాల్ తామర, సోరియాసిస్, చర్మసంబంధ ఇతర ఫంగల్ వ్యాధులను నయం చేస్తుంది. ఇథమోల్ క్రిమినిరోధక గుణము కలిగి దీర్ఘకాలికి చర్మ వ్యాధులను నివారిస్తుంది. గంధకము చర్మసంబంధిత వ్యాధి కారక క్రిములను నాశనము చేయును. దీనిని ప్రాచీన కాలమునుండి గజ్జి, తామర, సోరియాసిస్ వ్యాధుల్లో లోషను రూపములోను, లేపనము రూపములోను ఉపమోగిస్తున్నారు,

స్కిన్‌మెంట్ తామర, గజ్జి, సోరియాసిస్ వ్యాధులను నివారించు అద్భుత గుణకారియైన లేపనము

**ఉపయోగించు విధానము**

వ్యాధి సోకిన చర్మ భాగము పైన ప్రతి రోజు రాత్రి పూట దీనిని నెమ్మదిగా రాసి ఉదయమే కడిగివేయవలెను. సున్నితమైన చర్మభాగములకు రాసే సమయంలో దీనిని సమానమైన మంచినూనెలో కలిపి వాడవలెను. పాదములు, చేతులపై పొరలు పొరలుగా గట్టిబారిన చర్మవ్యాధికి ఈ మందును రోజుకు రెండుసార్లు ఉపయోగించవలెను. మందు రాసిన తరువాత పలుచటి కట్టు కట్టవలెను. ముఖ్యంగా గమనించదగ్గ విషయం... దీనిని కళ్ల సమీపంలో భాగాలకు మాత్రం ఉపయోగించకూడదు.

**లభ్యత**

15 గ్రాముల ట్యూబు రూపంలో లభించును

# ఆయుర్వేద ఔషధములు

## ఆల్బోసాంగ్ పవుడర్

బహుళ ఔషధీ గుణములతో కూడిన హెర్బో మినరల్ ఉత్పత్తి

**వివరణ:**

భారతీయ ఆయుర్వేద వైద్య విధానములో ఉపయోగించు అతి ముఖ్యమైన మూలికలతో ఈ ఔషధము తయారుచేయబడినది. అందువల్ల ఈ మందు శరీరములోని కణాల నిర్వహణ క్రియలను క్రమపరచుటతో పాటు అజీర్తి వ్యాధులనుండి కూడా ఉపశమనము కలిగించు గుణము కలిగియున్నది.

| **మిశ్రమము:** | ప్రతి 100 గ్రా. పొడరులో | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| సుధాకల్ప (Calcium carbonate) | 5.71 గ్రా. | 54.0 మి.గ్రా |
| సుధాకల్ప (Calcium dibasic phosphate) | 3.43 గ్రా. | 36.0 మి.గ్రా |
| శంకజిరాక (Magnesium oxide) | 1.14 గ్రా. | 3.6 మి.గ్రా |
| అశ్వగంధ (Withania somnifera) | 8 గ్రా. | 55.0 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

- **అనుపానముగా:** సరైన ఆహారము లభ్యము కానివారికి, జీర్ణ శక్తి బలహీనముగా ఉన్నవారికి ఈ ఔషధమును అనుపానముగా ఇవ్వవచ్చును
- **సాధారణ బలహీనతలో:** శారీరకముగా మరియు మానసికముగా బలహీనముగా వున్న రోగులకు, వృద్ధాప్యములో వచ్చు బలహీనత, మతిమరుపు, ఆలోచనల్లో స్థిరత్వము లేకపోవుట, మానిసిక ఒత్తిడి వల్ల చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు సంతరించుకున్న వారికి.

- **శిశుపోషణలో:** తాజా పాలతో కలిపి ఇవ్వవలెను. ఈ ఔషధము పిల్లల్లో జీర్ణ క్రియను సరిచేయడం ద్వారా ఆకలి పెంచును, మల విసర్జన ప్రక్రియను సరిచేయును, సాధారణ ఆరోగ్యమును వృద్ధి చేయడంతో పాటు పిల్లల బరువు పెరుగుదలకు సహకరించును.
- **రక్తహీనత:** రక్తహీనతలో ఉపయోగించు ఇతర ఔషథముల పనితనము వేగవంతము చేయుటకు ఉపయోగపడును. ఆకలి పెంచును, సాధారణ బలహీనతను నివారించును.
- **పిల్లల పెరుగుదల:** పెరుగుతున్న పిల్లలకు అవసరమైన ఖనిజ లవణాలను మరియు ఇతర పోషక పదార్థాలను అందజేయును. దాంతో పోషకాహార లోపమును సరిచేయును. ఆకలిని, మానసిక, శారీరక శక్తి పెరుగు దలకు దోహదము చేయును. అదేవిధముగా పిల్లలలో బరువు పెరుగుటకు ఉపయోగపడును.
- **పాలిచ్చు తల్లులకు:** గర్భవతులైన మహిళలు మరియు పాలిచ్చు తల్లులో సాధారణముగా కాల్షియం, ఫాస్పరస్ మరి ఇతర లవణముల అవసరము అధికమగును. ఈ ఔషధము ఆ అవసరమును సమర్థవంత ముగా పూరించును. పాలిచ్చు సమయములో వచ్చు బలహీనతను తీర్చును, తల్లి పాలను వృద్ధి పరుచును.
- **మానసిక శ్రమచేయు వారికి:** పని ఒత్తిడి, అధిక శ్రమ వల్ల కలిగే మానసిక ఒత్తిడిని నివారించును.
- **వయోవృద్ధులలో:** వృద్ధాప్యములో సాధారణముగా వచ్చు బలహీనతకు ఇది చక్కటి ఔషధము.

➢ **అనారోగ్యము మరియు స్వాస్థ్యములో:** శరీరములోని ప్రకృతి సిద్ధమైన రక్షణ వ్యవస్థను వృద్ధిపరిచి, వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించుటలో సహకరించును.

**మోతాదు:**

ఆల్ఫోసాంగ్ పౌడరు శిశువులకు/చిన్న పిల్లలకు చక్కటి ఔషధము

సాధారణముగా పెద్దవారు చక్కెర లేని మాత్రలు వాడుటకు ఇష్ట పడుదురు.

~~ఈ~~ మందు టీ, కాఫి, పాలు, మజ్జిగ, గంజి, పళ్ల రసం లాంటి ఏదైనా పానీయంతో గానీ లేదా నీటిలో గాని కలిపి తీసుకొన వలెను.

శిశువులకు : పావు ($^1/4$) టీ స్పూన్ పొడిని పాలలో కలిపి రోజు 2 సార్లు త్రాగించ వలెను

పిల్లలకు : అర ($^1/2$) చెంచా పొడిని పాలలో కలిపి రోజు 2 సార్లు త్రాగించ వలెను

పెద్దవారికి: ఒక చెంచా పొడి లేదా 2 గోళీలు రోజు రెండు సార్లు వాడవలెను.

**లభ్యత**

చూర్ణము (పవుడరు) రూపంలో 200గ్రా. - 400 గ్రాములు పెట్ జార్లలో లభించును

ట్యాబ్లెట్లు 100 - 300 సీసాలుగా లభ్యం

10 టాబ్లెట్లతో కూడిన 10 స్ట్రిప్స్ బాక్స్‌లు

## **ఆల్బోవిట్ పవుడర్**

కుటుంబం మొత్తం వాడదగిన అనుపాన బలవర్ధకము

**వివరణ:**

శతావరి (పిల్లి పీచర), కుంకుమపువ్వు తో కూడిన ప్రకృతి సిద్ధ బలవర్ధక ఓషధుల మిశ్రమము

**మిశ్రమము:**

| | | ప్రతి 100 గ్రా. పౌడరులో |
|---|---|---|
| శతావరి (పిల్లిపీచర) వేర్లు | (Asparagus ragemosus) | 40 గ్రా |
| బాదం పప్పు | (Prunus amygdalus) | 10 గ్రా. |
| ఖర్జూర పండు | (Phoenix dactylifera) | 15 గ్రా. |
| కుంకుమపువ్వు | (Crocus sativus) | 25 మి. గ్రా. |

**ఔషధ గుణాలు:**

అధిక నాణ్యతతో కూడి ప్రోటీన్లు మరియు అతి ముఖ్యమైన పోషకాల మిశ్రమముతో తయారు చేయబడిన మొదటి మరియు ఏకైక ఔషధము. ఈ మిశ్రమములో ఉపయోగించిన శతావరి అత్యధిక వ్యాధి నిరోధక గుణాలను కలిగిన శక్తికారిణి., శరీర కణములలో చైతన్యమును నింపు గుణము కలది. అంతియేగాక శతావరి ఒత్తిడి నివారిణి మరియు గర్భ స్రావక కారణాలను నిరోధించు శక్తికలిగిన ప్రకృతిసిద్ధమైన బలవర్ధక ఓషధి. ఇక ఈ ఔషధములో వాడిన బాదం పప్పు అత్యధిక పోషక విలువలు కలిగిన బలవర్ధిని, ఇది శరీరాన్ని ఉత్తేజ పరిచి, బాధలను తగ్గించు గుణము కలిగియున్నది. ఖర్జూర పండులో పోషక విలువలు, బలవర్ధక శక్తి, బాధలను

ఉపశమించు గుణములతో పాటు వీర్యమును పెంపొందించు గుణము, శక్తిని పునరుద్ధరించు గుణములు అధికము. ఇక కుంకుమ పువ్వు రోగ నిరోధక శక్తి, శరీర కణములను ఉత్తేజపరుచు గుణములతో పాటు అకలిని పెంచు గుణముకలిగిన మంచి ఓషధి.

**ఉపయోగములు:**

ఇది అన్ని వయసుల వ్యక్తుల ఆరోగ్య పరిరక్షణకొరకు మరియు పోషకాహార పునరుద్ధరణ కోరకు ఉపయోగపడు టానిక్. ఇది ఒత్తిడిని నివారించును. శరీరములో రోగనిరోధక శక్తిని పెంపొందింపజేయు గొప్ప ప్రతీక్ష కారిక ఔషధము.

**మోతాదు**

పెద్దవారికి : 2 - 3 చెంచాల పొడిని కప్పు పాలు లేదా నీటితో కలిపి రోజుకు 2 సార్లు వాడవలెను.

పిల్లలకు : 1 - 2 చెంచాల పొడిని కప్పు పాలతో రోజుకు 2 సార్లు.

**లభ్యత**

200 గ్రా. చూర్ణము (పవుడరు) పెట్ జార్లలతో లభించును

**బయోసాల్**

పసి పిల్లల వ్యాధులకు

**వివరణ**

పసి బిడ్డలు మరియు చిన్న పిల్లల జీర్ణసంబంధ వ్యాధులకు అతి చక్కటి ఔషధము.

బయోసాల్ లో క్లోరో ఫాం, అల్కహాల్ వంటి మత్తు పదార్థములుకాని మాదక ద్రవ్యములు గాని ఉపయోగించ లేదు.

**మిశ్రమము:**

ప్రతి 5 ఎంఎల్ (ఒక టీస్పూను) సిరప్ లోని ఓషధులు:

0.0018 ఎంఎల్ డిల్ ఆయిల్‌లో ఈ క్రింద చేప్పబడిన ఓషధులు 5 ఎంజి పరిమాణములో కలుపబడినది.

పిప్పళ్లు (Piper longum)
మోడి (Nardostachys jatamansi)
కరక్కాయ (Terminallia chebula)
సొంఠి (Zinziiber officinale)
వజ (Acorus calamus)
ఆమ్లపర్ణి (Rheum webbianum)
అతిమధురం (Glycurrhiza glabara)
వాము (Ptychotis ajowan)
అర్కవేద (కాడతులసి) (Abies webbiana)

**ఉపయోగములు:**

సాధారణ పరిభాషలో మన పూర్వికులు ఈమిశ్రమాన్ని 'ఉగ్గు' గా వ్యవహరించేవారు. చిన్న పిల్లల్లో కడుపు నొప్పి, అపాన వాయువు, నిద్రలేమి, కడుపులో మంట, పళ్లు వచ్చే సమయంలో ఏర్పడే సమస్యలో ఇది అద్భుత ఔషధము.. చిన్న పిల్లల్లో వచ్చే కడుపు నొప్పి, నీళ్ల విరేచనాలుకు వెంటనే ఉపశమింప జేయును. జిర్ణ శక్తిని పెంపొందించును.

**మోతాదు** (సాధారణముగా రోజుకు 2 - 3 సార్లు వాడ వలెను)

| | |
|---|---|
| నెల లోపు పిల్లలకు | : 1/4 పావు చెంచా |
| 1 నెల నుండి 6 నెలల లోపు పిల్లలకు | : 1/2 అర చెంచా |
| 6 నెలల నుండి 1 ఏడాది లోపు పిల్లలకు | : 1 చెంచా |
| 2 ఏళ్ల పైబడిన పిల్లలకు | : 1 - 2 చెంచాలు |

**లభ్యత**

100 ఎం.ఎల్ సిరప్ బాటిల్

**బ్రహ్మాడైన్**

గర్భాశయానికి సంబంధించిన టానిక్

**వివరణ**

శతాబ్దాలుగా గర్భాశయ వ్యాధుల నివారణకు ఉపయోగిస్తున్న ప్రాచీన ఓషధుల మిశ్రమము.

| **మిశ్రమము:** | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|
| బాల తగర (Valeriana wallichi) | 28 మి.గ్రా |
| అశ్వగంధ (Withania somnifera) | 28 మి.గ్రా |
| లోదుగ ఆకు (లోధ్ర) (Symplocos racemosa) | 52 మి.గ్రా |
| అశోక (Saraca indica) | 52 మి.గ్రా |
| బ్రహ్మదండి (Argemone mexicana) | 2 మి.గ్రా |
| శతావరి (Asparagus racemosus) | 40 మి.గ్రా |
| షిర్పోజ్స (Viburnum foetidum) | 26 మి.గ్రా |
| ఉలట్‌కంబల్ (Abroma augusta) | 40 మి.గ్రా |
| యష్టిమధు (Glycyrrhiza glabra) | 14 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**లోధ్ర** గర్భాశయ వ్యాధులకు ఉపయోగించు అతి ప్రాచీన ఓషధి. లోధ్ర గర్భాశయ కండరాలను స్థిరపరచి అధిక రక్తస్రావము, ఋతు శూల (ముట్టు నొప్పి), తెల్ల బట్ట స్త్రీ సంబంధ వ్యాధులను నిరోధిస్తుంది. అంతియే గాక ఋతు క్రమములో హెచ్చు తగ్గులను నివారిస్తుంది.

**అశోక** రక్తస్రావాన్ని అరికట్టడంలో శక్తివంతమైన ఓషధి. దీనిలో గర్భాశయ కండరాలను మార్దవస్థితికి తీసుకు వెళ్లు గుణము కలిగి యున్నది. ఋతు క్రమమును సరిచేయుటలో ఇది అద్భుతముగా పనిచేస్తుంది. పై రెండు ఓషధులను కలిపి వాడుట వలన తెల్లబట్ట, ఋతు శూలను నివారించబడును.

**అశ్వగంధ, బ్రహ్మదండి, శతావరి**-ఈ మూడు ఓషధులు మానసిక ఆందోళనను తొలగించు గుణము కలిగియున్నవి. వీటిని ఉపయోగించుట వలన స్వాస్థ్యము చేకూరును. అశ్వగంధ సాధారణ బలవర్ధక ఔషధముగా కూడా విరివిగా వాడబడుచున్నది.

**బాలతగర** నరములకు బలము చేకూర్చు అద్భుతమై ఓషధి. నరముల నొప్పులను కూడా ఇది నివారించును. **బ్రహ్మదండితో** కలవడం వలన దీని శక్తి మరింత పెరుగును.

శతావరి స్త్రీ జననాంగాలలో లోపాలను నివారించును. అంతియే గాక ఇది వంధ్యత్వము నివారించు గుణము కూడా కలిగియున్నది.**శిర్పోర్నజయ** మూత్రాశయ వ్యాధులలో, ఋతుశూలలో చక్కగా పనిచేయును. అదే విధముగా ఉలట్‌కంబల్ కూడ ఋతుశూలలో చక్కగా పనిచేయు ఓషధి. **యష్టిమధు** తెల్లబట్ట మరియు గర్భాశయ సంబంధ వ్యాధులను నివారించును.

**ఉపయోగములు:**

అధిక ఋతుస్రావము, తెల్లబట్ట, బహిష్టు క్రమము తప్పినపుడు ఈ మిశ్రమాన్ని ఉపయోగించవలెను

**గమనిక:** ఋతుస్రావము మరీ ఎక్కువగా ఉన్నపుడు ఈ ముందును 'చినియమ్‌కో' మందుతో కలిపి వాడిన సత్వర గుణము కలుగును.

**మోతాదు**

ప్రతి రోజు ఉదయం, రాత్రి 1 - 2 మాత్రల చొప్పున వాడవలెను. ఈ మందుకుఏలాంటి (సైడ్ ఎఫెక్ట్స్) దుష్ప్రభావములు లేవు.

**లభ్యత**

10 మాత్రలు గల 10 పట్టీలు,
100 మాత్రలు గల బాటిల్స్ లభించును

**బహ్మాడైన్ సిరప్**

గర్భాశయానికి సంబంధించిన టానిక్

**వివరణ**

శతాబ్దాలుగా గర్భాశయ వ్యాధుల నివారణకు ఉపయోగిస్తున్న ప్రాచీన ఓషధుల మిశ్రమము.

| **మిశ్రమము:** | ప్రతి 10 ఎంఎల్ సిరప్‌లో |
|---|---|
| బాలతగర (Valeriana wallichi) | 115 ఎం.జి |
| అశ్వగంధ (Withania somnifera) | 120 ఎం.జి |
| లోదుగ ఆకు (లోధ్ర) (Symplocos racemosa) | 140 ఎం.జి |
| అశోక (Saraca indica) | 225 ఎం.జి |
| శతావరి (Asparagus racemosus) | 155 ఎం.జి |
| శిర్పోర్ణజయ (Viburnum foetidum) | 90 ఎం.జి |
| ఉలట్‌కంబల్ (Abroma augusta) | 80 ఎం.జి |
| యష్టిమధు (Glycyrrhiza glabra) | 50 ఎం.జి |
| జతామాంసి (Nardostachy jatamansi) | 45 ఎం.జి |
| తుంగముస్త (Cyperus rotadus) | 75 ఎం.జి |
| దాల్చిని చెక్క (Cinnammom zelanicum) | 20 ఎం.జి |
| శొంఠి (Zingber officinale) | 20 ఎం.జి |
| మానిపసుపు (ఛాయపసుపు) (berleris aristata) | 65 ఎం.జి |

**ఔషధ గుణాలు**

**అశ్వగంధ,** మానసిక ఆందోళనను తొలగించు గుణము కలిగియున్నది. అశ్వగంధ సాధారణ బలవర్థక ఔషదముగా కూడా విరివిగా వాడబడుచున్నది.

**లొద్దుగ:** గర్భకోశమును సడలించు శ్వేత ప్రదరము - రక్త ప్రదరమును కలిసి తెల్లబట్ట మరియు అక్రమ బహిష్టును సరిదిద్దును.

**అశోక:** గర్భాశయ శమనకారి. బహిష్టును సక్రమమొనర్చును. లోద్దుగతో కలిసి తెల్లబట్ట మరియు బహిష్టు క్రమమును సరిదిద్దును.

**బాలతగర** నరములకు బలము చేకూర్చు అద్భుతమైన ఓషధి. నరముల నొప్పులను కూడా ఇది నివారించును. **బ్రహ్మదండితో** కలవడం వలన దీని శక్తి మరింత పెరుగును.

**శతావరి** స్త్రీ జననాంగాలలో లోపాలను నివారించును. అంతియే గాక ఇది వంధ్యత్వము నివారించు గుణము కూడా కలిగియున్నది.**శిర్పోర్నజయ** గర్భాశయ వ్యాధులలో, ఋతుశూలలో చక్కగా పనిచేయును. అదే విధముగా ఉలట్‌కంబల్ కూడ ఋతుశూలలో చక్కగా పనిచేయు ఓషధి. **యష్టిమధు** తెల్లబట్ట మరియు గర్భాశయ సంబంధ వ్యాధులను నివారించును.

**తుంగముస్త** వాపు తగ్గించును. అదేవిధంగా ఈ ఓషధి గర్భాశయ నొప్పిని నివారించును.

**మాని పసుపు** బ్యాక్టిరియాను నిర్మూలించును. ఇది వాపులు-నొప్పులు నివారించుటతో పాటు అధిక బహిష్టు స్రావమును తగ్గించును.

**ఉపయోగములు:**

అధిక ఋతుస్రావము, తెల్లబట్ట, బహిష్టు క్రమము తప్పినపుడు ఈ సిరప్‌ను ఉపయోగించవలెను. మానసిక ఆందోళన, ఋతుశూల, రక్తహీనత, బహిష్టుకు ముందు-తర్వాత వచ్చు సమస్యలకు ఈ మందు వాడవలెను.

మందుకుఏలాంటి (సైడ్ ఎఫెక్ట్స్) దుష్ప్రభావములు లేవు.

**లభ్యత**

200 ఎంఎల్ సిరప్ బాటిల్స్ లభించును

**ఫెసాల్**

మర్దన తైలము

**వివరణ**

కండరముల నొప్పి. రొమ్ము పడిశము మరియు శ్వాస నాళముల వాపు (బ్రాంకైటిస్) లో ఉపయోగపడు ఔషధ తైలము.

| **మిశ్రమము:** | | ప్రతి 100 గ్రా తైలములో |
|---|---|---|
| గురువింద | (Abrus precatorious) | 7.5 గ్రా |
| మిర్చిపోడి | (Capsicum annum) | 6 గ్రా |
| కలబంద | (Aloe barbadensis) | 5 గ్రా |
| ఆవ నూనె | (Brassica campestris) | 5.75 గ్రా |
| వజ | (Acorus calamus) | 5 గ్రా |
| శొంఠి | (Zingiber oficinale) | 3 గ్రా |
| నేపాళము | (Croton tingilum) | 3 గ్రా |
| వాము | (Hyoscyamus niger) | 0.65 గ్రా |
| వాము నూనె | (Ptychotis ajowan) | 1.88 గ్రా |
| లవంగ నూనె | (Myrtus caryophyllus) | 0.63 గ్రా |
| పుదీన నూనె | (Pippermint oil ) | 1.25 గ్రా |
| సాధారణ నూనె | | తగినంత |

ఈ మూలికా తైలము కీళ్ల వాతము, కండరాల నొప్పి, రొమ్ము పడిశము, శ్వాసనాళముల వాపు, దగ్గు, తలనొప్పి వంటి వ్యాధులకు మంచి లేపనము. అంతేగాక పక్షవాతము, నరాలకు సంబంధించిన బలహీనత, కండరాల క్షీణతలో ఇది చక్కగా పనిచేయును.

**ఔషధ గుణాలు**

**గురువింద** వాపులను, నొప్పులను తగ్గించును. వజ కీళ్లనొప్పులు, దీర్ఘకాలిక వాతపు నొప్పులకు మంచి ఓషధి. శొంఠి కణాలను ఉద్దీపన గాదవించి వాపును,

నొప్పిని నివారించును. ద్రవంతి శ్వాసనాళములకు సంబంధించిన వాపులు, కీళ్లవాతము,  కీళ్ల వాపు తగ్గించుటలో మంచి గుణకారి. **వాము** వాపులు తగ్గించును. మిరపకాయ కండరాల నొప్పులు,  వాపులను నివారించుటలో శక్తివంతమైన ఓషధి. శరీరములో వాపులు, నొప్పులు, గడ్డలు తగ్గించుటలో **కలబంద**కు మించిన మందు మరొకటి లేదు లవంగ నూనె మంచి యాంటి సెప్టిక్ గా పనిచేయుటయే కాక మంట, నొప్పి తగించును.

### ఉపయోగించు విధానము

నొప్పులు, వాపు ఉన్న ప్రదేశములలో ఈ తైలముతో నెమ్మదిగ మర్దన చేయవలెను. జలుబు, దగ్గు, శ్వాసనాళములకు సంబంధించిన సమస్యలలో ఈ తైలమును రొమ్ముపైన రాయవలెను. చిన్న పిల్లలకు ఈ తైలమును యధావిధిగా వాడుటకంటే మంచి నూనె లేదా నువ్వుల నూనెతో కలిపి వాడవలెను.

### లభ్యత

50 ఎంఎల్ , 100 ఎంఎల్ సీసాలలో లభించును

## చినియమ్ కో

రక్తస్రావమును అరికట్టు మందు

### వివరణ

అధిక రక్తస్రావము అరికట్టు గుణము కలిగిన ఓషధులతో తయారు చేయబడిన మిశ్రమము. శరీరములోని ఏ భాగమందు రక్తస్రావము జరిగినను వెంటనే గుర్తు చేసుకొనదగు ఔషధము

**మిశ్రమము:**

| | | ప్రతి మందుబిళ్లలో |
|---|---|---|
| రేవడ్‌చిని | (Rheim webbianum) | 44 మి.గ్రా |
| కటుక | (Picrorhiza kurroa) | 24 మి.గ్రా |
| మాచికాయ | (Quercus infectoria) | 3 మి.గ్రా |
| దాల్చిని చెక్క | (Cinnamomum zeylanicum) | 12 మి.గ్రా |
| తిలపుష్పి | (Digitalis purpurea) | 15 మి.గ్రా |
| ఫిట్కరి | | 3 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

దాల్చిని చెక్క అధిక రక్త స్రావమును అరికట్టుటలో అత్యంత గుణం కలిగిన ఆయుర్వేద ఓషధి. ఇది అపాయ వాయువును తొలిగించును. వాతపు నొప్పి, గర్భాశయ వ్యాధులపై శక్తివంతముగా పని చేయును. ప్రసవ సమయములో గర్భాశయము లో సంకోచ చలనములు కలిగించి ప్రసవ వేదన తగ్గించును. కడుపులో జఠరాగ్నిని వృద్ధి చేయును.

**మాందా చెట్టు** మంచి విరేచన కారి మరియు గర్భాశయ సంకోచమును కలగుచేయును.

**తిలపుష్పి, రేవడ్‌చిని** రక్తస్రావమును సమర్థవంతముగా అరికట్టును

**ఫిట్‌కరి** ఆర్శమొలలు, తెల్లబట్ట వ్యాధులలో గుణకారియగు ఔషధము

**కటుక** గర్భకోశమును శుభ్రపరిచి ఋతుక్రమమును సరిచేయును.

**ఉపయోగములు:**

గర్భాశయము నుండి, మొలలనుండి, ముక్కునుండి, నోటి నుండి లేదా అతి సారము కలిగి నపుడు మలము ద్వారా జరుగు రక్త స్రావమును అర్టికట్టుటలో ఈ ఔషధము అద్భుతముగా పనిచేయును.

**మోతాదు**

పెద్దలుకు : 1 - 2 మాత్రలు రోజుకు 3 సార్లు

పిల్లలకు : 1/4 - 1/2 మాత్ర రోజుకు 3 సార్లు

సైడ్ ఎఫెక్ట్స్ లేవు

**లభ్యత:** 10 మాత్రలు గల 10 పట్టీలు - 100 మాత్రల సీసా

**డాన్‌జైన్**

తెరలు తెరలు గా వచ్చు దగ్గుకు మందు

**వివరణ**

ఇది చిన్న పిల్లల్లో వచ్చే కోరింత దగ్గు, సాధారణంగా వచ్చే తీవ్రమైన దగ్గులకు ఈ మందు చాలా ఉపయోగకరమైనది. ఈ ఔషధము శ్వాసకోశ బాధలనుండి ఉపశమనము కలిగించి దగ్గును నివారించును.

| **మిశ్రమము** | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| నానబాలు | (Euphorbia pilulifera) | 49 మి.గ్రా |
| అడవి పుగాకు | (Lobelia nicotianaefolia) | 30 మి.గ్రా |
| అడ్డసరం | (Adhatoda vasica) | 30 మి.గ్రా |
| ఫిట్కారి | | 14 మి.గ్రా |
| హుమా | (Ephedra gerardiana) | 36 మి.గ్రా |
| యష్టిమధు | (Glycyrrhiza glabra) | 7 మి.గ్రా |
| అశ్వగంధ | (Withania somnifera) | 3 మి.గ్రా |
| సర్పగంధ | (Rauwolfia serpentina) | 2 మి.గ్రా |
| బాలతగర | (Valeriana wallichi) | 2 మి.గ్రా |
| పసుపు | (Curcuma longa) | 0.31 మి.గ్రా |
| శొంఠి | (Zingiber officinale) | 0.08 మి.గ్రా |
| వాము | (Ptychotis ajowan) | 0,11 మి.గ్రా |
| ఉసిరి | (Emblica officinalis) | 0.04 మి.గ్రా |
| పిప్పళి | (Piper longum) | 0.04 మి.గ్రా |
| జీలకర్ర | (Cuminum cyminum) | 0.04 మి.గ్రా |
| సోంపు | (Foeniculum vulgare) | 0.24 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

ప్రాచీన ఆయుర్వేద వైద్య గ్రంథాలలో ఉటంకించిన అత్యంత శక్తి వంతమైన ఓషధుల మిశ్రమము. ఈ మిశ్రమములో ఉపయోగించిన **పిత్కారి** శ్వాసకోశ వ్యాధులను నివారించుటలో ఉత్తమమైన ఔషధం.

**వసాకా** అన్నిరకాల శ్వాసకోశ సంబంధవ్యాధులను నివారించుటలో అత్యద్భుతమైన ఓషధి. ఇది అన్ని రకాల దీర్ఘకాలిక దగ్గును, దగ్గే సమయంలో వచ్చే కఫమును నిరోధించును.

**అడవిపుగాకు** తెరలు తెరలు గా వచ్చు దగ్గును నివారించి కఫమును తొలగించుటలో తోడ్పడును.

**నానబాలు** ఇది ముఖ్యముగా పిల్లల్లో వచ్చు దగ్గును నివారించుటలో అద్భుతముగా పనిచేయును. మెదడులో దగ్గును ప్రేరేపించు కేంద్రకముపై ఇది ప్రభావము చూపి ఊపిరి తిత్తులకు బలము చేకూర్చును.

**హుమా** ఉబ్బస వ్యాధి తీవ్రతను తగ్గించును.

**యష్టిమధు** ఊపిరితిత్తుల్లోను, శ్వాసనాళములలోను కఫమును తొలిగించి దగ్గునుండి ఉపశమనము కలిగించును. శ్వాసనాళముల వ్యాకోచతా దోషములను అరికట్టుటలో గుణకారి.

**అశ్వగంధ** నరములకు బలమును చేకూర్చు శక్తి వంతమైన బలవర్ధక ఓషధి **సర్పగంధి** మరియు **బాలతగర** నెమ్మది మరియు ప్రశాంతత చేకూర్చు ఓషధులు

**ఉపయోగములు:**

తెరలు తెరలుగా వచ్చు దగ్గు ముఖ్యముగా పిల్లల్లో వచ్చు కోరింత దగ్గులకు శక్తివంతముగా పనిచేయును.

**మోతాదు**

పిల్లలకు $^1/4$ - $^1/2$ మాత్ర ప్రతి 4 గంటలకు ఒక సారి వాడవలెను

మరీ చిన్న పిల్లలకు మాత్ర పొడి చేసి తేనెలో కలిపి వాడవలెను.
దగ్గు మరీ ఎక్కువగా వున్నపుడు ప్రతి 2 గంటలకు ఒకసారి వాడవలెను.
కోరింత దగ్గులో రోగికి దగ్గు వలన నీరసము కలుగును అటువంటి వారు త్వరగా కోలుకునేందుకు ఈ మందుతో పాటుగా ఆల్బోసాంగ్ (పాలతో కలిపి) రోజుకు 2 సార్లు వాడిన మంచి ఫలితము నిచ్చును.

**సైడ్ఎఫెక్ట్స్ ఏమీ లేవు**

**లభ్యత**

10 మాత్రలు గల 10 పట్టీలు డబ్బా లభించును

**డెస్మా**

ఉబ్బసం (ఆస్మ) వ్యాధి నివారణ ఔషధం

**వివరణ**

ఉబ్బసము, కఫము హరించు ఆయుర్వేద ఓషధుల మిశ్రమము. సాధారణ దుగ్గులో కూడా వాడవచ్చును

| **మిశ్రమము** | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| అడ్డసరం | (Adhatoda vasica) | 40 మి.గ్రా |
| హుమా | (Ephedra gerardiana) | 130 మి.గ్రా |
| నానబాలు | (Euphorbia pilulefera) | 40 మి.గ్రా |
| అడవి పుగాకు | (Lobelia nicotianaefolia) | 4 మి.గ్రా |
| సెనెగ | (Polygala chinesis) | 10 మి.గ్రా |
| కాకర సింగి | (Rhus seccedanea) | 49 మి.గ్రా |
| కంటకారి | (Solanum jacquinii) | 49 మి.గ్రా |
| బాలతగర | (Valeriana wallichi) | 39 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

హుమ శ్వాసకోశ కండరాలను సడలించును. ఇది ఉబ్బస నివారకముగా మరియు కఫ హరిణిగా పనిచేయును.

అడవి పుగాకు:దగ్దును కలిగించే కేంద్రకము పై పని చేసి తెరలు తెరలుగా వచ్చు దగ్గులో ఉపశమనము కలిగించును. శ్వాకోసమును సడలించును. మఖ్యంగా చిన్న పిల్లల దగ్గులో అద్భుతంగా పనిచేయును.

సుగంధిపాల: ఇది దగ్గను ప్రేరేపించు కేంద్రముపైన పనిచేసి ఊపిరితిత్తుల్లోని కఫమును తొలిగించుటలో ఉపయోగపడును.

బాలతగర: ఇది మనసుకు ప్రశాంతత కలిగించును. అంతేగాక దగ్గనుండి సత్వర ఉపశమనము కలిగించును.

కాకర సింగి: ఊపిరితిత్తుల వ్యాధులు, శ్వసనాళాల వ్యాధులను నివారించి ఉబ్బసమునుంచి విముక్తి కలిగించే అద్భుత ఓషది.

కంటకారి: ఇది దగ్గ, దమ్మునుండి ఉపశమనము కలిగించును.

**ఉపయోగములు:**

- అస్త్మ ఎటాక్‌ను నిరోధించును
- ఆస్త్మ, దీర్ఘకాలమునుండి బాధిస్తున్న దగ్గ, శ్వాసనాళముల ఇన్‌ఫెక్షన్ వల్ల వచ్చు దగ్గ, సాధారణ పడిశము, బ్రాంకైటిస్ మొదలగునవి

**మోతాదు**

పెద్దవారికి: పూటకు 1 - 2 మాత్రల చొప్పున రోజుకు 3 - 4 సార్లు
పిల్లలకు : పూటకు 1/2 - 1 మాత్ర చొప్పున ప్రతి 4 గంటలకు ఒకసా
దుష్ప్రభావములు ఏమీ వుండవు.

**లభ్యత**

-10 మాత్రలు గల 10 పట్టీల బాక్సుల్లో
-100 మాత్రలు గల బాటిల్స్ లో లబించును.

**డయాసిన్**

అతిసార వ్యాధినివారణ ఔషధము మరియు చిన్న పిల్లల సిరప్

**వివరణ**

నీళ్ల విరేచనాలు, బంక విరేచనాలను తగ్గించే ఔషధ మిశ్రమము.

| **మిశ్రమము:** | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో | ప్రతి 5 ఎంఎల్ సిరప్‌లో |
|---|---|---|---|
| కరక్కాయ | (Terminalia chebula) | **32** మి.గ్రా | **28** మి.గ్రా |
| మారేడు | (Aegle marmelos) | **87** మి.గ్రా | **14** మి.గ్రా |
| కొడిశపాల | (Holarrhena sntidysenterica) | **66** మి.గ్రా | **56** మి.గ్రా |
| మాని పసుపు | (Berberis sristata) | **88.5**మి.గ్రా | **88.6**మి.గ్రా |
| జీలకర్ర | (Cuminum cyminum) | **7.7** మి.గ్రా | |
| సెరింగి | (Woodfordia fruticosa) | **9.7** మి.గ్రా | |
| వాము | (Ptychotis ajowan) | **9.7** మి.గ్రా | |
| ఏడాకుల అరటి | (Alstonia scholaris) | **7.7** మి.గ్రా | |

**ఔషధ గుణాలు**

ఈ ఔషధంలో కలిపిన ఓషధులన్నీ ప్రాచీన కాలము నుండి వాడబడుతున్న అతి శక్తివంతమైన ఓషదులు. కొడిశపాల మరియు మారేడు అతిసారము మరియు బంక విరేచనాల తో పాటు దీర్ఘకాలిక జిగట విరేచనాలకు అద్భుతమైన ఓషదులుగా భారతీయ వైద్యశాస్త్రంలోనేగాక ఆధునిక వైద్యుల చేత కూడా ప్రశంసించబడినవి. మాని పసుపు బ్యాక్టీరియా వల్ల వచ్చు నీళ్ల విరేచనాలు, క్రిముల వల్ల వచ్చు జిగట విరేచనాలను, కలరా వంటి వ్యాధుల ను నివారించును. ఇది ట్రోఫోజోయిట్, ఎంటమోబా గ్రూపులకు చెందిన ఎమీబియాలను సంహరించును. శాస్త్ర యుక్తముగా నిరూపితమైన ఈ ఓషధి అతిసారము, జిగట విరేచానాలు, వాంతులతో కూడిన విరేచనాలలో అత్యద్భుత గుణకారి.

సెరింగి బంక విరేచనాలు, నీళ్ల విరేచనాలను తగ్గించుటతో పాటు పెద్ద ప్రేవులలో అన్నిరకాల సమస్యలకు గుర్తుంచుకో దగిన ఓషది.
కర్కక్కాయ దీర్ఘకాలిక జిగట విరేచనాలు, నీళ్ల విరేచనాలు నివారించును.
ఏడాకుల అరటిచెట్టు కూడా జిగట విరేచనాలు, నీళ్ల విరేచనాలు నివారించును.
జీలకర్ర కడుపుబ్బరాన్ని తగ్గించి ఉపశమనము కలిగించును.
వాము కడుపు నొప్పిని తగ్గించుటకు అత్యద్భుత ఓషది అన్నది మనందిరికి తెలిసిన విషయమే.
అత్యద్భుతమైన గుణాలు కలిగిన ఈ ఔషధుల కలయిక అతిసారము, జిగట విరేచనాలు తగ్గించటయే గాక ప్రేవులలోని సమస్యలన్నింటికీ ఇది చక్కటి గుణకారిణిగా పని చేయును.
డయాసిన్ వల్ల ఎలాంటి దుష్ప్రభావములు లేవు.

**ఉపయోగములు:**

అన్నిరకాల నీళ్ల విరేచనాలు, జిగట విరేచనాలు, అతిసారము, ప్రేవుల వాపుతో కూడిన విరేచనాలు, పెద్ద ప్రేవులు, చిన్న ప్రేవులలో సమస్యలు, చిన్న పిల్లలకు వచ్చు విరేచనాలకు ఈ మందును వాడవచ్చును.

**మోతాదు**

పెద్దలకు 1 - 2 మాత్రలు ప్రతి 4 గంటలకు ఒకసారి
పిల్లలకు: 1/2 మాత్ర ప్రతి 4 గంటలకు ఒకసారి

చిన్న పిల్లల సిరప్

5 వారాల నుంచి 6 నెలల లోపుపిల్లలకు: 1/2 స్పూన్‌రోజుకు 3 సార్లు
6 నెలల నుంచి 6 సం॥ పిల్లలకు 1/2 స్పూన్ రోజుకు 6 సార్లు
6సం॥ పైప వయసు పిల్లలకు 1 స్పూన్ రోజుకు 3 సార్లు

**లభ్యత**

10 మాత్రల 10 పట్టీల బాక్సు. .300 మాత్రల బాటిల్
60 మి.లీ. సిరప్ బాటల్

**ఎంట్రాప్స్**

చెవి, ముక్కు, గొంతు వ్యాధుల నివారణకు వాడు ఔషధము

బాహ్య వినియోగము కొరకు మాత్రమే

**వివరణ**

ఇది శక్తివంతమైన బాధానివారక, క్రిమి నిరోధక మందు. చెవి, ముక్కు, గొంతు, మరియు పళ్ల చిగుళ్ల బాధులను నివారించును.

**ముఖ్య గమనిక : ఈమందు కళ్లలోకి వాడకూడదు. గుర్తుంచుకోండి.**

**మిశ్రమము:**

| | | |
|---|---|---|
| యూకలిప్టస్ ఆయిల్ | Eucalyptus Oil | 1.14 గ్రా |
| కర్పూరము | Camphor | 0.23 గ్రా |
| మంచి నూనె | Vegetable oil base | తగినంత |

నిల్వ కోసం :ఫినాల్

**ఔషధ గుణాలు**

ఇది పళ్లనుంచి, చిగుళ్ల నుంచి వచ్చు చీము, రక్తము, గొంతు వాపు మరియు అన్ని రకాల దంతాల వ్యాధులకు వాడదగిన గుణకారకమైన ఔషధము. చెవి మరియు ముక్కుల్లో చుక్కల మందుగా కూడా దీన్ని వాడవచ్చును. వాపు, చీముతో కూడిన అన్నిరకాల పుళ్లను నయం చేయుటకు ఇది పనికి వచ్చును.

**ఉపయోగించు విధానము**

ఈ మందును దూదితో అద్ది ప్రతి 3 గంటలకు ఒకసారి వాడవలెను.

చెవి లేదా ముక్కు బాధలకు: 1 - 2 చుక్కలు ప్రతి 2-3 గంటలకు ఒకసారి

పుళ్లపై కట్టుటకు: ఈ మందులో అద్దిన దూదితో పుండుపై ప్రతి 4 గంటలకు ఒకసారి కట్టు కట్టవలెను.

దీనికి వెలుతురు తగలకుండా చల్లని ప్రదేశములో దాచి వుంచవలెను. ఉపయోగించే ప్రతి సారి బాగుగా కదిలించవలెను.

**లభ్యత : 50 మి.లీ. - 100 మి.లీ. సిసాలు**

**ఫ్లూజెన్**

శక్తివంతమైన వైరస్ నిరోధక ఔషధము

**వివరణ**

వైరస్ వల్ల సోకే వ్యాధులను నయం చేయడంలో అతి శక్తివంతమైన ఔషధం.

**మిశ్రమము:**

| | | ప్రతి మందుబిళ్లలో |
|---|---|---|
| తులసి | (Ocimum sanctum) | 150 మి.గ్రా |
| నేలవేము | (Andrographis paniculata) | 60 మి.గ్రా |
| కటుకి | (Picrorhiza kurroa) | 50 మి.గ్రా |
| వేప | (Melia azadirachta) | 80 మి.గ్రా |
| తిప్ప తీగ | (Tinspora cordifolia) | 40 మి.గ్రా |
| పసుపు | (Curcuma longa) | 30 మి.గ్రా |
| వెల్లులి | (Allium sativum) | 20 మి.గ్రా |
| శొంఠి | (Zingirber officinale) | 10 మి.గ్రా |
| పిప్పళ్లి | (Piper longum) | 10 మి.గ్రా |
| మిరియాలు | (Piper nigrum) | 10 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**తులసి:** ప్రపంచ వ్యాప్తంగా నిరూపితమై అతిశక్తివంతమైన ప్రకృతి సిద్ధ రోగ నిరోధక శక్తిగల మూలిక. ఇది యాంటి బయోటిక్, యాంటి యాక్సిడెంట్, యాంటి వైరల్‌గా మరియు జ్వరనివారిణిగా పని చేయును.

**నేలవేము** సూక్ష్మక్రిములను నాశనము చేయును, నొప్పులను నివారించును, వాతము, ఉష్ణగుణములను తగ్గించును.

**కటుకి** రోగనిరోధక శక్తిని పెంపొందిచు గుణము కలిగియున్న మూలిక. ఇది శక్తివంతమైన యాంటియాక్సిడెంట్, యాంటిబయోటిక్ ఓషధి.

**వేప** వాతనివారిణి, యాంటిబయోటిక్1, యాంటి వైరల్ ఓషధి మలేరియాను నివారించును.

**తిప్పతీగ** రోగనిరోధక శక్తిని పెంపొందిచు గుణము కలిగియున్న మూలిక. ఇది శక్తివంతమైన యాంటియాక్సిడెంట్, యాంటిబయోటిక్ ఓషధి.

**పసుపు:** బ్యాక్టిరియాను నశింపజేయు గుణము, నొప్పులను నివారించు తత్వముకలిగిన మూలిక. ఇది ఎలర్జిని కూడా నివారించును.

**వెల్లుల్లి** వాతనివారిణి, యాంటిబయోటిక్, యాంటి వైరల్ గుణములు కలిగిన ఓషధి

**శొంఠి** శక్తివంతమైన బాక్టిరియా నాశని. ఇది యాంటి సెప్టిక్, యాంటిబయోటిక్ గుణములు కలిగిన ప్రాచీన మూలిక

**పిప్పళి** బాక్టిరియానాశనకారి. కాలేయమును బలపరిచి, జీవ రసాయనములను వృద్ధిపరుచును.

**మిరియాలు** ప్రాచీన కాలము నుండి ఈ మూలికను నొప్పి నివారిణిమరియు జ్వర హరిణిగాను ప్రతీతక్ష కారిణిగాను గుర్తించబడినది.

**ఉపయోగములు:**

వైరల్ ఫ్లూ నివారిణి, జ్వరము, జ్వరముతో పాటు వచ్చు తలనొప్పి, కండరాల నొప్పి, దగ్గు, జలబు నివారించుటలో గుర్తుంచుకోదగిన మందు.

**మోతాదు**

పెద్దవారికి 1 - 2 మాత్రలు - రోజుకు 2 సార్లు

పిల్లలకు: 1/2 - 1 మాత్ర (వయసును బట్టి) రోజుకు 2 సార్లు

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత:** 30 మాత్రల సీసాలు లభించును

**గ్యాస్ట్రోమోన్**

కడుపు ఉబ్బరము, అజీర్తి నివారించు మాత్రలు

**వివరణ**

ప్రేవులకు సంబంధించిన సమస్యలు మరియు బాధలను నివారించు ఆయుర్వేద ఔషధము

**మిశ్రమము:**

| | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| ఉసిరి | (Embilica officinalis) | 25 మి.గ్రా |
| సోంపు | (Foeniculum vulgae) | 31 మి.గ్రా |
| రేవన్ చీని | (Rheum webbianum) | 20 మి.గ్రా |
| కరక్కాయ | (Terminalia chebula) | 15 మి.గ్రా |
| తగర | (Valeriana wallichii) | 24 మి.గ్రా |
| చిత్రమూలం | (Plumbago zeylanica) | 20 మి.గ్రా |
| తాలిసిపత్ర | (Abies webbiana) | 8 మి.గ్రా |
| బొప్పాయి | (Carica papaya) | 7 మి.గ్రా |
| కటుకి | (Picrorhiza kurroa) | 5 మి.గ్రా |
| పెద్ద యాలుక | (Amomum subulatum) | 2 మి.గ్రా |
| నేలవేము | (Swertia chirata) | 5 మి.గ్రా |
| ధనియాలు | (Coriandrum sativum) | 2 మి.గ్రా |
| గుంటగలగర | (Eclipa alba) | 20 మి.గ్రా |
| పసుపు | (Curcuma longa) | 22 మి.గ్రా |
| శొంఠి | (Zingiber officinale) | 5 మి.గ్రా |
| వాము | (Ptychotis ajowan) | 8 మి.గ్రా |
| పిప్పళి | (Piper longum) | 2.5మి.గ్రా |
| జీలకర్ర | (Cuminum cyminum) | 2.5మి.గ్రా |
| అశ్వ గంధ | (Withania somnifera) | 2.5మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**రేవడ్ చీని, కరక్కాయ** స్వల్ప మోతాదుల్లో వాడినప్పుడు రక్తస్రావము, పులిత్రేన్పులు, విరేచనాలను తగ్గించును. **సోపు** కడుపు ఉబ్బరాన్ని నివారించును. **ఉసిరి** మలవిసర్జనను నియంత్రించును. **చిత్రమూలం** అజీర్తి, మూలశంక, ఉదర సంబంధ సమస్యలకు చక్కటి ఔషధము. **తాలిస్‌పత్ర** కడుపు ఉబ్బరాన్ని తగ్గించి ఆకలి పెంచును, రక్తస్రావమును అరికట్టుటలో ఇది మంచి గుణవర్ధక ఓషధి. **బోప్పాయి** జఠర రసాన్ని వృద్ధి చేసి అజీర్తిని ప్రేవుల సమస్యలను నివారించును. **కటుకి** పులిత్రేన్పులు, కడుపులో మంట అజీర్ణమును నివారించి మంచి ఆకలి కలుగజేయును. **పసుపు** దుర్వాసనతో కూడిన త్రేన్పులను, కడుపు ఉబ్బరాన్ని తగ్గించి మలవిసర్జనను క్రమబద్ధీ కరించును. **అశ్వగంధ** మంచి బలవర్దక ఔషధి. **పెద్ద యాలుకలు, నేలవేము, దనియాలు, గుంటగలగర, వాము, పిప్పళి, శొంఠి, జీలకర్ర** కడుపు ఉబ్బరాన్ని తగ్గించి జీర్ణ శక్తిని, ఆకలిని పెంచే శక్తి వంతమైన మూలికలు.

**ఉపయోగములు:**

అజీర్ణము, కడుపుబ్బరము, జీర్ణశక్తి లోపము, విరేచనాలు, ఆకలి మందగించుట, జీర్ణకోశ వ్యాధులలో చక్కగా పనిచేయును. కడుపులో ఆమ్ల వృద్ధి, ఆమ్ల లోపము రెండింటిని నివారించి ఆకలిని,జీర్ణ శక్తిని వృద్ధి చేయును.

**మోతాదు**

**పెద్దవారికి:** 1 - 2 మాత్రలు భోజనానికి 10-20 నిముషాల ముందుగాని భోజనం తర్వాతగాని తీసుకొనవలెను

**పిల్లలకు 1/4 - 1/2 మాత్ర** భోజనానికి ముందుగాని భోజనం తర్వాతగాని ఇవ్వవలెను

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

10 మాత్రలలో కూడిన 10 పట్టీల బాక్స్

100 టాబ్లెట్స్ బాక్స్

**జి జి సిరప్**

ముఖం మీద మొటిమలు, మచ్చలకు మందు

**వివరణ**

వివిధ చర్మ వ్యాధుల సంపూర్ణ నివారణకు ఆయుర్వేద వనమూలికలతో తయారు చేయబడిన ఔషధము.

**మిశ్రమము:**

| | | ప్రతి 5 ఎంఎల్ సిరప్‌లో |
|---|---|---|
| సుగంధి పాల | (Hemidesmus indicus) | 210 మి.గ్రా |
| ఎర్ర గలిజేరు | (Boehraavia diffusa) | 150 మి.గ్రా |
| పసుపు | (Curcuma longa) | 40 మి.గ్రా |
| ఉసిరి | (Ebbilica officinalis) | 20 మి.గ్రా |
| తానికాయ | (Terminalia belerica) | 20 మి.గ్రా |
| కరక్కాయ | (Terminalia chebula) | 20 మి.గ్రా |
| వెంపలి ఆకు | (Tephrosia purpurea) | 30 మి.గ్రా |
| నేల వేము | (Andrographis paniculata) | 50 మి.గ్రా |
| గుంటగలగర | (Eglipta alba) | 30 మి.గ్రా |
| కలబంద | (Aloe indica) | 60 మి.గ్రా |
| వేప | (Azardichata indica) | 70 మి.గ్రా |
| తిప్పతీగ | (Tinospora cordifolia) | 90 మి.గ్రా |
| గులాబి రేకులు | (Rosa camascena) | 50 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**సుగంధిపాల** సూక్ష్మ క్రిములను నాశనము చేసి చర్మవ్యాధులను నివారించు మూలికా ఓషధి. ఇది వాపులను నివారించుటలోను మూత్ర విసర్జన పెంచుటలోను, యాంటిఆక్సిడెంటుగా పనిచేయును.

**ఎర్ర గలిజేరు** మూత్ర విర్జజనను పెంచును. వాపులవు నివారించును. కాలేయాన్ని బలపరుచును. రక్తశుద్ధిగావించును, బలవర్ధక ఔషదముగా కూడా వాడబడుచున్నది.

**పసుపు** వాపులను నివారిస్తుంది. సూక్ష్మ క్రిములను నశింపజేస్తుంది. చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది. అలర్జీలను నివారిస్తుంది. యాంటిఆక్సిడెంట్‌గా పని చేస్తుంది.

**త్రిఫల** మలబద్ధకాన్ని నివారించు అద్భుతమైన మిశ్రమము. రక్త శుద్ధిలో దీనికిదే సాటి. మానసిక ఒత్తిడిని తగ్గించును. చర్మ సౌందర్యాన్ని పెంపొందింపజేయును.

**వెంపలి చెట్టు** కురుపులను, మొటిమలను అలర్జీలను నివారించును, ఇది ఉత్తమ గుణకారియగు యాంటీ బయోటిక్, యాంటిఆక్సిడెంట్ లివర్ టానిక్‌గా, ప్రశాంతతనిచ్చు ఔషధముగా పని చేయును. ఇది శరీరములో రోగ నిరోధక శక్తిని ఉష్ణోగ్రతను తట్టుకునే శక్తిని పెంపొందింప జేయును.

**గుంటగలగర** మల విసర్జన సహాయకారి, కాలేయాన్ని రక్షిస్తుంది. అద్భుతమైన యాంటీ బయోటిక్‌గా, యాంటీ వైరల్ ఓషది. **కలబంద** కాలేయాన్ని ఆరోగ్య వంతంగా ఉంచుతుంది. నులిపురుగులను నిర్మూలిస్తుంది. మంచి బలవర్ధక ఔషదం. విరేచనకారి.వాపులను, నొప్పులను నివారిస్తుంది. **నేలవేము** శరీరంలో వేడిని తగ్గిస్తుంది. హానికారక పదార్థాలను నిర్మూలిస్తుంది. బ్యాక్టీరియాను, సూక్ష్మ క్రిములను నిర్మూలిస్తుంది. కాలేయ వ్యాధులకు ఇది అద్భుతమైన ఔషదము. **వేప** ఫంగస్‌ను, బ్యాక్టీరియాను, వైరస్‌ను నిర్మూలిస్తుంది. వాపులను తగ్గిస్తుంది. **గులాబి రేకులు** రక్తాన్ని శుద్ధిచేస్తుంది. చర్మానికి చల్లదనాన్నిస్తుంది. సూక్ష్మక్రిములను నశింపజేస్తుంది. **తిప్ప తీగ** చర్మసంబంధ వ్యాదులకు చక్కటి ఔషధము. అలర్జీని, సూక్ష్మ క్రిములను నిరోధిస్తుంది. రోగనిరోధక శక్తిని పెపొందింపజేస్తుంది. చర్మసౌందర్యాన్ని పెంచుతుంది. శక్తిని బలాన్ని ఇస్తుంది.

**ఉపయోగములు:**

అన్నిరకాల చర్మవ్యాధులకు ఇది ఉపయోగకర ఔషధము. అలర్జీతో కూడిన చర్మ వ్యాధులను, గజ్జి, తామర, మొటిమలు, మచ్చలు, పగుళ్ల నివారణకు జీజీ సిరప్ చక్కటి ఔషధము

**మోతాదు**

పెద్దవారికి : 2 చెంచాలు చొప్పున  రోజుకు 2 సార్లు

పిల్లలకు : 1 చెంచా చొప్పున  రోజుకు 2 సార్లు

**లభ్యత**

100 ఎం.ఎల్. సిరప్ బాటిల్

## గ్రాండి - కో

గుండెకు బలాన్నిచ్చే మాత్రలు

**వివరణ**

గుండెకు బలాన్ని చేకూర్చుటతో పాటు, మూత్ర విసర్జనను వృద్ధి చేయు శక్తివంతమైన ఆయుర్వేద మూలికల మిశ్రమము,

**మిశ్రమము:**

| | | |
|---|---|---|
| మద్ది బెరడు | (Terminalia arjuna) | 103 మి.గ్రా |
| ఎర్రగలిజేరు | (Boerhaavia diffusa) | 120 మి.గ్రా |
| అశ్వగంధ (పెన్నేరుగడ్డ) | (Withania somnifera) | 87 మి.గ్రా |
| కురసాని వాము | (Hyoscyamus niger) | 0.66మి.గ్రా |
| తిలపుష్పి | (Digitalis purpurea) | 48.3మి.గ్రా |
| శొంఠి | (Zingiber officinale) | 15.3మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**మద్ది బెరడు, ఎర్రగలిజేరు, పెన్నేరుగడ్డ** గుండెకు బలాన్ని, శక్తిని చేకూర్చు అతి శక్తివంతమైన మూలికలు. ఇది మూత్ర విసర్జనను క్రమపరుచును. **కురసాని వాము** కాస్త మత్తుగా వుండి గుండెను ఉత్తేజ పరిచే మూలిక. **తిలపుష్పి** గుండె కండరాలకు బలాన్నిచ్చు మంచి బలవర్ధక ఔషదము. **శొంఠి** ఉబ్బసమును తగ్గించుటలో, ప్రశాంతత చేకూర్చుటలో మంచి మూలిక.

**ఉపయోగములు:**

గుండె దడ, ఊపిరాడని స్థితిలో ఉన్న రోగికి ఇది త్రాగించిన వెంటనే ఉపశమనము లభించును. దీనికి దుష్ప్రభావాలుగాని, మత్తుకలిగించే గుణము కాని లేదు. మహోదరం (శరీరంలో నీరు చేరుట)లో ఇది మంచి ఔషధం. మూత్రవిసర్జన క్రమబద్ధీకరించును. విపరీతమైన గుండెనొప్పి, మూత్ర పిండాలు వ్యాధులలో ఈ ఔషధము అద్భుతముగా పనిచేయును.

**మోతాదు**

పెద్దవారికి: పూటకు 1 - 2 మాత్రల చొప్పున రోజుకు 3 సార్లు.

గుండెదడ, దడతో కూడిన దమ్ము ఉన్నపుడు ఎక్కువ సార్లు వాడవచ్చును.

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

100 మాత్రల బాటిల్స్‌లో

**హెమో ప్లెక్స్**

అన్నిరకాల ఇన్‌ఫెక్షన్లను నివారించు మాత్రలు

**వివరణ**

ప్రాచీన భారతీయ ఆయుర్వేద మూలికలతో తయారు చేయబడిన ఔషదము. ఇది వాపు మరియు ఇన్‌పెక్షన్లలో పనిచేయును.

**మిశ్రమము:**

| | | |
|---|---|---|
| కిరాతతిక్త | (Swertia chirata) | 40 మి.గ్రా |
| పెన్నేరు గడ్డ | (Withania somnifera) | 40 మి.గ్రా |
| బ్రహ్మదండి | (Argemone mexicana) | 28 మి.గ్రా |
| తెల్ల జిల్లేడు | (Calotropis gigantea) | 32 మి.గ్రా |
| సుగంధిపాల | (Hemidesmus indicus) | 60 మి.గ్రా |
| గంధకము | | 2 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**చిరాటా** జ్వరము తగ్గించి ఆకలి పెంచును. **సుగంధిపాల** రక్తము శుద్ధి పరుచును. **ఆశ్వగంధ** బలవర్ధక ఔషథము మరియు ప్రత్యామ్నాయ ఆహారము. **బ్రహ్మదండి, జిల్లేడు, మరియు గంథకము** దీర్ఘకాలిక చర్మవ్యాధులపై పని చేయును.

ప్రాచీన భారతీయ ఆయుర్వేద మూలికల మిశ్రమము తో తయారు చేయబడిన ఈ ఔషదము వాపులు మరియు సెప్టిక్ అయిన సమయాల్లో ఉపయోగించ దగి నట్టిది. చాలా కాలంగా బాధిస్తున్న పుళ్లు, గాయాలు - ముఖ్యంగా సెప్టిక్ అయిన వాటికి ఇది మంచి మందు.

**ఉపయోగములు:**

పుండ్లు, గడ్డలు, వ్రణములు, గాయాలు, దీర్ఘకాల రొమ్ముపడిశము (బ్రాంకైటిస్) టాన్సిల్స్, విషజ్వరాలలో వాడదగిన మందు.

**మోతాదు**

పెద్దవారికి : 1 - 2 మాత్రలు రోజుకు 3 సార్లు

పిల్లలకు **(5 సం॥ దాటిన వారికి)** 1/4 - 1/2 మాత్ర రోజుకు 3 సార్లు వ్యాధి తీవ్రతను బట్టి ఎక్కువ మోతాదులో వెంటవెంటనే వాడ వచ్చును. తీవ్రత తగ్గిన కొలది మోతాదు తగ్గించి వ్యవధి పెంచవలెను.

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

100 మాత్రల సీసాలు

## హెర్బిటార్స్

కాలేయ సంబంధ వ్యాధులకు ఉపయోగపడు మాత్రలు మరియు చిన్న పిల్లల కొరకు సిరప్

**వివరణ**

ఆకలి మందగించుట, మలబద్ధకము, పైత్యము, కాలేయము సరిగా పనిచేయక పోవుట వంటి సమస్యలను నివారించు ఆయుర్వేద ఔషధము

**మిశ్రమము:**

| | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో | ప్రతి 5 ఎంఎల్ సిరప్‌లో |
|---|---|---|---|
| మంజిష్ఠ | (Rubia cordifolia) | 56 మి.గ్రా | 12 మి.గ్రా |
| సోపు | (Foeniculum vulgare) | 31 మి.గ్రా | 4 మి.గ్రా |
| కిరాతతిక్త | (Swertia chirata) | 79 మి.గ్రా | 14 మి.గ్రా |
| గుంటగలగర | (Eclipta alba) | 34 మి.గ్రా | 8మి.గ్రా |
| సునాముఖి రసం | (Cassia angustifolia) | 17 మి.గ్రా | 19 మి.గ్రా |
| నాగకేసరాలు | (Mesua ferrea) | 9 మి.గ్రా | |
| జాజికాయ | (Myrica nagi) | 5 మి.గ్రా | |
| కరక్కాయ | (Terminalia chebula) | 7 మి.గ్రా | |

| | | |
|---|---|---|
| దనియాలు | (Coriandrum sativum) | 18 మి.గ్రా |
| గుగ్గులు | (Balsamodendron mukul) | 17 మి.గ్రా |
| పసుపు | (Curcuma longa) | 17 మి.గ్రా |
| శొంఠి | (Zingiber officinale) | 4 మి.గ్రా |
| వాము | (Ptychotis sjowan) | 6 మి.గ్రా |
| ఉసిరి | (Embilica officinalis) | 2 మి.గ్రా |
| పిప్పళి | (Piper longum0 | 2 మి.గ్రా |
| జీలకర్ర | (Cuminum cyminum) | 2 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**కిరాతతిక్త (చిరాట)** ఆకలి పెంచును. శరీరములోని విషపదార్థములను బైటికి పంపివేయును. **సునాముఖి, సోంపు** పైత్యరసాన్ని స్థిరపరిచి కాలేయము యొక్క పనితీరును సరిచేయును. **గుంటగలగర** కాలేయము మరియు ప్లీహము పెరిగిన వారికి మంచిఔషదముగా పని చేయును. ఇది కామెర్లు, కాలేయము పెరుగుట తదితర కాలేయ సంబంధ వ్యాధులను నివారించును. **నాగకేసరాలు** అజీర్ణము, వాతములను నివారించును. **జాజికాయ** సుగంధము కలిగి జీర్ణప్రక్రియను పెంపొందించును. **కరక్కాయ** కడుపుబ్బరం తగ్గించుటలో మంచి మూలిక. కాలేయము పెరుగుట తదితర వ్యాధులలో కూడా పనిచేయును. **దనియాలు** సువాసన కలిగి కడుపుబ్బరము, వాతము తగ్గించి ఉత్తేజకారకముగా పనిచేయును. **గుగ్గులు** విషక్రిములను నివారించి, మల బద్దకమును తొలగించును. కడుపు ఉబ్బరము తగ్గించుటలో ఉపయోగపడును. **పసుపు, శొంఠి, వాము, ఉసిరి, పిప్పళి, జీలకర్ర** ప్రేవులను ఉత్తేజ పరిచి జీర్ణశక్తిని పెంచుటకు, మలబద్ధకము నివారించుటకు, కడుపు ఉబ్బరము తగ్గించుటకు ఉపయోగపడును.

**ఉపయోగములు:**

కాలేయ వ్యాధులు, అజీర్ణము, కడుపుబ్బరము, అజీర్తి, ఆకలి లేకపోవుట, మలబద్ధకము, కామెర్లు, పిత్త దోషము, యాంటీబయోటిక్స్-గర్భనిరోధక

మందుల వాడకం, ఆల్కహాల్ సేవించుటవలన కలుగు కాలేయ దోషములు నివారించుటకు మరియు కాలేయ సంబంధ వ్యాధులన్నింటిలోను ఇది ఉ పయోగపడును

**మోతాదు**

ఈమందును క్రమం తప్పకుండా 3 వారాల కోర్సుగా ఈ క్రింది విధముగా వాడవలెను.

**పెద్దవారికి:**

**మొదటి వారం:**

- 2 - 3 మాత్రల చొప్పున భోజనానికి ముందు తీసుకొనవలెను.

**రెండవ మరియు మూడు వారాల్లో::**

- 1 మాత్ర చొప్పున భోజనానికి ముందు తీసుకొనవలెను.

**చిన్న పిల్లలకు:**

**మొదటి వారం:**

- 1 మాత్ర చొప్పున భోజనానికి ముందు వాడవలెను

**రెండవ మరియు మూడు వారాల్లో::**

- 1/2 మాత్ర చొప్పున భోజనానికి ముందు వాడవలెను

సిరప్ అయితే .. 1 - 2 స్పూన్ల వంతున రోజుకు 3 సార్లు వాడవలెను.

అంతేగాక వ్యాధి తగ్గిన వెంటనే ఈ హెర్బిటార్స్ మందును మానివేయవలసిన అవసరం లేదు. రోజుకు 2 - 3 మాత్రల వంతున దీన్ని ఎంత కాలమైనా తీసుకొన వచ్చును. అయితే ఈ మందు తీసుకున్న తర్వాత నీరు పుష్కలంగా త్రాగడం అవసరం. పచ్చకామెర్ల వ్యాధిలో హెర్బిటార్స్‌ను - కైనోటోమైన్‌తో

కలిపి వాడిన మంచి ఫలితాలు పొంద వచ్చును. కాలేయ క్షీణతలో హెర్బిటార్స్‌ను మ్యాగ్నైన్‌తో కలిపి వాడిన మంచిది.

పైత్యము, వాంతులు, కడుపులో త్రిప్పుట వ్యాధి లక్షణాలుగా ఉన్నపుడు హెర్బిటార్స్‌ను విటెస్సాన్ తో కలిపి వాడుట మంచిది.

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

10 మాత్రలతో కూడిన 10 పట్టీల బాక్స్

250 టాబ్లెట్స్ బాటిల్స్,

100 ఎంఎల్ సిరప్ బాటిల్ లభించును.

## హెర్బో సల్ఫ్

కడుపులోకి వాడు యాంటి సెప్టిక్ మాత్రలు

**వివరణ**

దురద, పుళ్లు, దీర్ఘకాలిక గజ్జి, మరియు అన్నిరకాల చర్మ వ్యాధులలో రక్తము శుద్ధి చేయుటకు తయారు చేయబడిన ఆయుర్వేద వనమూలికల మిశ్రమము

| **మిశ్రమము:** | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| పసుపు | (Curcuma longa) | 32 మి.గ్రా |
| గంధకము | | 22 మి.గ్రా |
| జిల్లేడు | (Calotropis gigantea) | 40 మి.గ్రా |
| పటిక | | 80 మి.గ్రా |
| కిరాతతిక్త | (Swertia chirata) | 21.2 మి.గ్రా |
| కరక్కాయ | (Terminalia chebula) | 64.3 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**పటిక మరియు కరక్కాయ** రక్తస్రావమును అరికట్టుటలోను, రక్త శుద్ధి గావించి మూత్రవిసర్జనను క్రమబద్ధీకరించుటలలోను గుణకారకమైన ఓషధులు. ఇది బలవర్ధకమ ఓషధులుగా కూడా పనిచేయును.

**కిరాతతిక్త (చిరాట)** జ్వరాన్ని తగ్గించుటకు, అకలిని పెంచుటకు, బలవర్థకముగాను పనిచేయును. **పసుపు** చర్మవ్యాధుల్లో పై పూతగాను, అనుపానముగా లోపలికి తీసుకొనదగిన మంచి ఓషధి. **జిల్లేడు** అన్నిరకాల చర్మవ్యాధుల నివారణకు గుర్తుంచుకోదగిన ఔషద మూలిక. **గంధకము** దీర్ఘకాలిక చర్మవ్యాధుల నివారణకు ఉపయోగించు రసాయన మూలకము

**మోతాదు**

**పెద్దవారికి:** 1 - 2 మాత్రలు  రోజుకు 2 - 3 సార్లు వాడవలెను

ఇదే మాత్రను మెత్తగా చూర్ణము చేసి వాజ్‌లేన్‌లో లేదా రిపాంటోలో కలిపి రంగరించి పుండ్లపై పూతగా వాడవచ్చును. ~~ఈ~~ మందు పూతగా పెట్టుటకు ముందు పుండు భాగాన్ని వేడి నీటితో శుభ్రము చేయవలెను.

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

10 మాత్రలలో కూడిన 10 పట్టీల బాక్స్

300 మాత్రలో కూడిన బాక్స్

**ఐయోబిన్**

తరచూ వచ్చు జలుబు, అలర్జి వల్ల వచ్చు తుమ్ములనుంచి విముక్తి కలిగించు ఔషధము

**వివరణ**

రోగనిరోధక శక్తిని పెంచి తరచూ వచ్చు జలుబును సమర్థవంతంగా ఎదుర్కొను విధంగా శరీరాన్ని తీర్చి దిద్దు ఓషధుల మిశ్రమము. ఇది టాన్సిల్స్ కూడా నిరోధించుటతో పాటు చర్మ వ్యాధులు, అలర్జీ వలన కలుగు దురదను కూడా నివారించను.

**మిశ్రమము:**

| | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్ళలో |
|---|---|---|
| సరస్వతీ ఆకు | (Hydrocotyle asiatica) | 44 మి.గ్రా |
| కిరాతతిక్త(చిరాట) | (Swertia chirata) | 44 మి.గ్రా |
| సుగంధిపాల | (Hemedesmus indicus) | 155 మి.గ్రా |
| గంధకము | | 8 మి.గ్రా |
| గోరింట | (Lawsonia alba) | 11 మి.గ్రా |
| వేప | (Melia azadirachata) | 22 మి.గ్రా |
| జిల్లేడు | (Calotropis gigantea) | 62 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**గోరింట** ఇది రక్తస్రావమును అరికట్టును. పుళ్లుగా మారిన దీర్ఘకాలిక మొండి చర్మవ్యాధులకు మంచి ఓషధి **తెల్ల జిల్లేడు** నొప్పులను తగ్గించుటలోను, దగ్గు నివారణలోను ఉపయోగపడును బలవర్ధక ఔషదముగా కూడా పని చేయును. **వేప** శరీరములోని చెడు పదార్థములను బైటికి నెట్టివేయు గుణము కలిగిన ఓషధి. క్రిమి నాశిని మరియు గాయాలు, పుళ్లు మాన్పు గుణము కలిగిన ఓషది. **గంధకము** చర్మవ్యాధుల నివారణలో గుర్తుంచుకోదగిన మందు. ఇది శ్వాస నాళాలనుండి కఫమును కూడా హరించు స్వభావము కలిగియున్నది. **సరస్వతి ఆకు** మంచి టానిక్ అంతేగాక చర్మవ్యాధులు, పుళ్లు నివారించుటలో అత్యద్భుత గుణము కలిగిన ఓషది. **సుగంధిపాల** రక్తాన్ని శుద్ధి చేయు మంచి టానిక్. ఆది యాంటిఆక్సిడెంట్‌గాను, పుళ్లు, చర్మ వ్యాధులు నివారించుటలోను శక్తివంతముగా పని చేయును.

**ఉపయోగములు:**

విడవకుండా వచ్చే జలుబు, తుమ్ములకు ఈ మిశ్రమము చక్కటి ఔషధము. టాన్సిల్‌ను కూడా ఈ మందు నివారించును. ఏదైనా వ్యాధి తరువాత బలహీన పడి కోలుకుంటున్న రోగికి ఇది చక్కటి టానిక్‌గా పనిచేసి బలము చేకూర్చును. **ఐయోబిన్ ను ఆల్బోసాంగ్** తో కలిపి వాడిన ఇంకా మంచి ఫలితాలను పొందవచ్చును.

**మోతాదు**

**పెద్దవారికి:** 1 మాత్ర చొప్పున - రోజుకు 3 సార్లు - 4 వారాలు వాడవలెను

**పిల్లలకు 1/2 మాత్ర** రోజుకు 3 సార్లు

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

10 మాత్రలలో కూడిన 10 పట్టీల బాక్స్

300 టాబ్లెట్స్ సీసా

**కోఫ్లిన్ సిరప్**

దగ్గును నివారించి కఫాన్ని తొలిగించును.

**వివరణ**

ఇందులో అతి శక్తివంతమైన కఫనివారక మందులు సమ్మిళితమై ఉన్నవి, ఇది దగ్గుతో పాటుగా ఉబ్బసము, బ్రాంకైటిస్ లో కూడా పనిచేయును.

**మిశ్రమము:**

| | | ప్రతి 5 ఎంఎల్ సిరప్‌లో |
|---|---|---|
| అడ్డసరము | (Adhatoda vasica) | 135 ఎం.జి |
| నానపాల | (Euphorbia pilulifera) | 30 ఎం.జి |
| సోమలత | (Ephedra gerardiana) | 90 ఎం.జి |
| అతిమధురం | (Glycryrrhiza glabara) | 210 ఎం.జి |
| సెనెగా | (Polygala chinensis) | 30 ఎం.జి |
| అడవిపుగాకు | (Lobelia nicorianaefolia) | 15 ఎం.జి |

**ఔషధ గుణాలు**

**అడ్డసరము** కఫ హరణి. ఇది తెమడ (కళ్ల, శ్లేష్మము)ను పలుచబడునట్లు చేసి సులభముగా బైటికి వచ్చునట్లు చేయును. **నానబాలు** శ్వాసనాళములను విశాలమగునట్లు చేసి తెరలు తెరలుగా వచ్చు దగ్గును నివారించును. **అతిమధురం** దగ్గును, దగ్గువల్ల వచ్చు బాధలను ఉపశమింపజేయును. **సెనెగ** శక్తివంతమైన దగ్గు నివారిణి. **అడవిపుగాకు** దగ్గును నివారించి శ్వాస నాళములను శుద్ధి చేయును.

దగ్గును నివారించు అతిశక్తివంతమైన మూలికలను ఈ ఔషధములో సమ్మిళితము చేయడం వల్ల ఇది దగ్గును నివారించుటలో శక్తివంతముగా పని చేయును. **ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు** అందువల్ల ఈ మందును దీర్ఘకాలయు వాడినను ఎలాంటి ప్రమాదము

లేదు. దగ్గు నివారణ కోసం దీనిని కనీసం 2 వారాలు వాడిన మంచి ఫలితాలు పొందవచ్చును.

**ఉపయోగములు:**

పిల్లల్లో అంటువ్యాధుల వలన వచ్చు దగ్గును, రొమ్ము పడిశము, ఛాతిలో నొప్పి, బ్రాంకైటిస్. ఉబ్బసము లో ఈ మందే చక్కగా పని చేయును. పిల్లలకు వచ్చు తీవ్రమైన దీర్ఘకాలిక దగ్గుకు ఇది మంచి మందు.

**మోతాదు**

**ఏడాది లోపు పిల్లలకు** : 1/4 చెంచా చొప్పున రోజుకు 3 సార్లు
**1 నుంచి 5 సం॥ లోపు పిల్లలకు** : 1/2 చెంచా చొప్పున రోజుకు 3 సార్లు
**5 సం॥ పైబడిన పిల్లలకు** : 1 చెంచా చొప్పున రోజుకు 3 సార్లు
**పెద్దవారికి :** 2 చెంచాల చొప్పున రోజుకు 4 సార్లు ( 4 నుంచి 6 గంటల వ్యవధిలో)

**లభ్యత**

100 ఎం.ఎల్ సిరప్ బాటిల్.

**కోఫ్లిన్**

దగ్గును నివారించు మాత్రలు

**వివరణ**

ఇందులో అతి శక్తివంతమైన కఫనివారక మందులు సమ్మిళితమూ ఉన్నవి, ఇది దగ్గుతో పాటుగా ఉబ్బసము, బ్రాంకైటిస్ లో కూడా పనిచేయును.

**మిశ్రమము:**

| | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| అడ్డసరము | (Adhatoda vasica) | 140 మి.గ్రా |
| సోమలత | (Ephedra gerardiana) | 60 మి.గ్రా |
| సెనెగా | (Polygala chinensis) | 20 మి.గ్రా |

| | | |
|---|---|---|
| అడవిపుగాకు | (Lobelia nicorianaefolia) | 10 మి.గ్రా |
| అతిమధురం | (Euphorbia pilulifera) | 20 మి.గ్రా |
| నానబాలు | (Glycryrrhiza glabara) | 20 మి.గ్రా |
| చలవమిరియాలు | (Cubeb officinalis) | 10 మి.గ్రా |
| జాజికాయ | (Myrica nagi) | 12.2మి.గ్రా |
| కరక్కాయ | (Terminalia chebula) | 32.6మి.గ్రా |
| బ్రహ్మదండి | (Argemone mexicana) | 4 మి.గ్రా |
| పిప్పళి | (Piper longum) | 2 మి.గ్రా |
| కర్కాటకశృంగి | (Rhus succedanea) | 40.6మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**అడ్డసరము** కఫ హరణి. ఇది తెమడ (కళ్ల, శ్లేష్మము)ను పలుచబడునట్లు చేసి సులభముగా బైటికి వచ్చునట్లు చేయును. **నానపాలు** శ్వాసనాళములను విశాలమగునట్లు చేసి తెరలు తెరలుగా వచ్చు దగ్గును నివారించును. **అతిమధురం** దగ్గును, దగ్గువల్ల వచ్చు బాధలను ఉపశమింపజేయును. **ఉత్తరేణి** శక్తివంతమైన దగ్గు నివారిణి. **అడవిపుగాకు** దగ్గును నివారించి శ్వాస నాళములను శుద్ధి చేయును. **జాజికాయ** దీర్ఘకాలంగా ఉన్న దగ్గును దమ్ము, బ్రాంకైటిస్, ఊపిరితిత్తుల వ్యాధులను నివారిస్తుంది. **చలవమిరియాలు మరియు ఉత్తరేణి** దగ్గును శ్రీఘ్రంగా నివారిచు గుణాలు కలిగిన మూలికలు. **కరక్కాయ** దగ్గును, ఉబ్బసాన్ని నివారిస్తుంది. **బ్రహ్మదండి** దగ్గునుండి సత్వరం ఉపశమనం కలిగించు మూలిక.**పిప్పళి** జలుబు, దగ్గు, ఉబ్బసాన్ని నివారించును. **కర్కాటకశృంగి :**శ్వాసనాళాలను విస్తరింపజేసి ఉబ్బసమునుంచి ఉపశమనము కలుగుజేయును.

**ఉపయోగములు**

అప్పుడప్పుడు వచ్చే దగ్గును చాలా కాలంనుంచి బాధిస్తున్న దగ్గు నివారణకు మంచి ఔషధం. దగ్గు తీవ్రంగా ఉన్నపుడు తక్షణ ఉపశమనకు, తెరలు తెరలు వచ్చు దగ్గుకు ఈ మందు చక్కటి ఉపశమనము కలిగించును. ఉబ్బసానికి గుర్తుంచుకోదగిన ఔషధము.

**మోతాదు**

**పెద్దవారికి:** 1 - 2 మాత్రలు భోజనానికి ముందు రోజుకు 3 సార్లు
**పిల్లలకు వయసును బట్టి 1/4 - 1/2 మాత్రలు రోజుకు 3 సార్లు**

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

10 మాత్రలలో కూడిన 10 పట్టీల బాక్స్
300 మాత్రల సీసా

## క్రైనోటోమైన్

కాలేయ వ్యాధులు మరియు పచ్చ కామెర్ల వ్యాధులకు ఉపయోగపడు మాత్రలు మరియు సిరప్

**వివరణ**

కాలేయ వ్యాధులపైన పనిచేయు ఆయుర్వేద వన మూలికలతో తయారు చేయబడిన ఔషధము. ముఖ్యంగా పచ్చ కామెర్ల వ్యాధికి గుర్తుంచుకోదగిన ఔషధము.

**మిశ్రమము:**

| | | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|---|
| గుంటగలగర | (Eclipta alba) | 52 మి.గ్రా | 9 మి.గ్రా |
| కటుక రోహిణి | (Picrorhiza kurroa) | 34 మి.గ్రా | 5 మి.గ్రా |
| రేవడ్ చీని | (Rheum webbianum | 23 మి.గ్రా | 5 మి.గ్రా |

| | | | |
|---|---|---|---|
| గంధకము | | 5 మి.గ్రా | -- |
| కరక్కాయ | (Terminalia chebula) | 11 మి.గ్రా | 2.5 మి.గ్రా |
| గలిజేరు | (Boerhaavia diffusa) | 50 మి.గ్రా | 12.5 మి.గ్రా |
| ముంజిష్ఠ | (Rubia cordifolia) | 27 మి.గ్రా | |
| వజ | (Acorus calamus) | 7 మి.గ్రా | |
| ఉసిరి | (Embilica officinalis) | 58 మి.గ్రా | |
| చేదు పుచ్చ | (Citrullus colocynthis) | 9 మి.గ్రా | |
| పాప్ర | (Podophyllum emodi) | 9 మి.గ్రా | |
| లవంగాలు | (Myrtus caryophyllus) | 7 మి.గ్రా | |
| జాజికాయ | (Myristica fragrans | 7 మి.గ్రా | |
| దాల్చిన చెక్క | (Cinnamom zeylanicum) | 11 మి.గ్రా | |
| పసుపు | (Curcuma longa) | 17 మి.గ్రా | |
| శొంఠి | (Zinginer offinale) | 4 మి.గ్రా | |
| వాము | (Ptychotis ajowan) | 6 మి.గ్రా | |
| పిప్పళి | (Piper longum) | 2 మి.గ్రా | |
| జీలకర్ర | (Cuminum cyminum) | 2 మి.గ్రా | |
| సోంపు | (Foeniculum vulgare) | 13 మి.గ్రా | |

**ఔషధ గుణాలు**

**రేవడ్‌చీని** మంచి విరేచనకారి. ఇది అజీర్ణము, అగ్ని మాంద్యమును తొలిగించి ఆకలి పుట్టించును. **గంధకము** ఇది కూడా విరేచనకారి, పైత్యరసాన్ని పెంచును. **కరక్కయ** కాలేయ వాపు తగ్గించుటకు ఉపయోగపడును. **కటుక రోహిణి** విరేచనకారియేగాక ఇతర ఓషధుల గుణమును హెచ్చించును. **గలిజేరు** మూత్రవృద్ధిని కలిగించి జలోదరము మొదలగు వ్యాధులను నివారించును. **గుంటగలగర** కాలేయ సంబంధ జబ్బులను తగ్గించుటలో మంచి ఔషధము. కాలేయ నాళాలను వృద్ధి చేసి అడ్డంకులను తొలిగించును.

ఇది మంచి లివర్ టానిక్ **చేదుపుచ్చ** నులిపురుగులను తొలిగించి మలబద్ధకము నివారించును. కామెర్ల వ్యాధికి మంచి మందు. **పాత్ర** పిత్తాశయములో పైత్యరసాన్ని వృద్ధి చేయును. పైత్యము వల్ల వచ్చు జ్వరాన్ని నివారించును. **మంజిష్ఠ** కామెర్ల వ్యాధికి మంచి మందు. **వజ, ఉసిరి, లవంగం, జాజికాయ, వాము, పిప్పళి, జీలకర్ర, సోంపు, దాల్చిన చెక్క, పసుపు, సొంఠి** జీర్ణ శక్తిని పెంచే ఉత్ప్రేరకాలు.

**ఉపయోగములు:**

ఇది కామెర్ల వ్యాధికి మంచి ఔషధము. ఇది పిత్తాశయముపైన యాంటిసెప్టిక్ లాగా పని చేసి కామెర్లను అతి తక్కువ వ్యవధిలో తగ్గించును.

**మోతాదు**

**పెద్దవారికి:** పూటకు 1 మాత్ర చొప్పున రోజుకు 3 సార్లు

**పిల్లలకు 1/2** మాత్ర చొప్పున రోజుకు 3 సార్లు
సిరప్ 1 - 2 చెంచాలు రోజుకు 2 సార్లు

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

10 మాత్రలలో కూడిన 10 పట్టీల బాక్స్
200 మాత్రల సీసా
100 ఎంఎల్ సిరప్

**లివాక్టిన్ - జి**

రోగనిరోధక ఔషధం

**వివరణ**

ఇది వృద్ధాప్యంలో వచ్చే బలహీనతకు, ఆరోగ్య సమస్యలకు చక్కటి ఔషధము

**మిశ్రమము:**

| | | ప్రతి మందుబిళ్లలో |
|---|---|---|
| అశ్వగంధ సత్వం | (Withania somnifera) | 225 మి.గ్రా |
| మండూక పర్ణి సత్వం | (Cenella ssiatica) | 100 మి.గ్రా |
| సరస్వతి సత్వం | (Bacopa monniera) | 125 మి.గ్రా |
| శుద్ధ శిలాజిత్ | | 60 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**అశ్వగంధ** ప్రాచీన కాలము నుండి బలవర్ధనిగా ఉపయోగిస్తున్న ఔషధ మూలిక. ఇది శరీరంలో ఏర్పడే బలహీనతలను తొలిగించి శారీరక పటుత్వాన్ని పెంచుతుంది. దీర్ఘాయుష్షును పెంచే బలవర్థక ఓషధి. నరాల బలహీనతలను తొలగించి మానసిక ఉల్లాసాన్ని పెంచుతుంది.

**సరస్వతి** : 3000 సంత్సరాలకు పైగా వాడబడుచున్న ఆయుర్వేద మూలిక. ఇది శరీరములోని జీవరసాయన చర్యలను క్రమబద్ధం చేస్తుంది. మెదడును ఉత్తేజపరిచి జ్ఞాపక శక్తిని పెంచుతుంది. వత్తిడి, ఉద్రిక్తతను తగ్గించి నరాల బలహీనతను తొలగిస్తుంది.

**మండూక పర్ణి :** మానసిక ఒత్తిడి తగ్గించి జ్ఞాపక శక్తిని వృద్ధిపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచే గుణకారక మూలిక.

**శుద్ధశిలాజిత్:** శరీర రక్షణా వ్యవస్థను పెంచుతుంది. వయసుతో వచ్చే ఒత్తిళ్లను తగ్గిస్తుంది. లైంగిక బలహీనతలను తొలగించి సామర్థ్యాన్ని పెంచుతుంది.

**మోతాదు**

**పెద్దవారికి:** పూటకు 1 మాత్ర చొప్పున ఉదయం అల్పాహారం తరువాత. రాత్రి భోజనం తరువాత

**ఔషధ గుణాలు**

వృద్ధాప్యములో వచ్చే బలహీనతలను మరయు అలసటలను దూరం చేస్తుంది. వయసు పైబడుతున్నపుడు వచ్చే వ్యాధి లక్షణాలను దూరం చేస్తుంది. జ్ఞాపక శక్తిని పెంచుతుంది. మెదడును ఉత్తేజ పరుస్తుంది. నిద్రలేమిని అరికడుతుంది. అలసట తొలిగిస్తుంది. లైంగిక సామర్థ్యాన్ని పెంచుతుంది.

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు.**

**లభ్యత**

30 మాత్రల సీసా

## మెడికేటెడ్ టూత్ పౌడర్

**వివరణ**

దంత వ్యాధులు, చిగుళ్ల వాపు. దంతాలనుండి రక్తము కారుటను నివారించు ఔషధీయుత మూలికల మిశ్రమము.

| **మిశ్రమము:** | ప్రతి **100** గ్రా. పౌడరులో |
|---|---|
| కరక్కాయ | 12 గ్రా |
| వాయువిడంగాలు | 1.5 గ్రా |
| అడవి ఆముదం చెట్టు | 2.0 గ్రా |

| | |
|---|---|
| వేప | 1.7 గ్రా |
| వాము | 1.0 గ్రా |
| పటిక | 3.4 గ్రా |
| గంధపుర తైలం | 1.0 ఎం.ఎల్ |
| సుద్ద | తగినంత |

**ఔషధ గుణాలు**

**కరాక్కాయ** వస్త్రగాలితము చేసి ఈ పొడి పళ్లకు వాడినపుడు దంతాల నుండి రక్త స్రావమును నివారించును. చిగుళ్ల వాపులు, పుళ్లు మానుపుతుంది. **వాయు విడంగాల పొడి** పంటి నొప్పిని, నోటిలో వచ్చు పుళ్లను నివారించును. **అడవి ఆముదపు చెట్టు** చిగుళ్లను బలిష్టపరుచును. **వేప:** చిగుళ్లను బలిష్ట చేస్తుంది. **వాము** నోటిలో సూక్ష్మ క్రిములను నివారించును. పళ్లు చిగుళ్ల నొప్పులను నివారించును. **పటిక** చిగుళ్లనుంచి రక్తస్రావాన్ని అరికట్టి దంతాలను ధృడపరుచును. నోటిలో పుళ్లను మాన్పును.

**ఉపయోగించు విధానము**

ఈ పళ్లపొడిని వేలితో తీసుకుని చిగ్గుళ్లు, పళ్లు పూర్తిగా తాకునటుల గట్టిగా రుద్ది ఓ 10 నిముషాలు వదిలేయాలి. 10 నిముషాల పాటు ఈ మిశ్రమము పళ్లలోని రక్తనాళాలపైనా పని చేసిన తరువాత నీటితో పుక్కిళించి దంతాలను శుభ్రపరచుకొనవలెను. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఈ పళ్లపొడి క్రమం తప్పకుండా వాడుట వలన పళ్లు, చిగుళ్ల సమస్యలన్ని నివారించబడును. ఒకవేల చిగుళ్లనుండి చీము కారు సమస్యలున్న వారు ఈ పొడి వాడిన పిదప **ఎన్‌ట్రాప్స్**ను చిగుళ్లకు పై పూతగా వాడిన మంచి ఫలితాలను పొందవచ్చును.

**లభ్యత**

50 గ్రా. ప్లాస్టిక్ సీసాలలో లభించును.

**మెడిట్యాబ్**

దగ్గు నివారిణి మాత్రలు

**వివరణ**

అతి ప్రాచీన కాలము నుండి ఆయుర్వేద రుషులచే దగ్గు నివారనకొరకు వాడుతున్న శక్తివంతమైన మూలికల మిశ్రమము. కాపర్ధిక భస్మము దీర్ఘకాల దగ్గును ఊపిరి తిత్తుల్లో బలహీనతు నివారించుటలో అద్భుతముగా పనిచేయును.

**మిశ్రమము:**

| | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| అడవి పుగాకు | (Lobelia nicotianaefolia) | 51 మి.గ్రా |
| నానుబాలు | (Euphorbia pilulifera) | 27 మి.గ్రా |
| కాపర్థిక భస్మం | (Calcined cowries) | 7 మి.గ్రా |
| అడ్డసరం | (Adhatoda vasica) | 63 మి.గ్రా |
| వెల్లుల్లి | (Allium sativum) | 7 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**అడ్డసరం, అడవి పుగాకు, నానబాలు** - ఈ మూలికలు కఫమును పలుచబరిచి అది బైటికి వెళ్లిపోవు విధముగా చేయును.(దగ్గు తీవ్రత ఎక్కువగా ఉన్నపుడు **కోఫ్లిన్** వాడ వచ్చును) **వెల్లుల్లి** మంచి కఫహరిణి, ఇది విష క్రిములను కూడా హరింపజేయును. చెమటను పుట్టించును, మూత్ర వృద్దిగావించును. ఊపిరి తిత్తుల వాపు, శ్వాసకోశాల వాపు, శ్వాసనాలాళు మూతబడుట వంటి సమస్యలను ఇది నివారించును. **కాపర్థిక భస్మము** ఊపిరితిత్తులకు సంబంధించిన దీర్ఘకాలిక వ్యాధులను నివారించును. ముఖ్యంగా క్షయ, ఉబ్బసము, దీర్ఘకాలిక కపరోగములయందు ఈ భస్మము టానిక్‌గా పనిచేయును.

**గమనిక:** దీర్ఘకాల దగ్గు, క్షయ వ్యాధిలో వచ్చు దగ్గు, దీర్ఘకాలిక ఉబ్బస వ్యాధిలో **మెడిట్యాబ్** గుర్తుంచుకొనవలసిన మందు. దగ్గు తీవ్రంగా ఉన్నపుడు ఈ మందుతో పాటు **కోఫ్లిన్** కూడా కలిపి వాడిన మంచి ఫలితముండును. బాధతో కూడిన, తెరలు తెరలుగా వచ్చు దగ్గుకు ఈ మందుతో పాటు **డాన్‌జిన్, డెస్మా**తో మార్చి మార్చి వాడుట మంచిది. అదే సమయంలో **చెసాల్ లేదా రబ్‌బాన్**ను ఛాతిపైన మర్దన చేయవలెను.

**మోతాదు**

**పెద్దవారికి:** 1 - 2 మాత్రలు తేనె లేక పాలతో కలిపి రోజుకు 2 - 3 సార్లు తీసుకొనవలెను.

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

20 టాబ్లెట్స్ సీసా

**మెర్సినా**

మధుమేహ వ్యాధిని నివారించే క్యాప్సూల్స్

**వివరణ**

ఇది ఇన్సులిన్ రహిత మధుమేహ వ్యాధి నివారిణి. (టైప్-2 డయాబిటీస్)లో ఈ మందు చక్కగా పనిచేయును. ప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద మూలికా మిశ్రమముతో ఈ ఔషదము తయారుచేయబడినది. బాగా ముదిరిన మధుమేహ లక్షణాలను కూడా నివారించు గుణము కలిగి యున్నది.

**మిశ్రమము:**

| | | ప్రతి క్యాప్సూల్‌లో |
|---|---|---|
| పొడపత్రి | (Gymnema sylvestre) | 75 మి.గ్రా |
| కాకర | (Momordica charantia) | 81 మి.గ్రా |
| తంగేడు | (Cassia auriculata) | 63 మి.గ్రా |
| నేరేడు | (Syzygium cumini) | 96 మి.గ్రా |
| ఉసిరి | (Phyllanthus emblica) | 48 మి.గ్రా |
| వేప | (Melia azadirachta) | 30 మి.గ్రా |
| మెంతులు | (Trigonella foenum graeceum) | 15 మి.గ్రా |
| దొండ | (Coccinia indica) | 93 మి.గ్రా |
| తిప్పతీగ | (Tinospora cordifolia) | 63 మి.గ్రా |
| జవాఖర్ | | 12 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**పొడపత్రి, కాకర, తంగేడు, ఉసిరి, వేప, తిప్పతీగ** దేనికది విడి విడిగా మధుమేహ వ్యాధినివారణకు ప్రాచీన కాలము నుండి ఉపయోగించబడు తున్నాయి. వీటన్నిటిని కలిపి వాడడంవల్ల ఇది మరింత శక్తిని సంతరించు కుంది. **నేరేడు** ఇది మధుమేహ నివారిణిగా అందరికీ తెలిసిన ఔషధము. శరీరములో పిండి పదార్థములు చక్కెరగా రూపాంతరము చెందుటను క్రమబద్ధీకరించును. దాంతో రక్తములో, మూత్రములో చక్కెర శాతం తగ్గును. అంతేగాక చక్కెర వ్యాధిగ్రస్తుల్లో సాధారణముగా కన్పించే అతి దాహాన్ని కూడా తగ్గించును. **మెంతులు** రక్తంలో చక్కెరను అదుపు చేయు గుణము కలిగిన ఓషధి. ఇన్సులిన్‌తో కలిపి వాడవచ్చును. **దొండను** దేశీయ ఇన్సులిన్‌గా పేర్కొన వచ్చును. చక్కెర శాతాన్ని తగ్గించుటలో దీనికిదే సాటి.

**ఉపయోగములు:**

మధుమేహం ద్వితీయ స్థాయికి చేరినప్పుడు కూడా ఈ మందు అతి శక్తి వంతంగా పనిచేయును.

**మోతాదు**

1 - 2 క్యాప్సుల్స్ రోజుకు 3 సార్లు భోజనానికి అరగంట ముందు.

సాదారణ బరువు కలిగిన (టైప్-2) మధుమేహ రోగులకు ఇన్సులిన్ లేకుండా కాని, ఇన్సులిన్ తో కలిపిగాని ఈ మందును వాడవచ్చును.

**ముఖ్య సూచన** ఇన్సులిన్ లేనిదే తట్టుకోలేని టైప్-1 మధుమేహ రోగులకు ఈ మందు వాడకూడదు. అదేవిధంగా పుళ్లు ఉన్న వారికి, మధుమేహంవల్ల కంటి చూపు మందగించిన వారికి, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఈ మందు వాడకూడదు.

**వైద్యులు సూచించిన మోతాదుల్లో ఈ మందును వాడినప్పుడు ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

5 క్యాప్సూల్స్‌తో కూడిన 10 పట్టీల బాక్స్



**నెవోస్**

నరాల బహీనత, ఆందోళన తగ్గించే మాత్రలు

**వివరణ**

నరాల బలహీనత, మానసిక ఆందోళన, ఇతర నరాలకు సంబంధించిన రుగ్మతను నివారించే ఆయుర్వేద మూలికల మిశ్రమంతో రూపోందించడిన ఔషధం.

| **మిశ్రమము:** | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| ఖురసాని వాము | (Hyoscyamus niger) | 20 మి.గ్రా |
| అశ్వగంధ | (Withania somnifera) | 60 మి.గ్రా |
| అతిమధురం | (Glycyrrhiza glabra) | 45 మి.గ్రా |
| జాజికాయ | (Myristica fragrans) | 0.5 మి.గ్రా |
| చిన్నపల్లేరు | (Tribulus terrestris) | 80 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**ఖురసాని వాము** మత్తుగా, ప్రశాంతత కలిగించును. కడుపు నొప్పి నివారించును, మూత్రాన్ని క్రమబద్ధీకరించును. **చిన్నపల్లేరు:** ఇది బలవర్ధక ఔషధం. మూత్ర కోశ వ్యాధులు నివారించి, వీర్య వృద్ధికి తోడ్పడును. **అతిమధురం** ఇది చలువకారిణి. బలవర్ధక ఔషధము. చీకాకులను తొలిగించును. **జాజికాయ** శరీరానికి బలాన్ని చేకూర్చును

**ఉపయోగములు**

నరాలకు సంబంధించిన అన్ని రకాల వ్యాధులు, బలహీనతలు, ఆందోళన, అతి మూత్రము, కడుపు నొప్పి, కడుపులో తీవ్రమైన శూల, కంపము, శారీరక , మానసిక శ్రమవలన కలుగు నరాల బలహీనత, శక్తి హీనత, విపరీతమైన కామ వాంఛ, అతిగా చెమటలు పట్టుట మొదలైన రుగ్మతలను నివారించుటకు

ఇది మంచి మందు. ఇది మెదడుపైన ఎలాంటి దుష్ప్రభావము చూపదు. ఆలోచనా శక్తిని దెబ్బతీయదు.

**మోతాదు**

**పెద్దవారికి:** 1 లేదా 2 మాత్రల చొప్పున ప్రతి 3 - 4 గంటలకు ఒకసారి తీసుకోవాలి.

**పిల్లలకు 1/4 - 1/2 మాత్ర** 4 గంటలకు ఒకసారి ఇవ్వవలెను

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

100 టాబ్లెట్స్ బాక్స్

## ఒలోసిన్

వెంట్రుకల కుదుళ్లను బలపరిచే తలకు మసాజ్ చేసే నూనె

**వివరణ**

నరములకు బలమునిచ్చే వనమూలికల సారాన్ని వేపనూనెతో మిళితం చేసి తయారు చేయబడిన తైలము.

**మిశ్రమము:**

| | | ప్రతి 100 గ్రా. నూనెలో |
|---|---|---|
| గుంటగలగర | (Eclipta alba) | 0.66 గ్రా |
| వేప | (Melia azadirachta) | 0.66 గ్రా |
| గచ్చకాయ ఆకు | (Caesalpinia bonduc) | 0.66 గ్రా |
| సరస్వతి | (Hydrocotyle asiatica) | 0.66 గ్రా |

| | | |
|---|---|---|
| మెంతులు | (Trigonella foenum graeceum) | **2.20** గ్రా |
| ఉమ్మెత్త ఆకు | (Dhatura metel) | **1.32** గ్రా |
| ఉసిరి | (Emblica officinalis) | **3.33** గ్రా |
| సాధారణ నూనె | | తగినంత |

**ఔషధ గుణాలు**

శక్తివంతమైన ప్రాచీన భారతీయ వనమూలికల రసముతో మేళవించి తయారు చేయబడినది. ఇది నరములకు, కండరములకు హాయినిచ్చు గుణము కలిగి యున్నది. చర్మ వ్యాధులను కూడా నివారించును. నరాల ఆందోళన తగ్గించి ప్రశాంతత కలిగించే గుణము కలిగి యున్నది.

**ఉసిరి** కేశములను బలపరిచి, వెంట్రుకలు సమృద్ధిగా పెరుగునట్లు చేయును. **సరస్వతి** చర్మపు పగుళ్లు, దురద, పుండ్లు, మాన్పులను వేగవంతము చేయును. **గుంటగలగర** ఇందులో రంగు నూనెలో కరిగి వెంట్రుకలను నల్లబరుచును. బట్టతలను నివారించును. చర్మ వ్యాధులను అరికట్టును. **వేప** తలలోని పేలను నిర్మూలించి పగుళ్ల బారినుండి కాపాడును. **మెంతులు** వెంట్రుకలను మృదువుగా ఉంచుతుంది. కేశవృద్ధి కలిగించును. మెదడుకు చల్లదనము కలిగించును. చుండ్రు, జుట్టు రాలుట నివారించును. **ఉమ్మెత్త** పేలను నివారించును. చర్మము పగులకుండా కాపాడును. **గచ్చకాయ** తైలము పక్షవాతము మరియు నరాల బలహీనతను నివారించును.

**ఉపయోగించు విధానము**

ఈనూనె తలకు రాయుట వల్ల మెదడుకు చల్లదనము కలిగి చక్కటి నిద్ర, ప్రశాంతత కలుగును. తలలొప్పి నివారించును. (రాత్రి పడుకునేందుకు ఒక గంట ముందు ఈ నూనె తలకు పట్టించి చేతి వేళ్లతో చక్కగా మర్ధన

చేయవలెను) దీని వల్ల వెంట్రుకలు రాలుట తగ్గడమేగాక వెంట్రుకలు వృద్ధి చెందును.

ఇక స్నానానికి ఒక గంట ముందు ఒక వంతు ఒలోసిన్ ను 5 వంతుల నువ్వుల నూనెతో కలిపి శరీరానికి మర్దన చేసిన కండరాల నొప్పులు, నరాల నొప్పులు ఉపశమించి ప్రశాంతత చేకూరును. పక్షవాతమున్న వారికి పడిపోయిన శరీర భాగాలకు ఈ నూనెతో మర్దన చేసిన సత్వర నివారణకు మార్గము సుగమమగును. చెవిలో వినికిడి సమస్య వున్న వారు తలకు మర్దన చేయడంతో పాటు రోజుకు ఒక సారి 2 చుక్కలు ఈ మందును చెవిలో వేసిన మంచి ఫలితము పొందవచ్చునున.

**లభ్యత**

50 ఎంఎల్ సీసా, 100 ఎంఎల్ సీసాలలో లభించును

**రాస్‌జెంట్**

కంట్లో చుక్కల మందు

**వివరణ**

కంటి కలక, వాపు, మంట తగ్గించును

**మిశ్రమము:**

| | |
|---|---|
| రసకర్పూరం | 1.1 గ్రా |
| పటిక | 1.1 గ్రా |
| ఉప్పు | 3.4 గ్రా |

**ఔషధ గుణాలు**

కళ్ల కలక, కళ్లలో మంట, కను రెప్పల వాపుకు ఈ మందు వాడిన సత్వర ఉపశమనము లభించును.

**ఉపయోగించు విధానము**

ఈ మందు పొడరు రూపంలో లభిస్తుంది. 15 - 30 మిగ్రా పొడరును వేడి చేసి చల్లార్చిన (ఒక చెంచా) నీటిలో కలిపి కళ్లలో చుక్కలుగా వేయవలెను. ఒక కంటికి సమస్య ఉన్నా కూడా రెండు కళ్లలోకి మందు వేయాలి. ఈ విధంగా రోజుకు 2 - 3 సార్లు వాడిన సమస్య శీఘ్రముగా ఉపశమించును.

ఈ మందును మొటిమలు, శెగ గడ్డలకు కూడా వాడవచ్చును. పైన చెప్పిన విధముగా నీటిలో కలిపిన పొడిని మొటిమలు, గడ్డలపై రాయవలెను.

**లభ్యత**

10 గ్రా పొడరు సీసాల్లో లభించును



## రెమోరిన్

కీళ్ల నొప్పుల క్యాప్సూల్స్

**వివరణ**

కీళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులు, ఎముకల నొప్పులు తగ్గించు మూలికల మిశ్రమము.

**మిశ్రమము:**

| | | |
|---|---|---|
| గుగ్గులు | (Balsamodendron mukul) | 100 మి.గ్రా |
| ఉసిరి | (Phyllanthus emblica | 3.7 మి.గ్రా |
| సాధారణ ఉప్పు | (Sodium chloridum | 3.7 మి.గ్రా |
| సైంధవ లవణము | (Potassii nitras) | 3.7 మి.గ్రా |
| కరాక్కాయ | (Terminalia chebula) | 3.7 మి.గ్రా |
| తానాకాయ | (Terminalia belerica) | 3.7 మి.గ్రా |
| శొంఠి | (Zingiber officinale) | 3.7 మి.గ్రా |
| నల్ల మిరియాలు | (Piper nigrum) | 3.7 మి.గ్రా |
| పిప్పళి | (Piper longum) | 3.7 మి.గ్రా |
| గజపిప్పలి | (Scindapsus officinalis) | 3.7 మి.గ్రా |
| వాయువిడంగాలు | (Embelia ribes) | 3.7 మి.గ్రా |
| జీలకర్ర | (Cuminum cyminum) | 3.7 మి.గ్రా |
| నల్లజీలకర్ర | (Carum nigrum) | 3.7 మి.గ్రా |
| తోక మిరియాలు | (Piper cubeba) | 3.7 మి.గ్రా |
| దుంపరాష్ట్రం | (Alpinia galanga) | 3.7 మి.గ్రా |
| వావిలాకు | (Vitex negundo) | 3.7 మి.గ్రా |
| దనియాలు | (Coriandrum sativum) | 3.7 మి.గ్రా |

| | | |
|---|---|---|
| తాలిస్ పత్రి | (Abies webbiana | 3.7 మి.గ్రా |
| కటుక రోహిణి | (Picrorhiza kurroa) | 3.7 మి.గ్రా |
| తుంగముస్త | (Cyperus rotundus) | 3.7 మి.గ్రా |
| చిన్న యాలుకలు | (Elettaria cardamomum) | 3.7 మి.గ్రా |
| పల్లేరు | (Tribulus terrestris) | 3.7 మి.గ్రా |
| పొత్తిలి ఉప్పు | (Potassii carbonas) | 3.7 మి.గ్రా |
| వజ | (Acorus calamus) | 3.7 మి.గ్రా |
| తెడ్ల పాల | (Wrightia tinctoria) | 3.7 మి.గ్రా |
| వాము | (Ptychotis ajowan) | 3.7 మి.గ్రా |
| అతివి | (Aconitum heterophyllum) | 3.7 మి.గ్రా |
| సదాముకు | (Ruta graveolens) | 3.7 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

కీళ్లవాపు , కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు తగ్గించును. వయసు పెరుగుదలతో వచ్చు కొవ్వు తరుగుదలను ఆలశ్య పరుచును. రిమోరిన్ లో గుగ్గులు మూలిక కొవ్వును, కొలెస్ట్రాల్ పెరుగుదలను కూడా తగ్గించును.

**ఉపయోగములు:**

కీళ్లవాతము, కీళ్ల నొప్పులు, కీళ్ల అరుగుదల, కీళ్ల వాపు, వెన్ను పూస అరుగుదల, వెన్ను నొప్పి, భుజాల కీళ్లు అరుగుదల వంటి అన్ని రకాల ఎముకలకు సంబంధించి సమస్యలను నివారించును. దీని మరో లాభం..ఊబకాయులకు సీరం కొలెస్ట్రాల్ కూడా తగ్గించే గుణం కలిగి ఉంది.

**మోతాదు**

ప్రారంభంలో పూటకు 2 క్యాప్సుల్స్ వంతును రోజుకు 3 సార్లు 15 రోజుల పాటు వాడవలెను. ఆతర్వాత పూటకు 1 కాప్సూల్ చొప్పున రోజుకు 3 సార్లు

కనీసం 3 నెలల పాటు వాడవలెను. బలహీనంగా లేదా సన్నగా ఉన్న వారిలో ఈ మందు త్వరగా ప్రభావం చూపును. ఈ మందుతో పాటు రోజు విటమిన్-సి లేదా నిమ్మజాతి పళ్లరసాలు వాడుట వల్ల మరింత ఉపయోగకరంగా ఉండును

**దుష్ప్రభావములు**

గర్భిణీ స్త్రీలు, బాలింతలు, విరేచనాలతో బాధపడువారు ఈ మాత్రలు వాడ కూడదు.

**లభ్యత**

10 మాత్రలలో కూడిన 3 పట్టీల బాక్స్

## రెమోరిన్ ఆయిల్

కీళ్ల నొప్పులకు మర్దన తైలము

**వివరణ**

కీళ్ల నొప్పులు, ఒళ్లు నొప్పులు, ఎముకల నొప్పులు తగ్గించు మూలికల నుండి తీసిన తైల మిశ్రమము

**మిశ్రమము:**

| | | ప్రతి 100 గ్రా. నూనె లో |
|---|---|---|
| గుగ్గులు | (Balsamodendron mukul) | 5 గ్రా |
| అశ్వగంధ | (Withania somnifera) | 5 గ్రా |
| వావిలాకు | (Vitex negundo) | 5 గ్రా |
| దుంపరాష్ట్ర | (Alpinia galanga) | 5 గ్రా |
| పసుపు | (Curcuma longa) | 2.5 గ్రా |

| | | |
|---|---|---|
| ములగ | (Moringa oleifera) | 5 గ్రా |
| దొండ | (Datura alba) | 3 గ్రా |
| శొంఠి | (Zingiber officinale) | 3 గ్రా |
| ఆముదం | (Ricinus communis) | 4 గ్రా |
| జిల్లేడు | (Calotropis gigantea) | 3 గ్రా |
| కర్పూరం | (Camphora officinarum) | 5 గ్రా |
| పుదీన అరకు | (Mentha arvensis) | 5 గ్రా |
| గంధపూర తైలం | (Winter green oil) | 6 గ్రా |
| గంధబేరోజ తైలం | (Pinus palustris) | 4 గ్రా |
| సాధారణ నూనె | | తగినంత |

**ఔషధ గుణాలు**

**గుగ్గులు** శరీరంలో అన్ని భాగాలలోకి చొచ్చుకు పోయి తన ప్రభావం చూపుతుంది. కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, మరియు ఎముకల నొప్పులను ఇది నివారిస్తుంది. **అశ్వగంధ** కీళ్ల వాపులను, వాతపు నొప్పులను నివారించును. తీవ్రమైన శూల నొప్పులకు ఇది మంచి ఓషధి **వావిలాకు** తీవ్ర వాతపు నొప్పుల వలన కలుగు వాపులను ఇది తగ్గించును. **దుంపరాష్ట్రం** వాత నొప్పులకు మరియు దానికి సంబంధించిన వ్యాధులనునివారిస్తుంది. **పసుపు** ఇది నొప్పులను, వాతమును తగ్గించును. **ములగ ఆకు** కీళ్ల నొప్పులు మరియు వాతపు నొప్పులకు మంచి మందు. **దొండ** కీళ్ల వాపులను తగ్గించి వాతపు నొప్పుల నుండి ఉపశమనము కలిగించును. తుంటి నొప్పిని, నరాల నొప్పులను నివారించును. **ఆముదం** కీళ్ల నొప్పులకు, వెన్ను నొప్పికి ఉపశమనము కలిగించును. **జిల్లేడు** కీళ్ల వాపుల వల్ల వచ్చు నొప్పులను నివారించును **శొంఠి, కర్పూరం, పుదీనా అరకు, గంధబిరోజ, గంధపుర**

నొప్పుల నివారణను వేగిర పరిచి సత్వర ఉపశమమునకు తోడ్పడుతాయి.
**రిమోరిన్** తైలము యొక్క మూల మిశ్రమము శరీర కణాల్లోకి పూర్తిగా చొచ్చుకు పోయి సత్వర ఉపశమనము కలిగించు విధముగా తయారు చేయబడినది

**ఉపయోగములు:**

చేతి వేళ్ల కీళ్ల నొప్పులు, కీళ్ల వాతము, కీళ్లు గట్టిపడుట, కాలి నరం వాపు వంటి కండరాలు, నరాలు మరియు ఎముకలకు సంబంధించిన అన్ని సమస్యలను నివారించును.

**ఉపయోగించు విధానము:**

నొప్పులున్న ప్రదేశముపైన మృదువుగా రాయవలెను. ఆతరువాత వేడి నీటితో కాపడం పట్టవలెను. దీనిని గట్టిగా మర్దన చేయకూడదు.

**-ఈ నూనెతో పాటుగా రిమోరిన్ క్యాప్సూల్స్ కూడా వాడుట వలన మరింత త్వరిత గతిన ఉపశమనము పొంద వచ్చును.**

**లభ్యత**

50 ఎంఎల్ మరియు 100 ఎంఎల్ సీసా

**రిపాంటో**

గజ్జి, కాలినపుండ్లు, బొబ్బలు, వ్రణములకు పైపూతగా వాడబడు మందు

**వివరణ**

కాలినపుండ్లు,, బొబ్బలు, ఎక్జిమా, పుండ్లు మొదలగు వాటి బాధలను ఉపశమనము కలిగించే ఆయింట్‌మెంట్

**మిశ్రమము:**

| | | |
|---|---|---|
| ఓలియం లిని | Oleum Lini | 33.6 గ్రా |
| ఓలియం సిసామి | Oleum Sesami | 8.8 గ్రా |
| తేనె మైనం | Beeswax base | తగినంత |

**ఔషధ గుణాలు**

**కాలినగాయములు, బొబ్బలు:** ఈ మందును కాలినగాయములు, బొబ్బలపైన బాగుగా రాయవలను. దీనివలన గాయాల బాధ, మంట, పోటు తగ్గును. గాయాలు పూర్తిగా నయం అయేంత వరకు ఉదయం సాయంత్రం ఈ మందు రాయవలెను. అవసరమైతే గాయంపై కట్టు కట్టాలి.

**పుండ్లు, దురద బొబ్బలు, గజ్జి** ఉన్నపుడు నొప్పిగల భాగాన్ని వేడి నీటితో శుభ్ర పరిచి అది ఆరిన తరువాత మెత్తటి గుడ్డతో మందు రాయవలెను. చర్మము పగుళ్లు, బిరుసు చర్మము ఉన్నపుడు ఆ ప్రదేశములో ఈ మందు రాయడం వల్ల ఆది నున్నబడును.

**ఓలియం లిని మరియు ఓలియం సిసిమా** నొప్పులు, గాయాలు, పగిలిన చర్మము పొట్టు రాలుట మొదలగు వాటినుంచి ఉపశమనము కలిగించును. ఇది చర్మాన్ని నునుపుగా ఉంచును. వాపును. పుండును మాన్పును.

**మొలల వ్యాధి** ఉన్నపుడు మలవిసర్జనకు ముందు, తరువాత ఈ మందును మొలలకు రాయడం వల్ల ఉపశమనము లభించును. మొలల వ్యాధికి మలబ్ధకము మొలల బాధను అధికము చేయును అందువల్ల **స్పోలాక్స్** కూడా వాడిన మలబద్దకము తగ్గి మొలలు తొందరగా నయమగును.

**లభ్యత**

15 గ్రాముల ట్యూబులలో

**రబ్జాన్**

జలుబు మరియు తలనొప్పికి రాయు మందు

**వివరణ**

అందరికీ తెలిసిన మూలికలతో తయారు చేయబడిన జలుబుకు రాసుకునే మందు.

**మిశ్రమము:**

| | | ప్రతి 100 గ్రా. మందులో |
|---|---|---|
| పుదిన అరకు | (Mentha arvensis) | 5 గ్రా |
| కర్పూరము | (Camphora officinarum) | 10 గ్రా |
| నీలగిరి తైలం | (Eucalyptus globulus) | 2.5 గ్రా |
| గంధబేరోజ్ తైలం | (Pinus palustris) | 2.5 గ్రా |
| గంధపుర తైలం | (Methyl salicylas) | 5 గ్రా |
| ప్యారఫిన్ మైనం | | తగినంత |

**ఔషధ గుణాలు**

ప్యారాఫిన్ మూలపదార్థంగా తయారు చేయడం వల్ల దీని ప్రభావం చాలా సమయం వరకు పనిచేసేలా చేయును. **గంధపుర తైలం** చర్మం లోపలికి సులభంగా చొచ్చుకు పోయి వెంటనే ఉపశమనము కలిగించును. ఇది నడుము నొప్పి, కీళ్ల నొప్పులు తగ్గించుటకు ఉపయోగపడును.

**పుదీన అరకు** చర్మానికి రాసిన వెంటనే రక్తనాళాలు సడలించబడి శరీరానికి చల్లదనము చేకూర్చును. బాధ నివారణయగును. తలనొప్పి, కీళ్ల నొప్పులు, నరాలకు సంబంధించిన నొప్పులను తగ్గించుటకు ఉపయోగపడును.

**కర్పూరము** చర్మము ఎర్రబారుట, పాత నరాల నొప్పి మొదలైన వాటిని తగ్గించును. **యూకలిప్టస్ తైలము** శ్వాసకోశలములో కలగు క్రిమిదోషమును హరించును. దీనిని వేడి నీటితో ఆవిరి రూపములో పీల్చినా లేదా పైన రాసినా మందు బాగుగా పని చేయును. యూకలిప్టస్ తైలములాగే **గంధబేరోజ్ తైలం** కూడా నొప్పిని తగ్గించును. చాలా కాలము నుండి ఉన్న వాపు, నొప్పి, నరాల నొప్పి, కీళ్ల నొప్పి తగ్గించును. ఊపిరితిత్తుల వాపు మరియు ఊపిరి తిత్తుల్లో నెమ్ము చేరినపుడు ఇది ఉపయోగపడును. ఈ రెండు తైలములు కేవలం పీల్చినంతనే ముక్కు కారుట, ఊపిరితిత్తుల్లో అడ్డంకులు తొలుగును.

**ఉపయోగములు**

తలనొప్పి, జలుబు, దగ్గు, ఊపిరితిత్తుల వాపు, నొప్పి ఉన్న, ఛాతీకి సంబంధించిన జలుబులో వేడినీటిలో వేసి ఆవిరి పిల్చవచ్చును. బాధ ఉన్న చోట రబ్జాన్ ను నెమ్మదిగా రాయవలెను.

**లభ్యత**

15 గ్రాముల ట్యూబులో

**సాల్ ఫాస్**

జీర్ణ శక్తిని మరియు ఆకలిని పెంచే మాత్రలు

**వివరణ**

జీర్ణ శక్తిని మరియు ఆకలిని పెంచే శక్తివంతమైన ఆయుర్వేద వన మూలికల మిశ్రమము.

| **మిశ్రమము:** | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| రేవడ్ చీని | (Rheum webbianum) | 33 మి.గ్రా |
| చిత్రమూలం | (Plumbago zeylanicum) | 33 మి.గ్రా |
| కరక్కాయ | (Terminalia chebula) | 23 మి.గ్రా |
| శొంఠి | (Zingiber officinales) | 8 మి.గ్రా |
| జీలకర్ర | (Cunimum cyminum) | 4 మి.గ్రా |
| తాలిస్‌పత్రి | (Abies webbiana) | 13 మి.గ్రా |
| బొప్పాయి | (Carca papaya) | 12 మి.గ్రా |
| ఉసిరి | (Emblica ofinlis) | 10 మి.గ్రా |
| కటుక రోహిణి | (Picrorhiza kurro) | 8 మి.గ్రా |
| సోంపు | (Foeniculum vulgare) | 28 మి.గ్రా |
| పెద్ద యాలక్కాయ | (Amomum subultim) | 3 మి.గ్రా |
| కిరాతతిక్త | (Swertia chirata) | 8 మి.గ్రా |
| దనియాలు | (Coriandrum sativum) | 3 మి.గ్రా |
| గుంటగలగర | (Eclipta alba) | 32 మి.గ్రా |
| పసుపు | (Curcuma longa) | 33 మి.గ్రా |
| వాము | (Ptychotis anowan) | 12 మి.గ్రా |
| పిప్పళి | (Piper longum) | 4 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**రేవడ్‌చీని** చిన్న చిన్న మోతాదులో వాడినపుడు అజీర్తిని నివారించి ఆకలి పెంచును. అతిసారంలో ఇది చక్కటి ఔషధం. **కరక్కాయ** అజీర్ణము దూరం

చేసి, ఆకలిని పుట్టించి, విరేచనమును క్రమబద్ధము చేయును. **జీలకర్ర** కడుపుబ్బరమును తొలిగించును. ఆకలిని కలిగించును. **సొంఠి** కడుపుబ్బరము తొలిగించును. నొప్పిని నివారించును. **కిరాతతిక్త** ఉదర సంబంధ బాధలను తగ్గించును. జీర్ణశక్తిని పెంపొందించును. **సోంపు** కడుపు ఉబ్బరాన్ని పోగొట్టును. **ఉసిరి** ప్రేగుల కండరాల్లో చలనము కలిగించి విరేచనం సక్రమంగా అగునట్లు చేయును. **పాడపత్రి** అజీర్ణము దూరం చేయుటయేగాక శరీరానికి బలము నిచ్చును. **బొప్పాయి** జఠర రసం లోపం వలన కలుగు అజీర్తిని నివారించును. **కటుక రోహిణి** జీర్ణశక్తిని పెంచి ఆకలి కలిగించును. **పసుపు** కడుపు ఉబ్బరం తగ్గించుటకు మంచి మూలికా ఔషధం. ఇది కడుపులో క్రిములను నిర్మూలించును. **పెద్ద యాలుకలు, చిత్రమూలం, ధనియాలు, గుంటగలగర, వాముప పిప్పళి** కడుపుబ్బరము తగ్గించి ఆకలి పెంచుటలో అత్యంత గుణకారక ఓషధులు.

**ఉపయోగములు:**

ఆకలి మందగించుట, అజీర్తి, పైత్యం, పులిత్రేన్పులు, కడుపుబ్బరం, విరేచనాలు, మలబద్ధకం మొదలైన లక్షణాలకు ఇది చక్కటి ఔషధం.

**మోతాదు**

**పెద్దలకు** అగ్ని మాంద్యంలో జీర్ణశక్తిని పెంచే టానిక్‌గా రోజూ భోజనానికి ముందు 1-2 మాత్రలు. కడుపులో ఎలాంటి సమస్య ఉన్నా రోజూ భోజనానికి ముందు 1-2 మాత్రలు వేసుకోవాలి.

**పిల్లలకు** 1/2 - 1 మాత్ర. **శిశువులకు** దీని బదులు **బయోసాల్** మంచిది

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

10 మాత్రలలో కూడిన 10 పట్టీల బాక్స్. -- 300 మాత్రల సీసా

## సెన్‌జైన్

నరముల బలహీనతను తొలగించు బలవర్థక మాత్రలు

**వివరణ**

సెన్‌జైన్ లోని ఆయుర్వేద మూలికలు వయాగ్రాలా కామోద్దీపనము కలిగించే ఓషధులు కావు. కానీ ఇవి నరముల బలహీనతను తగ్గించి నపుంసకత్వమును తొలగించుటలో నమ్మదగిన ఔషదము.

**మిశ్రమము:**

| | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| పల్లేరు | (Tribulus terristris) | 115 మి.గ్రా |
| పెన్నేరు గడ్డ | (Withania somnifera) | 44 మి.గ్రా |
| బ్రహ్మదండి | (Argemone mexicana) | 6 మి.గ్రా |
| శొంఠి | (Zingiber officinale) | 9 మి.గ్రా |
| వెల్లుల్లి | (Allium sativum) | 2 మి.గ్రా |
| వజ | (Acorus calamus) | 8 మి.గ్రా |
| జీలకర్ర | (Cuminum cyminum) | 11 మి.గ్రా |
| అతిమధురం | (Glycyrrhiza glabra) | 25 మి.గ్రా |
| జాజికాయ | (Myristica fragrans) | 11 మి.గ్రా |
| సర్పగంధ | (Rauwolfia serpentina) | 3 మి.గ్రా |
| తగర | (Valeriana wallichii) | 3 మి.గ్రా |

**ఉపయోగములు:**

ఈ ఔషధములోని మూలికలు నరాల బలహీన, ఉద్రేకము, మానసిక ఒత్తిడి తగ్గించి సంభోగ శక్తిని కలిగించును. ఆందోళన, చీకాకులను దూరం చేయును. **శొంఠి** కడుపు ఉబ్బరం తొలిగించును. మనసునుఉల్లాసంగా ఉంచును. **పెన్నేరు గడ్డ** కేంద్రీయ నరాలపైన పని చేసి మనసుకు హాయిని చేకూర్చు

గుణము కలిగి యున్నది.**వెల్లుల్లి** క్రిములను నశింపజేయును. నరాలను ఉత్తేజ పరుచును. మూత్ర వృద్ధికి తోడ్పడును. చెమట పుట్టించును. **బ్రహ్మదండి** స్వల్ప మోతాదులో వాడినపుడు కేంద్ర నాడీ మండలాన్ని ప్రేరేపించు శక్తి కలిగి యున్నది. **పల్లేరు** సంభోగ శక్తిని పెపొందింపజేయును. మూత్రములో మంటను తగ్గించును. మూత్రాశయము, మూత్ర నాళములోని బాధలను నివారించును. **వజ** ఆంళన, మానసిక ఉద్రిక్తత తగ్గించును ఇది బలవర్థక ఔషధముగా కూడా పని చేయును. **అతిమధురం** చీకాకు తొలిగించును ఇది శరీరారికి బలవర్థక ఓషధి కూడా. **సర్ప గంధ** మానసిక ఆందోళన తగ్గించి ప్రశాంతత చేకూర్చును. **బాల తగర** నాడీమండలానికి శక్తిని చేకూర్చును. నరాల బలహీనత దూరం చేయును. **జీలకర్ర** కడుపులో సమస్యలను తగ్గించును. నరాలకు బలమునిచ్చు సువాసన ద్రవ్యము.

**ఉపయోగములు:**

నరాల బలహీనత వల్ల ఏర్పడు నపుంసకత్వము, సంభోగ శక్తి లోపాలను నివారించుటలో చక్కటి ఔషధము. మనసును ప్రశాంతంగా ఉంచి సంభోగ శక్తిని తిరిగి వృద్ధి పరుచు గుణము కలిగియున్నది.

**మోతాదు**

నరముల బలహీనతకు భోజనానికి ముందు 1 - 2 మాత్రలు

సంభోగశక్తి వృద్ధి పరుటకు రోజుకు 3 సార్లు 1 - 2 మాత్రలు

## ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు

**లభ్యత**

100 మాత్రల సీసా

## స్ప్యాలాక్స్

విరేచనకారి

**వివరణ**

దీర్ఘకాలంగా మలబద్ధకంతో బాధపడు వారికి ప్రేవుల చలనము క్రమపరిచి విరేచనము కలిగించు ఓషధులతో కూడిన మిశ్రము. ఈమందు వల్ల కడుపులో నొప్పిగాని, వికారముగాని కలిగించదు.

**మిశ్రమము:**

| | | ప్రతి 5గ్రా. గ్రాన్యూల్స్‌లో |
|---|---|---|
| ఇసబ్‌గోల్ పొట్టు | (Isapgula testa) | 2.5 గ్రా |
| ట్రాగాకాంత్ | (Gum Tragacanth) | 0.5 గ్రా |
| సెన్నా | (Ext. Sana) | 0.1 గ్రా |
| సోంపు | (Foeniculum vulgare) | 0.125 గ్రా |
| జీలకర్ర | (Cuminum cyminum) | 0.025 గ్రా |

**ఔషధ గుణాలు**

సెన్నాలోని అతిసార గుణము పెద్దప్రేవులలోనికి ప్రవేశించి వాటి కండరాల్లో చలనము కలిగించును **సోంపు** సుగంధ ద్రవ్యము. ఇది కడుపుబ్బరాన్ని తగ్గించుటలో మంది ఓషధి. ఇసబ్‌గోల్ పొట్టు నీటిలో కలిసినపుడు ఏర్పడు జిగురు ప్రేవులలో జారుడు గుణము కలిగించి క్రిములను, విషపదార్థములను బైటికి నెట్టివేయును. మలవిసర్జన స్వభావసిద్ధంగా జరుగునట్లు చేయును.

**ఉపయోగములు**

ప్రేవుల చలన లోపము వలన కలుగు మలబద్ధకము, ఆహార లోపమువలన, వ్యాయామము లేకపోవుట వలన, మంచం పట్టిన రోగులు, చిన్న పిల్లలలో వచ్చు మలబద్ధకానికి చక్కటి మందు. ఆర్శ మొలలు గలవారికి మలము

పలుచ పరిచి బాధలేకుండా విరేచనమగునట్లు చేయును. కొన్ని కొన్ని సందర్భాలలో బంక విరేచనాల సమయంలో ఇతర మందులతో కలిపి దీనిని వాడవచ్చును.

**మోతాదు**

**పెద్దవారికి** రాత్రి భోజనం తరువాత 1 నుంచి 3 చెంచాల మందు గ్లాసు నీళ్లతో కలపి వాడిన మరుసటి రోజు ఉదయమే విరేచనమగును. ఈ మందును చప్పరించకూడదు. నీటితో పాటు మ్రింగవలెను.

**పిలల్లకు (5సం॥ దాటిన వారికి మాత్రమే)** 1 స్పూను మందు గ్లాసు నీటితో పైన సూచించిన విధంగా వాడవలెను.

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

75 గ్రా॥ ప్లాస్టిక్ డబ్బా

200 గ్రా॥ ప్లాస్టిక్ డబ్బా



## స్పాలాక్స్ - ఇ పౌడర్

దీర్ఘకాలిక మలబద్ధకము నివారించు పొడి మందు

**వివరణ**

దీర్ఘకాలిక మలబద్ధకం, కడుపులో వాయువు చేరుట వలన కడుపు ఉబ్బరము నివారించు చక్కటి ఔషధము. ఇందులో చక్కెర పదార్థములు లేకపోవుట వల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులుకూడా నిరభ్యంతరంగా సేవించ వచ్చును.

**మిశ్రమము:**

| | | ప్రతి 5.6 గ్రా. పౌడరులో |
|---|---|---|
| ఇసబ్‌గోల్ పొట్టు | (Isapgula testa) | 3.71 గ్రా |
| సోంపు | (Foeniculum vulgare) | 0.140 గ్రా |
| జీలకర్ర | (Cuminum cyminum) | 0.028 గ్రా |

**ఔషధ గుణాలు**

**సబ్జవిత్తనాల** పొడి నీటితో కలిసి జిగురుగా ఏర్పడి ప్రేవులలో జారుడు గుణము కలిగించి క్రిములను, విష పదార్థములను బైటికి నెట్టివేయును. మలవిసర్జన స్వభావసిద్ధంగా జరుగునట్లు చేయును. సుగంధ ద్రవ్యాలయిన సోంపు, జీలకర్ర అపాన వాయువును తొలిగించి కడుపు ఉబ్బరం తగ్గించుటకు ఉపయోగపడును.

**ఉపయోగములు**

ప్రేవుల చలన లోపము వలన కలుగు మలబద్దకము, ఆహార లోపమువలన, వ్యాయామము లేకపోవుట వలన, మంచం పట్టిన రోగులు, చిన్న పిల్లలలో వచ్చు మలబద్ధకానికి చక్కటి మందు. ఆర్శ మొలలు గలవారికి మలము పలుచ పరిచి బాధలేకుండా విరేచనమగునుట్లు చేయును. కొన్ని కొన్ని సందర్భాలలో బంక విరేచనాల సమయంలో ఇతర మందులతో కలిపి దీనిని

వాడవచ్చును. గర్భిణీ స్త్రీలు, గుండెజబ్బులున్నవారు, మధుమేహ వ్యాధి గ్రస్తులు దీనిని నిరభ్యంతరముగా వాడవచ్చును. ఇది క్రొవ్వు పరిమాణం తగ్గిస్తుంది. కాబట్టి గుండె జబ్బు వున్న వారు, మధుమేహం ఉన్న వారికి ఇది మంచి ఔషధం.

**మోతాదు**

**పెద్దలకు**: 1 నుండి 3 చెంచాల స్పోలాక్స్-ఇ మందును ముందుగా గ్లాసులో వేసి ఆ తర్వాత నీళ్లు కలిపి వెంటనే సేవించ వలనెను. తదుపరి వెంటనే ఒక గ్లాసు మంచి నీరు త్రాగవలెను.

**లభ్యత**

125 గ్రా. పొడరు ప్లాస్టిక్ డబ్బాల్లో లభించును

**తురైకో**

మూత్రకోశ వ్యాధుల నివారణకు మరియు మూత్రాభివృద్ధికి ఔషధము

**వివరణ**

అతి ప్రాచీన కాలము నుండి వాడబతున్న మూలికలను ఈ ఔషధములో మిశ్రమము చేయడమైన మూత్రకోశ, మూత్రనాళ సంబంధ వ్యాధులలో వాడుదురు.

**మిశ్రమము:**

| | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్ళలో |
|---|---|---|
| ఎర్ర గలిజేరు | (Boerhaavia diffusa) | 120 మి.గ్రా |
| తోకమిరియాలు | (Cubeba officinalis) | 30 మి.గ్రా |
| పల్లేరు | (Tribulus terrestris) | 120 మి.గ్రా |
| నాగకేసరాలు | (Mesua ferrea) | 30 మి.గ్రా |

**ఔషధ గుణాలు**

**తోకమిరియాలు** మూత్ర కోశ వ్యాధులను నివారించుటలో అత్యంత గుణకారియగు మూలిక. మూత్రకోశ వాపు, క్రిములతో కూడిన మూత్రాశయ వ్యాధులను ఇది శక్తివంతంగా నివారించును. మూత్రాశయములోను, మూత్రపిండాలలలోను రాళ్లను ఇది తొలిగించును. **ఎర్రగలిజేరు** ఇది శరీరంలోని నీటిని మూత్రం ద్వారా బైటికి పంపు గుణము కలిగిన మూలిక. గుండెజబ్బుల వల్ల లేదా కిడ్నీ వ్యాధుల వల్ల శరీరంలో నీరు చేరినప్పుడు ఆ నీటిని బయటకు పంపి సాధారణ పరిస్థితి కలిగించుటలో ఈ మూలిక చక్కగా పనిచేయును. **పల్లేరు** మూత్రనాళములో వాపు, మంట, నొప్పిని నివారించును. **నాగకేసరాలు** జీర్ణశక్తిని పెంచి అకలి కలిగించును.

**ఉపయోగములు:**

ఇది సాఫీగా మూత్ర విసర్జన కలుగ జేయును. మూత్రనాళ. మూత్రాశయ దోషములను నివారించును. మూత్రాశయంలో, మూత్రపిండాల్లో రాళ్ల చేరుట, వాటివల్ల వచ్చు నొప్పి, మంటను నివారించును. మూత్రాశయములో క్రిమి దోషములను తొలిగించును.

**మోతాదు**

**పెద్దవారికి:** పూటకు 1 - 2 మాత్రలు చొప్పున రోజుకు 3 సార్లు

ప్రతి రోజు అధిక పరిమాణములో మంచినీరు సేవించుట ఆచరణీయము

**లభ్యత**

10 మాత్రలలో కూడిన 10 పట్టీల బాక్స్

300 మాత్రల సీసా

**విటెస్పాన్**

ఉద్రేకము, ఆందోళన, ఒత్తిడి తొలిగించి ప్రశాంతత చేకూర్చు ఔషధము.

**వివరణ**

అలవాటుగా మారని నిద్ర ఔషధము. నాడీ మండలాన్ని ప్రశాంత పరిచి ఆందోళన, ఉద్రేకమునుండి ఉపశమనము కలుగుజేయును.

**మిశ్రమము:**

| | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| సర్పగంధి | (Rauwolfia serpentina) | 20.0 మి.గ్రా |
| పన్నేరు గడ్డ | (Withania somnifera) | 80.ఏ మి.గ్రా |
| తగర | (Valeriana wallichi) | 80.0 మి.గ్రా |

కురసాని వాము (Hyoscyamus niger) 20.0 మి.గ్రా
కురసాని వాము సత్వం (Hyoscyamus niger)0.5 మి.గ్రా

**ఔషధ గుణాలు**

**పెన్నేరు గడ్డ** కేంద్ర నాడీమండలాన్ని ప్రశాంతపరుచును. అంతేగాక ఇది ఆయుర్వేదంలో ఒక మంచి బలవర్థక ఓషధి. సంభోగ శక్తిని వృద్ధి పరుచును. మూత్ర విసర్జనను క్రమ పరుచును. **సర్పగంధ** అదిక రక్తపోటు తగ్గించును. నరాల ఉద్రిక్తత, మానసిక సమస్యలను నివారించును. **తరగ** నిద్రలేమి నివారించును. సొమ్మ, అపస్మారక వ్యాధులలో మంచి మందు. **కురసాని వాము** నాడీ మండలాన్ని ప్రశాంత పరుచును. నిద్ర కలుగజేయును. ఉదరానికి సంబంధించి సమస్యలను నివారించును.

**ఉపయోగములు:**

నరాల ఉద్రేకము, ఆందోళన, మానసిక ఒత్తిడి, నిద్రలేమి రక్తపోటు, కండరాలు, కీళ్ల నొప్పులు, తలనొప్పి, నరాలకు సంబంధించిన నొప్పులకు ఈ మందును వాడవచ్చును. ఇది పగటి పూట కూడా వాడదగిన మందు.

**మోతాదు**

**పెద్దవారికి:** పూటకు 1 - 2 మాత్రల చొప్పున రోజుకు 3 సార్లు. అవసరాన్ని బట్టి మోతాదు ఎక్కువ, తక్కువ చేసుకొన వచ్చును. ఇతర ఔషదాలతో పాటుగా దీన్ని వాడవచ్చును.

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

10 మాత్రలలో కూడిన 10 పట్టీల బాక్స్

300 టాబ్లెట్స్ సీసా

# హెూమియోపతి

**అగార్-కో**

మూర్ఛలను నివారించి, నిద్రను కలుగుజేయు ఔషధము

**వివరణ**

నిద్రను కలుగ జేయు ఔషధము. మరియు మూర్ఛవ్యాధులను నివారుంచు ఔషధముల మిశ్రమము.

| **మిశ్రమము:** | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| అగారికస్ మదర్ టించర్ | Tr. Agaricus Q | 0.0064 మి.లీ |
| అయెథూజా మదర్ టించర్ | Tr. Aethusa Q | 0.0064 మి.లీ |
| లిలియం మదర్ టించర్ | Tr. Lilium Q | 0.0132 మి.లీ |

**ఔషధ గుణాలు**

**లగారికస్** స్వల్ప మోతాదుల్లో వాడినపుడు మానసిక ఉద్రేకము మరియు మూర్ఛవ్యాధుల్లో అద్బుతముగా పని చేయును. **లిలియం** మర్మావయముల పైన శక్తివంతముగా పనిచేయును. **అయెథూజా** మత్తు కలిగించును, ఉద్రేకమును తగ్గించును. చీకాకు ఆందోళన, తల బరువుగా ఉండుటను నివారించును. **అగార్-కో** ముఖ్యంగా మహిళల్లో అండాశయ సమస్యల వచ్చు హిస్టీరియా పై చక్కగా పనిచేయును. మూర్ఛలకు మూల కారణమైన సమస్యను ఈ మందు వల్ల నయం చేయవచ్చును.

**ఉపయోగములు:**

చిన్న పిల్లల్లో వచ్చే మూర్ఛ వ్యాధికి ఇది చక్కటి ఔషధము అదేవిథంగా మహిళలకు వచ్చే మూర్ఛ వ్యాధి, పురుషుల్లో వచ్చే సొమ్మ వాధికి ఇది గర్తుంచుకొనవలసిన ఔషధము.

మూర్ఛ, సోమ్మ వ్యాధికి ఉదయం పూట **విటెస్పాన్** మరియు రాత్రి పూట **అగార్-కో** వాడిన చక్కటి పలితముల పొందదవచ్చును. తరచూ వచ్చే మూర్ఛ

వ్యాధిలో **విటెస్సాన్ తో** ప్రారంభించి తరువాత **అగార్‌కో** వాడవలెను. ఈ వ్యాధికి దీర్ఘకాల చికిత్స అవసరము. వ్యాధి పూర్తిగా తగ్గినట్లు నిర్ధారణ అగునంత వరకు మందు వాడవలెను.

**మోతాదు**

**పసిపాపలు మరియు చిన్న పిల్లలకు**

1/4 మాత్ర పొడి చేసి పాలు లేదా తేనెతో కలిపి త్రాగించవలెను

**పెద్దపిల్లలకు మరియు పెద్దవారికి**

పూటకు 1/2 మాత్ర రోజుకు 3 సార్లు భోజనానికి అరగంట ముందు ఇవ్వవలెను.

**లభ్యత**

50 మాత్రల సీసా

**అమిగ్లియా**

శూల నొప్పులకు ఔషధము

**వివరణ**

ఉన్నట్లుండి వచ్చు గుండెనొప్పి, గుండె కండరాల రక్త ప్రసరణకు ఆటంకము కలిగినపుడు, గుండె పిండినట్లుగా వచ్చే నొప్పులకు, వేగంగా నడుచునప్పుడు, మెట్లు ఎక్కునపుడు, శ్రమించేటప్పుడు వచ్చే గుండె నొప్పికి ఇది మంచి మందు.

| **మిశ్రమము:** | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| లిలియం మదర్ టించర్ | Tr. Lilium Q | 0.0004 ఎం.ఎల్ |
| గ్లోనోయినమ్ 3x | Glonoinum | 1.6 మి.గ్రా |
| నెట్రం నిట్రోసం 3x | Natrum Nitrosum | 205 మి.గ్రా |

**ఉపయోగములు:**

గుండె చాలా ముఖ్యమైన అవయవము. అందు చేత ఛాతిలో నొప్పి వచ్చినపుడు రోగి భయానికి, టెన్సన్‌కు గురవుతాడు. ఇటువంటి సమయంలో హెూమియో మందులు మంచి ఉపయోగకారిగాను, ప్రాణం కాపాడేవిగాను ఉంటాయి. మా అనుభవంలో లిలియం, గ్లోనోయిన్, నెట్రం నిగ్రోసం మందుల మిశ్రమం అన్ని రకాల గుండె జబ్బుల మీద మంచి ఫలితాలనివ్వడం గమనించాము. ఈ మందుల మిశ్రమంతో కూడిన **అమిగ్లియా** గుండెకు టానిక్ లాగా పనిచేస్తుంది.తలనొప్పి, రక్తపోటు, ఛాతీ నొప్పికి **విటెస్సన్** వాడినా ఫలితం కన్పించనపుడు **అమిగ్లియా** వాడ వలెను. బహిష్టు నొప్పి, ఆస్తమ, కోరింత దగ్గు, చిన్న పిల్లల్లో వచ్చే మూర్ఛ, పార్శ్వపు నొప్పికి ఇది మంచి ఆధారపడ దగిన ఔషధము.

తరచూ వచ్చే మూర్ఛ వల్ల సొమ్మసిల్లు రోగులు ఈ **అమిగ్లియా** మాత్రను పొడి చేసి నాలుక క్రింద ఉంచున్న ఎడల అపస్మార స్థితికి వెళ్లకుండా రక్షణ పొంద వచ్చును.

**మోతాదు**

పూటకు 1/2 మాత్ర రోజుకు 3 సార్లు భోజనానికి 1/2 గంట ముందు ఖాళీ కడుపుతో తీసుకొనవలెను.

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

50 మాత్రల సీసా లభించును

**ఆరాటినమ్**

స్త్రీలకు సంబంధించిన అంతర్గత అవయవాల వాపు, నొప్పులకు మందు

**వివరణ**

స్త్రీలు తరచుగా బాధపడే గర్భాశయము, అండాశయాలకు సంబంధించిన వ్యాధులను నివారించు గుణము కలిగిన హెూమియో ఓషధుల మిశ్రమము.

**మిశ్రమము:**

| | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| ఔరమ్ మురియాటికం 3x | Aurum muriaticum | 24 మి.గ్రా |
| పల్సటిల్లా మదర్ టించర్ | Tr. Pulsatilla Q | 0.008 ఎం.ఎల్ |
| తూజా మదర్ టించర్ | Tr. Thuja Q | 0.0024 ఎం.ఎల్ |

**ఉపయోగములు:**

**ఔరం మూర్** స్త్రీల గర్భకోశానికి సంబంధించిన అన్నిరకాల వ్యాధులను ఇది నివారిస్తుంది. రక్తపోటును కూడా నివారించును.

**పల్సటిల్లా మదర్ టించర్** ముఖ్యంగా ఆవేశపూరితమైన రోగులకు మంచి మందు. ఇది నరాలకు సంబంధించి నొప్పులు, బహిష్టు రాకుండా పోయిన వారిలో బహిష్టు క్రమబద్ధీకరించును.

**తూజా మదర్ టించర్** తెల్లబట్ట, బహిష్టు క్రమం తప్పడం, నెలకు-నెలకు మధ్య దూరం పెరిగుట స్త్రీల జననాంగాల్లో నొప్పి మొదలగు వ్యాధుల్లో ఉపయోగపడును.

**ఉపయోగములు:**

గర్భకోశంలో, అండాశమంలో పుళ్లు, వాపు, నొప్పి, ఋతుశూల, బహిష్టు క్రమం తప్పడం, తెల్లబట్ట, నరాల నొప్పులు, బహిష్టు సమయంలో వచ్చు బలహీనతలు, శరీరం చల్లని చెమటలు పట్టుట వంటి అన్ని రకాల మహిళల ప్రత్యేక సమస్యలకు మంచి ఔషధము.

**మోతాదు**

1 - 2 మాత్రలు రోజుకు 3 సార్లు భోజనానికి 1/2 గంట ముందు

**లభ్యత**

50 టాబ్లెట్స్ డబ్బా

## జహెర్-కొ

తేలుకాటుకు, మహిళలకు ముట్లుడుగు సమయంలో వచ్చు సమస్యలకు మందు

**వివరణ**

45 సంవత్సరాలు దాటిన ప్రతి స్త్రీకి ముట్లుడిగు పరిస్థితి ఏర్పడుతుంది. నెలసరి ఆగిపోతుంది. దానితో పాటు రకరకాల బాధలు కూడా వచ్చు అవకాశం ఉంది. **జెహర్-కో** ఆ సమస్యలన్నింటి నుండి ఉపశమనం కలిగిస్తుంది వాటితో పాటుగా ఎండ తగిలినపుడు కొత్తమందికి వచ్చే తలనొప్పిని కూడా ఇది నివారిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు తేలుకాటు ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది. ఆ తేలుకాటు బాధలనుండి **జహెర్-కొ** ఉపశమనం కలిగిసుంది.

**మిశ్రమము:**

| | | ప్రతి అన్‌కోటెడ్ మందుబిళ్లలో |
|---|---|---|
| లెకాసిస్ 6x | Lachesis | 0.78 మి.గ్రా |
| ట్యూబర్క్యులినమ్ | Tuberculinum | 0.0034 మి.గ్రా |

**మోతాదు**

**పెద్దవారికి** 1 మాత్ర 4 గం॥ ఒకసారి. **పిల్లలకు** 1/4 నుంచి 1/2 మాత్ర

**ఈ మందువల్ల ఎలాంటి దుష్ప్రభావములు (సైడ్ ఎఫెక్ట్స్) లేవు**

**లభ్యత**

30 టాబ్లెట్స్ సీసా

# తృతీయ భాగము

## ఉపోద్ఘాతము

ఈ భాగము వివిధ రోగముల చికిత్సకు సంబంధించినది. ఔషధ రోగనిరోధము (నివారణ) నిమిత్తమై, మరియు చికిత్సకై ఉపయోగించబడును. సరియైన పద్ధతిలో రోగనిర్ధారణ జరిగినచో చికిత్స చాలా సులభము కావచ్చును. వైద్యుడు రోగి వయసు, రోగ తీవ్రత, రోగి బలము లేక శరీర దారుఢ్యము, వ్యాధి దశ, స్త్రీ పురుష భేదము ననుసరించి ఔషధమాత్ర నిర్ణయించవలసి వుండును. అతనికి ఔషధముల పరస్పర ప్రభావము మరియు ఔషధములను సేవించు కాలపరిమితి తెలిసి యుండవలెను. రోగి తనకు చికిత్స జరుగు సమయములో ఏమైనా ఉపద్రవము లేక అస్వస్థత సంభవించిన వెంటనే తెలుపవలయును. వైద్యుడు రోగికి ఈ విషయముపై సూచనలీయవలెను. రోగము తీవ్రదశలో ఉన్నపుడుకాని రోగిని చికిత్సాలయములో చేర్చి తగిన పరీక్షలు చేయించి ఉపచారము చేయించుట వైద్యుని ధర్మము. ఏ రోగికైనను నిర్ణయించబడిన ఔషధములతో సహ రోగి యొక్క జీర్ణ శక్తిని మరియు పోషక గుణమును దృష్టిలో ఉంచుకొని తగిన ఆహారము నీయవలెను. ఇందులో పథ్యము మరియు శరీర తత్వము ననుసరించి చేయబడు చికిత్స విధములు, వివిధ ఔషధముల యొక్క గుణములు సులభముగా అర్థమగునట్లు తెలుపుటకు కృషి చేయబడినది.

## ఆహార పోషణ

ఆల్ఫోసాంగులో కాల్షియం, మెగ్నీషియం మొదలగు ఖనిజ లవణములు చేర్చబడినందువలన అది పుష్టికరమగు ఔషధము. ప్రకృతి సహజమైన ఆహారము లేక సంతులిత ఆహారమునకు చెందిన ముఖ్య పోషక పదార్థములు దీనిలో కలవు. కొన్ని దీనికి అనుబంధముగా పోషక ఆహిరమునకు తగిన ఆహారముగ కూడ గుర్తించవలెను. రోగి శరీర పోషణమునకు అవసరమైనట్టి ఆహారమును జీర్ణశక్తిని అనుసరించి సేవించవలెను.

## ఆహారము

అతిభుక్తి మరియు సోమరితనము నేటి సామాన్య జీవితమున రోగ కారకములు. ప్రతి మానవునికి ఆహారములో క్రమపద్ధతి సాధారణ ఆరోగ్యము కాపాడుటకు ఎక్కువగా తోడ్పడును. రోగికి ఇది మరింత అవసరము. అందుకే ప్రతి వ్యక్తికి మితమైన ఆహారమును గ్రహించుటయు మరియు శారీరక వ్యాయామము చేయుటకు చాలా అవసరము. శారీరక వ్యాయామము రెండు విధములు. (1) శరీర కండరముల బలము పెంచుటకు (2) శ్వాసకోశములు- మరియు గుండెకు బలము చేకూర్చుటకు.

దీనికై సాధారణ వ్యాయాయమునే కాక, వాహ్యాళి (కాలినడక) మరియు ప్రాణాయామ పద్ధతిని అవలంభించుట ముఖ్యము. ఇది అందరికి రోగనిరోధములో తోడ్పడును. కాని పోషక

ఆహారలోపముతో పాటు అధిక వ్యాయామము ఎవరికైనను హానికరమే. అందుకే ఆహార నిర్ణయము (పథ్యము) రోగమునుబట్టి నిర్ణయింపబడును. మధుమేహం స్థూలకాయం (రక్తపు పోటు, పరిణామశూల, అన్నద్రవశూల మొదలగునవి).

శరీరారోగ్యము కాపాడుటకు దురభ్యాసములు లేకుండుట మేలు. వీటి వలన వివిధ నూతన వ్యాధులుత్పత్తియగును. ఇట్టి వారికి ఔషధములు సరిగా పనిచేయవు. అంతేకాక రోగి రానురాను నానా విధములైన ఉపద్రవముల (దురవస్థల) పాలగును. చెడ్డ అలవాట్లలో ముఖ్యముగా గణింపదగినవి ఇవి

**1. పొగత్రాగుట**

పొగాకులో ఉండు నికొటిన్ అను పదార్థము తాత్కాలిక ఉత్తేజమును కలిగించును కావున వ్యక్తులు చుట్ట, బీడి, సిగరెట్టు మొదలగు వానికి అలవాటు పడుదురు. కాని దీనిని ఒక వ్యసనముగా గుర్తింపవలెను. పొగ త్రాగువారికి ఊపిరితిత్తులకు సంబంధించిన వాధ్యులు అనగా దగ్గు, దమ్ము, పుట్టుకురుపు (క్యాన్సరు), క్షయ, గుండె మరియు రక్తనాళములకు సంబంధించిన వ్యాధులు (గుండెపోటు, కాలి వేలు రక్త ప్రసారము సరిగా లేక కుళ్ళిపోవుట) ప్రేగుల పుండువలన కలుగు కడుపు నొప్పి, నేత్ర రోగములు మొదలగు వ్యాధులు సంభవించు ప్రమాదము కలదు.

**2. తమలపాకులో జర్దా (పొగాకు) చేర్చి వాడుట**

దీని వలన కూడ తాత్కాలిక ఉత్తేజము కలిగి వ్యసనముగ మారును. దీని వలన నాలుక కురుపు మరియు చిగుళ్ళు చెడి పుండు లేక కాన్సరు ఏర్పడవచ్చును. పొగాకులో నికోటిన్ అను పదార్థము నాలుక అడుగు భాగమునుండియే సరాసరి (సూటిగ) రక్తములో ప్రవేశించి అనేక విధములైన దుష్ప్రభావములను కలిగించును.

## 3. తేనీరు-కాఫీ

తేనీరులో కెఫీన్, థియోఫిలిన్, థియోబ్రోమిన్ అను పదార్థములు కలవు. కెఫీన్ అను పదార్థము తలనొప్పిని తగ్గించును. అది మెదడులోని అనేక నరములనుత్తేజ పరిచి తాత్కాలికముగ చురుకుదనమును లేక ఉత్సాహము కలిగించును. కాని ఈ ఉత్తేజము కొన్ని గడియల వరకు మాత్రమే ఉండును. తేనీరులోని థియోఫిలిన్, థియోబ్రోమిన్ అను పదార్థముల వలన ఎక్కువ ప్రయోజనము ఏమియు లేదు. అవి గుండెను ఉత్తేజపరిచి మూత్రమునధికము చేయును. ఒక కప్పు తేనీరులో దాదాపు 40 మిల్లీ గ్రాముల కెఫీన్ ఉండును.

## తేనీరు అధికముగా వాడుట

తేనీరులోగల కెఫీన్ శరీరమునకు అంతగా హానికరము కాకపోవచ్చును కాని అదే కెఫీన్ విడిగా ఎక్కువగా వాడుట వలన ఆరోగ్యభంగము కలుగవచ్చును. ఉదా॥ ఏ పి సి అను మాత్రలలోని కెఫీన్ అధికముగా నుపయోగించుట వలన చాల నష్టము కలుగును.

తేనీటిలో టానిన్ అను పదార్థము కలదు. దీని వలన ప్రేగులోని పోషక ద్రవ్యము నశించును. అజీర్ణము కలుగును. ఆకలిని తగ్గించి తలనొప్పిని పుట్టించును. ఇందులో పాలు, పంచదార కలుపుట వలన ఈ దుర్గుణము కొంత వరకు తగ్గును, అందుకే 12 సంవత్సరముల లోపు వయసు గల బాలబాలికలకు ఇది హానికరము అంతేకాక తేనీరు కడుపు నొప్పి, రక్తపు పోటు, అతి విరేచనము కలవారికి ఇవ్వకూడదు.

కాఫీయందు కూడ కెఫీన్ కలదు. దీని ప్రభావము కూడ పైన వివరించిన ప్రకారమే ఉండును. కాఫీలో చమురు ఒక విధమైన సువాసన కలిగియుండి ఆకలిని పుట్టించును. దీనిలో టానిన్ ఉండదు. అయినను కాఫీని అతిగా సేవించుట వలన ఆరోగ్యమునకు హాని కలుగునని గుర్తింపవలెను. తేనీరు మరియు కాఫీలో రుచికై పాలు పంచదార కలుపుదురు. సామాన్యముగా రక్తపు పోటుకల రోగికి దినమునకు ఒకటి, రెండు కప్పుల టీ లేక కాఫీకాని అంతగా హానికరము కాదు.

## స్థూలకాయము (బలుపు)

దృఢకాయము మరియు స్థూలకాయములో భేదము కలదు. స్థూలకాయానికి గల బలుపు అనారోగ్యతను కలిగించును. ప్రతిదినము వీరికి శారీరక పరిశ్రమ, కాలినడక అవసరము. చల్లని నీటిస్నానము, నారింజ బత్తాయి, కమలాఫలముల రసము మిక్కిలి ఉపయోగకరము. నెయ్యి, వెన్న మొదలగు కొవ్వు పదార్థములు గల ఆహారము

హానికరము. వీటి వలన రక్తనాళములు చెడి గుండెపోటు సంభవించవచ్చును.

## అల్కహాల్

అల్కహాల్ నీళ్ళతో పలుచబరిచి మితముగా భోజనమునకు ముందు వాడినచో ఆకలిని పోషకత్వమును పెంచును. వృద్ధాప్యములో నిదురపోవుట ముందు గ్రహించినచో విశ్రాంతి కలుగును. దినిని సేవించిన తర్వాత చల్లని వాతావరణము లో తిరుగుట హానికరము. ఆహారమువలె దీనికి కూడ కెలరీస్ పెంచే శక్తి కలదు. ఆహారములో ప్రొటీను మరియు కొవ్వు పదార్థముల వ్యయమును తగ్గించును. కనుక కొంతవరకు ఆహారమునకు బదులుగ కూడ వాడవచ్చును. సరియైన ఆహారము లేకుండా దీనిని గ్రహించినచో కాలేయము, ప్రేగులు మొదలగు వాటికి హాని కలుగును. నిరంతరము సేవించినచో అలవాటుగా మారును. శారీరక అలసట, మానసిక బాధలను తొలగించుటకు దీనిని సాధారణముగ ప్రజలు వాడు చుందురు. వాడగా వాడగా గుండె, మూత్రపిండములు కాలేయ వ్యాధులు మరియు యితర ఉపద్రవములను కలిగించును.

## మత్తుపదార్థములు, నల్లమందు, కల్లు, సారాయి మొ॥గునవి

కల్లు సారాయిని అతిగా త్రాగుట వలన అనేక వ్యాధలు కలుగును. వీటి వలన సంతృప్తి కలుగుననుట ఒక భ్రమ మాత్రమే కాని రాను రాను గుండెజబ్బు, కాలేయవ్యాధి, రక్తపు పోటు మొదలగు వ్యాధులు కలుగ వచ్చును. ముందు ముందు తన సంసారమునందు

కాని, సంఘము నందుకాని తన బాధ్యతలను సరిగా నిర్వర్తించ జాలడు. కలుగబోవు సంతానముపై కూడా ఇది దుష్ప్రభావమును కలిగించును. నల్లమందు సేవించుట కూడ ఇటువంటి వ్యసనమే.

## జీర్ణశక్తి

సరియైన జీర్ణశక్తి అన్ని అవయవములు సక్రమముగ పని చేయుటకు తోడ్పడును. దీని విషయమై ప్రతివ్యక్తికి శ్రద్ధ అవసరము. పిల్లలలో జీర్ణశక్తి లోపించకుండా దానిని కాపాడుట తల్లిదండ్రులు తమ బాధ్యతగా గుర్తించవలెను. ఆహార దోషములు మరియు వివిధ వ్యసనములు (మద్యపానము, టీ, కాఫీలను అతిగా సేవించుట) అన్నద్రావము లేక పరిణామశూల మొదలగు వ్యాధులను కలుగజేయును. ఆమ్ల, పిత్త అధిక్యత కలిగించి పులిత్రేనుపులు, కడుపులో మంట, శూల, మరి ఇతర విధములైన నొప్పులు కూడ పుట్టించును. **“మ్యాగ్నెన్”** ~~ఈ~~ పరిస్థితిలో చాల తోడ్పడును. దీనిని సాధారణముగ ఉదయం సాయంకాలం భోజనానంతరము నొప్పి వచ్చినపుడు సేవించవలయును. గ్యాస్‌వలన కడుపు ఉబ్బి కలుగు నొప్పిని కూడ తొలగించును.

**“సాల్ఫాస్”** జీర్ణకోశ వ్యాధులకుపయోగకరమైన ఔషధము, గ్యాస్ట్రోమోన్ జీర్ణశక్తి లోపము కలవారికి తగినమందు.

## సమ్యఃకరణము Assimilation

ఒకప్పుడు వ్యక్తి బాగుగ తిని జీర్ణించుకొనినట్లుగా భావించును. కాని దుర్బలుడుగానే ఉండును. అనగా అతడు తినిన

ఆహారము ఒంట బట్టలేదని అర్థము. ఈ విధముగ అగుటకుగల కారణములను పరిశీలించి చికిత్స చేయవలయును. **అల్ఫోసాంగు, గ్యాస్ట్రోమోన్, సాల్ఫాస్** వలన ఆహారపదార్థములు ఒంటబట్టుటకు సహాయపడును.

**ఆహారగ్రాహ్యత:** Sensitization

సాధారణముగ వాడబడు కొన్ని మందులు లేక ఆహార పదార్థములు కొందరికి సరిపడవు. ఇటువంటి సందర్భములలో **గ్యాస్ట్రోమోన్** అను ఔషధము ప్రత్యేకముగ ఉపయోగపడును.

Gradual desensitization Process

ఆహార గ్రాహ్యతలో ఇచ్చు మందులు లేక ఆహార పదార్థములు కొన్ని దినముల వరకు పరిమితముగా ఇచ్చి క్రమముగా రోగికి అలవాటు అగువరకు పెంచి ఈయవచ్చును. ఈ విధముగా అవి రోగికి ఒంటబట్ట వచ్చును.

**బహిష్కరణ:**Elimination

బహిష్కరణమనగా క్రమబద్ధమైన మల విసర్జము. వృద్ధులు, నాజూకుగా నుండువారు (సుకుమారులు), గర్భిణీ స్త్రీలు, పిల్లలకు పాలిచ్చు తల్లులు మొదలగు వారికి మలబద్ధకమున్నచో వారికి జాగ్రత్తగాచికిత్స చేయవలెను. మలవిసర్జనకు ఆహార పానీయము లలో మంచి అలవాట్లు మంచివి. విరేచనములు కలిగించు మందులు అతిగా వాడినచో ప్రేగులకు హాని కలిగించును. అంతేకాక ఆ

తరువాత మలబద్ధకము, పోషకాహారము గ్రహించలేని స్థితి కలుగవచ్చు. **ఆల్బోసాంగు, గ్యాస్ట్రోమోన్, స్పోలాక్స్‌**తో కలిపి ఇచ్చినచో విరేచనములు క్రమముగా జరుగును. ప్రేగులకు, పోషకాహార గ్రాహ్యతకు హాని కలిగించకుండును.

**"స్పోలాక్సు"** అరిసెమొలలతో బాధపడువారికి కూడా ఉపయోగకారి, పిల్లలు, యుక్త వయస్కులు క్రమము తప్పిన అలవాట్ల వలన అజీర్ణబాధలకు, మలబద్ధకమునకు గురి అగుచుందురు. ఇటువంటి మలబద్ధకము కలవారికి **స్పోలాక్సు** సరియైన ఔషధము.

## నరముల వ్యాధులు

అన్ని అవయవముల కార్యములు నరములు పనిచేయు విధానముపై ఆధారపడి ఉన్నవి. శ్వాసకోశము, గుండె, కంటి దృష్టి, చెవి, ప్రేగులు మొదలగువానికి సంబంధించినవి ఇట్టివి. ప్రత్యేక నరముల క్రమము (పద్ధతి) (Autonomic Nervous System) కడుపులోని ప్రేగులు, కన్ను, చెవి మున్నగువానిపై ప్రభావము చూపును. మందుల వలన కాని, క్రిములవలన కాని నరములకు కలిగిన బాధ కేంద్ర నరముల విధానమునే కాక ఇతర నరముల విధానమునకు విపరీతమైన హాని కలిగించును. ఇట్లే ఇతర అంగములకు చెందిన బాధలు కూడ నరముల విధానమును ప్రభావితము చేయును. ఉద్రేకత, మలబద్ధకము లేక ఇతర కారణములు కూడ కేంద్ర నరముల విధానమును అస్తవ్యస్తము చేయును. పోషక ఆహార లోపమును ఆల్బోసాంగు మరియు

సరియైన ఆహారము వలన కుదుర్చ వచ్చును. సాల్ఫస్, స్పోలాక్సు వలన మలబద్ధకమును నివారింపవచ్చును. విటెస్సాన్ వలన ఉ ద్రేకతను తగ్గింపవచ్చును. మానసిక ఉద్రేకము మరియు మలబద్ధకమును ద్రవరూపమైన ఆహారము అనగా పాలు మరియు పండ్ల రసము వలన తగ్గించ వచ్చును మానసిక రోగమును గూర్చి ప్రత్యేక శ్రద్ధ చూపవలెను. ఆల్ఫోసాంగ్‌తో కూడిన విటెస్సాన్ దీనికి సాధారణమైన చికిత్స భోజనముల మధ్య దీనిని చిన్న మోతాదులతో గ్రహింపవలయును. నిద్రపోవుటకు ముందు తీసుకున్నచో ఎక్కువ లాభము కలుగును. సాధారణముగా ఒకటి రెండు చిన్న మోతాదులు, దినమునకొక బిళ్ల ఆల్ఫోసాంగ్‌తో గ్రహించిన చాలును. అధిక మోతాదుల మందు- అనగా దినమునకు రెండు బిళ్లలు తీసుకొనదలచినచో దానిని ద్రవ రూపమైన ఆహారముతో లేక పండ్ల రసముతో తీసుకొనవచ్చును.

## సంధి Delirium

జ్వరము వచ్చినపుడు సాధారణముగా ఇట్టి పరిస్థితి కలుగును. జ్వరకారణమునకు చేయు చికిత్ససంధికి తగిన చికిత్స. వ్యాధి తీవ్రదశలో నున్నచో విటెస్సాన్ వాడవలెను. పిల్లలకు చినియమ్‌కోతో వాడవలెను.

## మూర్ఛలు Convelsions

**విటెస్సాన్**తో చికిత్స చేయవలెను. **అగర్‌కో** ఇటువంటి వ్యాధికి ప్రత్యేకమైన ఔషధము. ఇటువంటి రోగములకు సరియైన నిద్ర అవసరము.

## నిద్రలేక పోవుట Insomnia

అజీర్ణ బాధలు, మానసిక విచారము, ఆందోళన మొదలగు వానితో ఈ అవస్థ కలుగవచ్చును. కొన్ని సందర్భములలో టీ, కాఫీలను అతిగా సేవించుట వలన కాని, పొగ త్రాగుట వలన కాని, నిద్ర రాకపోవచ్చును. దీనితో పాటు ఏ విధములైన నొప్పులున్నను నిద్రకు భంగము కలుగ వచ్చును. రక్తపు పోటు ఉన్నపుడు కూడ రోగికి సరిగా నిద్ర పట్టదు. రక్తపు పోటునకు తగిన చికిత్స చేయవలెను. చికిత్సకు సరియైన పరీక్ష మరియు కారణమును కనుగొనుట చాలా ముఖ్యము. మత్తు మందులు మరియు నిద్ర కలిగించే మందులు అనవసరముగా వాడకూడదు.అవి అలవాటు అయినచో బాధ కలిగించును.

## విటెస్పాన్

నరముల బలహీనత మరియు నిదుర లేనిచో విటెస్పాన్‌తో చికిత్స చేయవలెను. సామాన్యమైన మోతాదు గల మందు, ఆందోళన, విచారము మరియు శ్రమ తగ్గించును. వ్యసనము కాని మందు పడుకునే సమయమున ఇచ్చినచో సుఖమైన నిద్ర పట్టును.

## నరముల నొప్పి - పై పై నొప్పులు

పండ్ల నొప్పి, చెవి నొప్పి, కీళ్ల నొప్పి, తల నొప్పి, కండరాల నొప్పి మొదలగువాటికి డెసిల్ తో చికిత్స చేయవలెను. ఈ నొప్పులతో పాటు నిద్ర లేనిచో దీనిని విటెస్పాన్‌తో కలిపి వాడవచ్చును.

**సూచన: డెసిల్** కడుపు మరియు ప్రేగులకు హాని కలిగించును. కాబట్టి వీటికి సంబంధించిన వ్యాధులలతో డెసిల్ వాడకూడదు.

## నరముల అలసట Neurasthenia

శరీరము మరియు మనసు బాగుగ అలిసిపోయిన స్థితి ఇది. దీర్ఘ వ్యాధులు, మరియు శారీరక శ్రమ, రక్తస్రావము, ఇతర తీవ్రవ్యాధులలో శరీరము మరియు మనసు అలసి అస్వస్థత చెందును. రోగ నిర్ణయము మరియు చికిత్స సరియైన పద్ధతిలో జరగవలెను, ఈ స్థితిలో తరచుగా ఆరోగ్యము క్షీణించవచ్చును. శారీరక మానసిక మైన శ్రమ, ఆందోళన, తలనొప్పి, వివిధములైన నొప్పులు కలుగవచ్చును. రోగి ఆరోగ్యము క్షణించి బలము తగ్గును. జీర్ణ శక్తి క్షీణించును. రోగి చెప్పిన బాధను సరియైన లక్షణములు గుర్తించుట కష్టమగును. ఇటువంటి పరిస్థితిలో వాతావరణము మార్చుట చాలా అవసరము. సామాన్య ఆరోగ్యమును కాపాడుట, సరియైన ఆహారము నొసగుట, టానిక్‌లు వాడుట ముఖ్యము. అ మందులతో శీఘ్రముగ గుణము కనిపించును. దినమునకు రెండుసార్లు పాలతో **ఆల్ఫోసాంగ్** ఈయ వలెను. **గ్యాస్ట్రోమోన్** రెండు బిళ్లలు భోజనానంతరము ఇచ్చినపుడు నిద్రపోవుటకు ముందు రాత్రిపూట **విటెస్సాన్** ఒక బిళ్ల ఇచ్చినపుడు ఈ మందులు ఆల్ఫోసాంగ్‌తో కలిసి హెచ్చు గుణము నిచ్చును. ఆకలి మందగించినచో భోజనమునకు అరగంటకు ముందు **సాల్ఫాస్**

బిళ్ల ఒకటి వాడవచ్చును. మలబద్ధకమున్నచో **స్వోలాక్సు** ఈయవలయును.

## న్యూరాస్థీనియా (Neurasthenia ) వ్యాధి లక్షణములు

శరీరము, మనసు అతిగా అలసిన స్థితి, శారీరక మానసిక అస్వస్థత, తీవ్ర రోగమున, రక్త నాళములు చిట్లుట వలన లేదా దీర్ఘ వ్యాధుల వలన కలుగు విషలక్షణములు. దీనికి మానసికమైన వత్తిడులు కారణము కావచ్చునని ఆధునిక వైద్యుల అభిప్రాయము. రోగి శారీరక లక్షణములు కనిపించవు. తరచూ ఆరోగ్యము క్షీణించి యుండును. అధికమైన శారీరక మానసిక అలసట, బాధ, న్యూనత, తలనొప్పి, కారణము తెలియని నొప్పులు, పోషకాహార లోపము వలన రోగి కృశించి యుండును. జీర్ణక్రియ కూడా వికృతి నొందును.

## హిస్టీరియా

ఇది ఒక మానసిక వ్యాధి, శారీరకముగ జబ్బు ఏమియు ఉండదు. ఏదేని ఉద్రేక భావమును అణచినపుడు ఈ వ్యాధి వచ్చును, మానసికమైన చికిత్సచే ఆందోళన, ఉద్రేకమును తగ్గింపవచ్చును. సాధ్యమైనంత వరకు రోగిని విరామము లేకుండా ఏదైన ఒక పనిలో నిమగ్నమగునట్లు చూడవలెను. వేళకు నిద్ర, ఆహారము, ఆటపాటలు, వినోదము కూడా ఉండవలెను.

## వ్యాధి లక్షణములు

మానసిక వ్యాధి, తీవ్ర మానసిక ఆందోళణ యొక్క వత్తిడి వలన బాధ నొందుట, శారీరక వ్యాధి లేకున్నను శారీరక లక్షణములు కనిపించును.

## వైద్య చికిత్స

భోజనమునకు ముందు, రోజుకు రెండు సార్లు "అగర్ కో" మరియు నిద్రపోవుటకు ముందు 'విటెస్పాన్" ఈయవలెను. సాధారణ ఆరోగ్యమును  కాపాడుటకు "ఆల్ఫోసాంగ్"ను రోజుకు రేండుసార్లు వాడవలెను.

## మూర్ఛ

ఇది ఎన్నియో విధములుగా నుండును. తీవ్రమైనది. .సామాన్య మైనది. ఇది ఏ వయసునందైనను రావచ్చును. సాధారణ ముగా బాల్య దశలో వచ్చును. తీవ్రమైన మూర్ఛ వచ్చినపుడు అసాధారణము లైప ఆకారములు కనిపించును. రోగి వికృతమైన కేక వేసి క్రిందపడి గాయము కలుగవచ్చును. కండరములు బిగుసుకొనును. మొదట ముఖము విర్ణమై పోవును. దమ్ము అధికమగును. కొన్నిక్షణముల తర్వాత కాళ్లు చేతులు శరీరము కొట్టుకొనును. నాలుక పండ్లసందున ఇరుక్కొని కొరుకుడు వడవచ్చును. కనుగుడ్లు తిరిగిపోవును. మలమూత్రము విసర్జన కావచ్చును. క్రమముగా రోగి మూర్ఛనొందును. అంగములు సడలును. రోగి కొంతసేపు నిదుర పోవును ఆ తరువాత స్వయముగా మేలుకొనును. మనసు మాత్రము వికలముగా నుండును. రోగికాని, రోగి వెంట ఉన్న వ్యక్తికాని సహకరించినపుడే మూర్ఛకు తగిన చికిత్స చక్కగా చేయవచ్చును, ఇట్టి రోగులకు ప్రత్యేకముగా నిదుర మరియు మూర్ఛ మందులు అవసరము. అతని ఆహార విహారముల గూర్చి

జాగ్రత్త వహించవలెను. నిదుర వచ్చుటకు దినమునకు మూడుసార్లు విటెస్సాన్, ఆగర్‌కోతో కలిపి భోజనమునకు ముందు వాడవలెను. ఈ చికిత్స రెండు మూడు సంవత్సరముల వరకు కొనసాగవలెను. మూడు సంవ్సరముల తర్వాత దీని మోతాదు తగ్గించుచు మానవలెను. సామాన్య టానిక్కులా ఆల్బోసాంగ్ ను వాడవచ్చును. మూర్ఛకు తోడుగా రక్తపు పోటు, ఎదలో నొప్పి, ఆకారములు కనిపించినను, ధ్వనులు వినిపించినను, ఆమిగ్లియా ఇచ్చినచో మూర్ఛను రానీయదు. ప్రమాదకరమగు ప్రదేశములు, నిప్పు, బావి మొదలగు వాని నుండి రోగిని దూరముగా నుంచవలెను. వ్యాధి వచ్చినపుడు రోగి తనకు తాను కరుచు కొనకుండా నొటిలో చెక్కముక్క పెట్టవలెను.

## వ్యాధి లక్షణములు

బాల్యమున కలుగు వ్యాది. తీవ్ర దశలో రోగి కేక వేయును. మూర్ఛ అకస్మాత్తుగా వచ్చును. రోగి బిగ్గరదగా అరిచి స్ప్రహ తప్పి పడిపోవును. శరీరము కొయ్యవారును. శరీరమునకు దెబ్బలు తగులవచ్చును. కండరములు బిగుసుకొనును. మొదట ఊపిరి సలపక ముఖము వివర్ణమై పోవును. క్రమముగా కాళ్లు చేతులు నేలకు కొట్టుకొనును. ఇతర కండరములకు కూడా కదలిక కలుగును. కనుగుడ్లు తిరుగును. దవడ బిగించి నాలుక కరుచుకొనును. రోగికి తెలియక మలమూత్ర విసర్జన కలుగును. తర్వాత రోగి మూర్ఛనొందును. కొంతసేపటికి అంగములు సడలి గాఢముగా

నిదురించి లేచును, తేరుకున్న తరువాతకాని, మైకము స్థితిలో కాని కొన్ని అసాంఘిక క్రియలు తెలియకనే చేయవచ్చును.

## రక్తమునకు సంబంధించిన వ్యాధులు

## పాండు వ్యాధి Anaemia

ఈ వ్యాధి ఎన్నియో విధములుగా నుండును. పోషకాహార లోపము వలన ప్రత్యక్షముగను, ఇతర వ్యాధుల వలన పరోక్షముగను కలుగ వచ్చును. ఉదా॥ ప్రేగులలోని పురుగులు, క్యాన్సర్ రక్తస్రావము మొదలగు వ్యాది కారణములను పరిశీలించి చికిత్స చేయవలెను.

## వ్యాధి లక్షణములు

చర్మము, పెదవులు, కనురెప్పల లోపలి భాగములో పాండుత్వము, అలసట, అస్థిరత్వము, హృత్కంపము, ఊపిరి సలుపకుండుట, సాధారణముగ అగ్ని మాంద్యము అజీర్ణము ఉండును.

## నొప్పులు, పోట్లు

అనేక విధములగు స్థితులలోనొప్పి ఒక ముఖ్య లక్షణము. ఈ బాధతో రోగి వెంటనే వైద్యుడి దగ్గరకు వచ్చును. వ్యాధి లక్షణములను పరిశీలించి రోగమును గుర్తించినపుడు వైద్యుని చికిత్స సఫలమగును. నొప్పికి త్వరగా చికిత్స చేసి తగ్గించనిచో వ్యాధి పరీక్ష కష్టము కావచ్చును. పెరిటో సైటిస్ అను నొప్పి ఇట్టిది. నొప్పులు సామాన్యమైనవి, మధ్యరకమైనవి తీవ్రమైనవి కావచ్చును. ఇవి

ప్రేగులలోని పుండు, అపెండిసైటిస్ వలన కూడా రావచ్చును. నొప్పికి గల కారాణమును గర్తించి చికిత్స చేయవలెను. వాపు వలన రావచ్చును. ఉదా॥ కీళ్లనొప్పి, కండరముల నొప్పులు.

## కీళ్ల వాపు

ఈ స్థితిలో కీళ్లు వాచి వేడి మరియు నొప్పి కలిగించును. కదలికలో శ్రమ మరియు బాధ కలుగును. ఇటువంటి స్థితిలో పండ్లు, టాన్సిల్స్, ముఖము లేదా ఎముకలలో క్రిమిదోషమును కనిపెట్ట వలెను.

24 గంటలకు ఒక సారి "రిమోరిన్" క్యాప్సూల్స్ వాడుట వలన సత్ఫలితము కలుగును. నొప్పి తగ్గిన తర్వాత డెసిల్‌తో చికిత్స పూర్తిగా కుదిరినంత వరకు కొనసాగించవలెను. ఆ భాగమునకు కట్టుకట్టి కదలిక ఎక్కువగా లేకుండా ఉంచవలయును. నొప్పి సామాన్యమైన స్థితిలో ఉన్నచో **చెసాల్ లేక రబ్జాన్** చికిత్స వలన ఉ పయోగము కలుగును. వాపు తగ్గిన తర్వాత మెల్లగా కదలికను ఆరంభించ వలయును. జీర్ణశక్తి, విరేచనములు సరిగా ఉండునట్లు చూడవలెను. జ్వరము ఉన్నంతవరకు ద్రవ రూపమైన ఆహారము, పాలు, పండ్లు మాత్రమే ఈయవలెను. ఒకవేళ మానసికమైన బాధ ఉన్నచో **విటెస్పాన్** ను బాధ తగ్గించుటకు ఇచ్చి ఇతరములైన మందులతో వాడవచ్చును.

## ఇతర విషయములైన నొప్పులు

తలనొప్పి, చెవినొప్పి. పంటి నొప్పి, ముట్టుశూల, సైనోసైటిస్, శస్త్రచికిత్స తరువాతి నొప్పి, గాయము నొప్పి మొదలగునవి ఇట్టివి. ఈ నొప్పులకు **డెసిల్** చికిత్స వలన లాభము కలుగును. ఇన్‌ఫ్లూయెంజా వలన వచ్చు శరీరపు నొప్పులకు కూడా ఇది మంచి మందు. కాని దీనిని కడుపునొప్పి. గుండె నొప్పి వంటి వ్యాధులకు ఈయకూడదు.

## తలనొప్పి

అనేకరకములైన వ్యాధుల వలన తలనొప్పి కలుగ వచ్చును. స్వల్ప కాలికమగు తీవ్రమైన నొప్పి జ్వరము, జలుబు వ్యాధులలో ఉండును.

రక్తహీనత, మలబద్ధకము, కండ్లు, చెవి, ముక్కు, గొంతు, పండ్లు మొదలగు వ్యాధులు, పార్శ్వపు నొప్పి, ఆందోళన, రక్తపు పోటు, మూత్ర పిండముల వ్యాధులు, నముల దుర్బలత్వము మొదలగు వానిలో సామాన్యముగ తలనొప్పి యుండును.

ఈ నొప్పికిగల మూలకారణమును కనుగొని చికిత్స చేయుట అవసరము, సాధారణముగ తలనొప్పికి **డెసిల్** తగిన మందు. **రబ్‌జాన్** నొసటిపైన రాచినచో బాధ ఉపశమనమించును. నిద్రపోవుటకు ముందు **విటెస్పాన్** ఇచ్చినచో సుఖమైన నిద్రపట్టును

## ఉదరము ప్రేవులు

ఆహారము ద్రవరూపములో గ్రహించినపుడు చిన్న ప్రేగులలో సూటిగా పోవును. మందులు కూడ ఇంతే. ఇవి చక్కగా ఇముడుటకు నీరు తోడ్పడును. సాధారణమగు ఆకలి మంచి ఆరోగ్య లక్షణము. మధుమేహములో ఆకలి అధికముగాని అది అసాధారణమైనది. ఈ స్థితిలో ఆహారము సరిగా ఇముడదు.అజీర్ణము, కాలేయ దోషము, ప్రేగులలోని నులిపురుగు మొదలగువానికి సంబంధించిన వ్యాధులున్నప్పుడు ఆకలి సరిగానుండదు.

సామాన్య ఆకలి వేరు. జీర్ణశక్తి వేరు. సంపూర్ణముగ జీర్ణమగుట అనగా ఆహారము చక్కగా ఇముడుట. అనగా - కార్బోహైడ్రేటు, క్రొవ్వు, ప్రోటీను, విటమినులు మరియు ధాతువులు సరిగా వినియోగింప బడుట అని అర్థము. సామాన్యమైన ఆకలి జీర్ణశక్తికి మరియు ఆహారము ఇముడుటలో తోడ్పడును. కడుపు మరియు ప్రేగులకు సంబంధించిన వ్యాధులు ఆకలి తగ్గుట మరియు అజీర్ణ దోషములతో సంబంధము కలిగి ఉండును. అతిగా తినుట వలన లేక సరిగా నమలక తినుట వలన జీర్ణక్రియ చెడి పోవును. భోజన సమయమున విచారమున నుండుట, నిదుర లేకుండుట కూడ జీర్ణశక్తిని హాని కలిగించును. క్రమమైన అలవాట్లు, సకాల భోజనము, సరియైన శారరీక వ్యాయామము జీర్ణక్రియకు ఆహారము సరిగా ఇముడుటకు తోడ్పడును.

కడుపు మరియు ప్రేగులకు సంబందించిన వ్యాధులు ఆహారము, జీర్ణక్రియతో సంబంధించియున్నవి. జీర్ణక్రియ నోటిలో నమలుటతో ఆరంభమగును. ప్రేగులలో అది సాగును. ఆహారము సరిగా ఇమిడి ఒంటబట్టుటకు జీర్ణక్రియ తోడ్పడును. ఆహారము మొదట పండ్లతో నమలబడును. జీర్ణక్రియకు సంబంధించిన ద్రవము దానితో కలియును. నోటిలోని లాలాజలము పిండిపదార్థములకు కొంతవరకు జీర్ణంపజేయును. కడుపులో ఆహారము జీర్ణద్రవముతో సరిగా కలిసిపోవును. అది ఆహారము యొక్క ప్రోటీనులపై పనిచేసి అవి సామాన్య పదార్థముగ మారుటకు సహాయము చేయును. కడుపులోని పదార్థములు ఆమ్లతను పొందినపుడు ప్రేవులలో చేరును. చిన్న ప్రేగులలో ఇంకను జీర్ణమగును. దీనికి పిత్తము, ప్రేగులు మరియు పాంక్రియాస్‌లోని స్రావములు పదార్థములు జీర్ణింపచేయుటకు తోడ్పడును. ప్రేగులలోని ఆహార పదార్థములు ఇమిడి కాలేయమునకువెళ్ళును.

ఆకలి మందగించుట, గ్యాస్ కలుగుట, మలబద్ధకము అను వానిని Herbitars తో చికిత్స చేయవచ్చును.

## **అజీర్ణము** Dyspepsia

భోజనానంతరము అరగంట తర్వాత గ్యాస్ట్రోమోన్ నీటితో వాడవలెను. రోగి మలబద్ధకముతో బాధపడినచో స్పోలాక్సు. అజీర్ణముతో బాధపడుచున్నచో సాల్ఫాస్ వాడవలయును. రోగికి బలహీనత ఉన్నచో ఆల్ఫోసాంగు టానిక్‌గా ఇవ్వవచ్చును. ఎల్లపుడు

కదలక కూర్చొని యుండు అలవాటు కలవారికి భోజనమునకు పూర్వము కాలినడక అలవాటు మంచిది.

**ఆమాశయము ఉబ్బుట** Flatulance

ఆమాశయములో వాయువు చేరి ఉబ్బును. ఇది గాలిని మ్రింగుట వలన కానిచో ఆజీర్తి మలబద్ధకము, మితిమీరి తినుట అను వాని వలన కలుగును. కారణములను కనుగొని దానికి సరియైన చికిత్స చేయవలెను. భోజనమునకు అరగంట పూర్వము సాల్ఫాస్ ఒక బిళ్ళ మరియు భోజనానంతరము గ్యాస్ట్రోమోన్ ఒక బిళ్ళ వాడుట వలన ఈ బాధ సమయమున నీరు త్రాగుట మానవలెను.

**పరిణామశూల** Peptic Ulcer

అనగా gastric ulcer మరియు లేక Duodenal ulcer అమాశయమునకు సంబంధించినది భోజనానంతరము కలుగు నొప్పి గ్రహణికి సంబంధించిన నొప్పి భోజనము చేయగానే తగ్గును. ఈ నొప్పి ఆహారమునకు సంబంధించినది. నొప్పి సాధారణముగ అమాశయ పరిసర ప్రదేశములందు ఉండును. పరిణామశూల gastric ulcer కలుగు ద్రేశమునుబట్టి నొప్పి కలుగును. ఈ రెండింటిలోను ఆమ్లపిత్తము అధికముగా నుండును. ఇటువంటి సందర్భములలో Antacids మరియు Anti Spamodics ఔషధములు వాడవలెను. మ్యాగ్నైన్ వాడినచో ఆమ్లపిత్తము తగ్గును.

ఆహారము వలన వికారము కలిగి నొప్పి వచ్చును. డియోడినల్ పుండు ఉన్నచో భోజనమునకు అరగంట తర్వాత నొప్పి మొదలగును. ఈ రెండు స్థితులలోను అతిగా ఆమ్లీకరణము కలుగును. గ్యాస్ట్రోమోన్ భోజనమునకు ఒక గంట ముందుకాని భోజనానంతరము రెండు గంటలకు గాని వాడ వలెను. ఈ వ్యాధి కలవారు మద్యపానము మరియు ధూమపానమును విసర్జించవలెను. మసాలాతో కూడిన ఆహారము పనికి రాదు. పులుపు కారము లేని ఆహారము మంచిది ఆహారమును సరిగా నమిలి తినవలయును. భోజనమునకు ముందు పాలను, భోజనము తరువాత అరగంట తర్వాత అధికముగా నీటిని త్రాగినచో ఎక్కువ ప్రయోజనము కలుగును. దాదాపు ఆరు నెలల వరకు చికిత్స కొనసాగించవలయును.

తీవ్ర పరిస్థితులలో నొప్పి అధికముగా నున్న వాంతి కలిగిన తగ్గవచ్చును. మందులతో, చికిత్స వలన ఫలితము కలుగనిచో శస్త్ర చికిత్సను అనుసరించవలయును.

**అమాశయ వాపు** Gastritis

సరిపడని ఆహారమును గ్రహించుట వలన సాధారణముగ ఈ వ్యాధి కలుగును. వాంతి, కడుపులో నొప్పి, శోష, నిస్త్రాణ దీని లక్షణములు. నొప్పి ప్రేగుల వరకు వ్యాపించినచో గాస్ట్రో ఎంటిరైటిస్ అని అందురు. విరేచనములు కలిగి శోష వచ్చి రోగికి ప్రాణహాని ఏర్పడును. ఇట్టి రోగులకు చికిత్స జాగ్రత్తగా చేయవలెను. మంచు

ముక్కలు చప్పరించుట వలన వాంతి తగ్గవచ్చును. విరేచనములతో కూడిన బాధకు చికిత్స ఇది:

కొన్నొనాళ్ళ వరకు ఎటువంటి ఆహారమును గ్రహించ కూడదు. మాగ్నైన్‌తో ద్రవరూప ఆహారము తక్కువ మోతాదులతో అప్పుడప్పుడు వాడుచుండవలెను. నాలుగు గంటలకొకసారి "డయాసిన్" వాడినచో విరేచనములు తగ్గును. తీవ్ర లక్షణములు తగ్గినపుడు తేలికైన ఆహారము పాలు - పండ్ల రసము, మెత్తటి అన్నము, మొదలగు వానిని ఆల్ఫోసాంగుతో నాలుగు గంటలకొకసారి గ్రహించవచ్చును.

## వ్యాధి లక్షణములు

నొప్పి, వాంతి, తరువాత నీళ్ళ విరేచనములు, జ్వరము వుండ వచ్చును. నిస్త్రాణ ప్రధాన లక్షణము. వాంతితో తెమడ రక్త జీరలుండును.

## అతిసారము Diarrhoea

సాధారణముకంటె అతిగా విరేచనమగుట అదియు పలుచగా ద్రవరూపమున ఉండుట ఈ వ్యాధి లక్షణములు. దీనికి అనేక కారణములుండవచ్చును. అజీర్ణము - ఆహారదోషము (క్రిమి సంపర్కమైనది) రక్త విరేచనములు మొదలైనవి. అయినను విరేచనములకు సరియైన కారణమును గుర్తించి తగిన చికిత్స చేయవలును. "డయాసిన్" రెండు విధములగు విరేచనములకు ఉపయోగరకమైన ఔషధము.

## వ్యాధి లక్షణములు

సామాన్యముకంటె అధిక సంఖ్యలో నీళ్ళు విరేచనములగును. ఇది అనేక వ్యాధులవలన కలుగును. సాధారణముగ ప్రేగు ఉబుకుట కారణము. జీర్ణము వలన, నరముల దోషము, పాత వ్యాధులు, అపెండిసైటిస్, కొన్ని జ్వరముల ప్రారంభమున, గ్రహణి వలన కలుగును, వేసవిలో ఆహార పదార్థము త్వరగా చెడిపోవు అవకాశము కలదు.వాని వలన కూడ ఈ వ్యాధి వచ్చును. చిరకాలముగా అతిసారమున్నపుడు ప్రేగు క్షయాకాని లేక ప్రేగు క్యాన్సరు అని గాని అనుమానపడవలెను.

## అమముతో కూడిన రక్త విరేచనములు (Amoebic Dysentery)

ఈ వ్యాధిలో కనబడు ముఖ్య లక్షణములు నెత్తురు, బంక విరేచనములు లేక జిగట విరేచనములు, నులితో కూడిన కడుపులో నొప్పి(ముఖ్యముగా విరేచన సమయములో) ఇటువంటి వ్యాధి అనేకులకు నగరవాసులకు, అపరిశుభ్ర వాతావరణములో నివసించు గ్రామీణులకు కలుగును.

## బెసిలరీ డిసెంటరీ Bacillary Dysentery

ఇది కూడ ఒక విధమైన అంటువ్యాధి, ఆకస్మాతుగా సంభవించును. జ్వరముతో కూడియుండి అయిదు నుండి ఏబది వరకు నీటి విరేచనములు కావచ్చును. రోగి ఆరాటపడును. దప్పిక వలన శోష కలిగి ముఖము కన్నులు పీకుకొనిపోయి ప్రాణాపాయస్థితి

కలుగవచ్చు. సూక్ష్మదర్శిని సహాయముతో మలపరీక్ష చేసి క్రిముల ఉనికి గుర్తించి తగిన చికిత్స చేయుట యుక్తము.

## వ్యాధి లక్షణములు

రక్తాతిసారము, రక్త గ్రహణి, నెత్తురు బంక విరేచనములు సామాన్య లక్షణములు. కడుపునొప్పి. జ్వరము, తలనొప్పి, బలహీనతలు ఎక్కువ దప్పిక కలుగవచ్చు. వాంతి కూడ కలుగవచ్చు.

ఎమిబిక్ విరేచనములలో నాలుగు గంటలకొకసారి "డయాసిన్" బిళ్ళలు ఇవ్వవలెను. రోగిని వెచ్చగ నుంచవలయును. ఆహారము ద్రవరూపమున ఈయవలెను. తెలిక ఆహారము ప్రేగులకు హానికరము కాని ఆహారము - అనగా సగ్గుబియ్యము. జావ లేక గంజిపాలతో ఉడికించి ఈయవలెను. ఆరోగ్య సూత్రముల ననుసరించి శుభ్రము చేయబడిన నీటిని అధికముగా గ్రహించ వలెను. అనగా పరిశుభ్రమైన ప్రదేశము, అంటుసోకని ఆహారము. (ఈగలు మొదలగువాని వలన కాపాడుట).

బేసిలరీ విరేచనములలో "డయూసిన్" బిళ్ళలు మూడురోజుల వరకు, తీవ్రస్థితి తగ్గువరకు ఈయవలెను. ఆ తరువాత కూడ "డయాసిన్" బిళ్ళలు రెండు మూడు దినముల వరకు మోతాదు తగ్గించి అపవలెను. వేసవి కాలపు గ్రహణిలో గ్యాస్ట్రోమోన్ మరియు "చినియంకో" నిమ్మరసముతో వాడుటవలన అధిక గుణము కలుగును. వ్యాధినుండి కోలుకొను సమయములో

సాల్‌పాస్ చిన్న మోతాదులో ఇచ్చి అజీర్తి నిరోధించి ఆకలిని కలిగింపవచ్చును.

## అపెండిసైటిస్

ఇది ప్రేగులకు సంబంధించిన ఒక తీవ్ర పరిస్థితి గల అపాయకరమైన వ్యాధి. కడుపు అడుగు భాగమున కుడి ప్రక్క నొప్పి, జ్వరము, వాంతులు లేక మలబద్ధకము ఈ వ్యాధి లక్షణములు. దీనికి తక్షణ శస్త్ర చికిత్స శ్రేయస్కరము. శస్త్ర చికిత్స జరిగేలోగా యాంటీబయోటిక్ మందులు వాడవలెను. ఎనీమా మరియు విరేచనముల మందులు వాడకూడదు.

## వ్యాధి లక్షణములు

ప్రేగు చుట్టును నొప్పి, పిమ్మట పొట్టయొక్క అడుగు భాగములో కుడి ప్రక్క నొప్పి నిలుచును, వాంతులు, కొలది జ్వరము, మలబద్ధకము, లేక విరేచనములు. ఈ ప్రేగు సమాప ప్రదేధమున కండరములకు బిరుసుదనము మృదుత్వముండును.

## సంగ్రాణాణి Sprue

ఈ వ్యాధిలో విపరీతముగ తెల్లని రంగుగల నురుగుతో కూడిన పలుచని విరేచనములు, మొండి విరేచనములు కలుగుట వలన దేహము శుష్కించి బరువు తగ్గుట, కడుపు ఉబ్బరము, పాండు, రక్తహీనత నోరు నాలుక అంతయు పూత, మొదలగు లక్షణములేర్పడును.

**చికిత్స:** వీటి చికిత్స వివిధ దశల ననుసరించి చేయ వలయును.

1. ఆహారరూప చికిత్స: సులభముగ జీర్ణమగు పదార్థములను ఇచ్చుట, కొద్ది ఆహారము, పాలు, పండ్లు, దీనికి తోడ్పడును. కొవ్వు పిండి పదార్థములు నిషేధము.

2. ఔషధ చికిత్స: గ్యాస్ట్రోమోన్ ఒక బిళ్ళ దినమునకు రెండు సార్లు ఈయవలెను. Dehydration కానీయకుండ జాగ్రత్తపడవలెను.

3. కోలుకొనిన దశలో చికిత్స: అల్బోసాంగ్ మరియు విటెస్పాన్ భోజనమునకు పూర్వము రెండుసార్లు ఈయవలెను.

**ఆంత్రశూల** Intestinal Colic

మలబద్ధకము వలన జీర్ణముకాని పదార్థముల వలన లేక ప్రేగులలో దుర్వాయువులేర్పడుట వలన కడుపు ఉబ్బరము కలిగి ఆంత్రశూలకు కారణమగును. చిన్నప్రేగుల శూల తెరలు తెరలుగా మెలిపెట్టినట్లు, బొడ్డు సమీపములో ఉండును. నొక్కినచో శూల అణగినట్లుండును. కొన్ని సందర్భములో ఇది గ్రహణి లేక విరేచనములతో కూడ వచ్చును.

ఇటువంటి రోగిని వెచ్చని మరియు ప్రశాంతమైన ప్రదేశములలో నుంచవలెను. ఆహారము ఇవ్వకూడదు. చికిత్సకు ముందు దీనికి సరియైన పరీక్షచే వ్యాధి నిర్ణయము అవసరము. ప్రేగుల పుండునకు సంబంధించిన వ్యాధి అయినచో (అనగా నొక్కినపుడు బాధ కలిగినచో) అసుపత్రిలో చేర్చవలయును. లేకున్న

రోగికి విశ్రాంతి నిచ్చి వేడికాపును పెట్టినచో కడుపులోని దుర్వాయువు లను తొలగించి కొందరికి ప్రయోజనకరమగును.

సాల్ఫాస్ కూడ ఇటువంటి వాయువును తొలగించి మలబద్ధకమును నివారించును. అతి విరేచనములన్నచో స్పోలాక్సు లేక డయాసిన్ ఇచ్చి తగ్గించవచ్చును.

## కాలేయము - ప్లీహము Liver, Spleen

కాలేయము శరీరమునకు ప్రధానమైన అవయవము. పిండి, క్రొవ్వు, మాంసకృత్తుల జీర్ణములో ప్రధానయుగ ఉపయోగపడును. కాలేయము పెరుగుదల ఎన్నియో కారణముల వలన కావచ్చును. మలేరియా ఇతర కాలేయ వ్యాధులు మొదలగునవి. ఈ వ్యాధులలో ఆకలి మందగించుట, అరుచి, నోరు చేతు, పైత్యము, మలబద్ధకము లేక విరేచనములు అను లక్షణములు కనిపించును. చికిత్సకు ముందు రోగ నిర్ణయము అవసరము. ఈ రోగులకు మాంసకృత్తులుగల ఆహారము. పండ్లరసము, మీగడతీసిన పాలు సరియైన వ్యవధితో ఈయవచ్చును. ఆహారము ఒంటబట్టినపుడే చికిత్స సైఫలమైనట్లు గ్రహించవచ్చును. రోగికి శారీరక మరియు మానసిక విశ్రాంతి అవసరము. మద్యపానము చమురులో గోలించిన పదార్థములు, కొవ్వుపదార్థములు, మసాలా కలిపిన పదార్థములు ఏ మాత్రము గ్రహించకూడదు. విరేచనములు సక్రమముగా సాధారణ రీతిలో నుండవలయును. ఆకలి హెచ్చుట, జీర్ణమగుట వ్యాధి తగ్గుదలను సూచించును. ఈ వ్యాధులలో సాల్ఫాస్-గ్యాస్ట్రోమోన్ - హెర్బిటార్స్ చాలా ఉపయోగకరములు.

## పిత్తశూల Gall Stones

ఒక్కొక్కప్పుడు రాళ్లుకట్టి పైత్యరస నాళమును మూసివేసి పిత్త శూలము కలిగించును. ఇది ఆకస్మాత్తుగ కలిగి దుస్సహమైన బాధ కుడి ప్రక్క రొమ్ముక్రింది ఎముకలలో ప్రారంభించి భుజమువైపు ప్రాకును. రోగి నీరసమునొందుట, చెమట పట్టుట, వాకర, నాడీవేగము నీరసముగా నుండుట అను లక్షణములుండును. రాయి చాలా కాలమున్నచో పసిరిక లక్షణములు కలగును, రాయి నరములోనికి నెట్టబడినపుడే బాధ తగ్గును.

చికిత్సలో ఆహార నియమము చాలా అవసరము. అతిభుక్తి తగదు. కొవ్వు పదార్థములు పరిమితముగ గ్రహించుట అవసరము. ఆకుకూరలు పండ్లు చాలా వాడవచ్చును. విరేచనములు క్రమపద్ధతిలో నుండ వలయును. శారీరక వ్యాయామములో కాలినడక శూల రాకముందు శ్రేష్ఠము.హెర్బిటార్సు మలబద్ధకమును నివారించును. నడచుట వంటి దేహ పరిశ్రమ లివరు చురుకుగా పనిచేయుటకు మంచిది.

## స్ప్లీను

మలేరియా స్థితిలో సాధారణముగ స్ప్లీను పెరుగును. రెండు వారముల వరకు హెర్బిటార్సులో చికిత్స చేసినచో తగ్గును. కాని రక్తక్షీణత, బలహీనత, ఆకలి మందగించుట మొదలగునవి కలిగినపుడు నివారించుటకై అల్ఫోసాంగు ముఖ్యముగా సరియైన టానికుగా వాడవచ్చును.

## మలేరియా - చలిజ్వరము

మలేరియా, రోగము వ్యాపింపజేయు ఆడదోమ కాటువలన మలేరియా సంబవించును. ఇది తీవ్ర, దీర్ఘవ్యాధి రూపమును ధరించును. తీవ్రదశలో చలితో వణకు, జ్వరము మరియు చెమట పట్టుట కనిపించును. వరుస జ్వరము అనగా వరుసగా ఒకటి లేక రెండు దినములు తప్పి రావచ్చు.

## వ్యాధి లక్షణములు

ఇది మూడు దశలలో కలుగును.

చలి, వేడి, చెమటల దశ.

చలి: అరగంట నుండి రెండు గంటల వరకు ఉండవచ్చు. రోగికి తలనొప్పి, అంగముల నొప్పి, వీపుపై నొప్పి, వణుకును. పండ్లు కరచుకొన్నట్లగును. అంతట శరీరములో చలిగా తోచును.

వేడి: చలి తర్వాత నాలుగు గంటల వరకు జ్వరముండును. శరీరము మొత్తముపై వేడిగానున్నట్లగును. ప్రలాపముండును.

చెమట: ఒకటి నుండి రెండు గంటల వరకు ఉండును. చెమట బాగుగ పట్టి జ్వరము తగ్గును. అలసట, నొప్పి తగ్గును. ఇట్లు మలేరియా జ్వరము రోజుకాని మూడు నాల్గురోజులకొకసిరి వరుసగా రావచ్చు. ఈ స్థితి మలేరియా పారసైటుపై ఆధారపడి ఉండును.

## గనేరియా (పూయ మేహము)

ఇది ఒక విధమైన గానోకాకల్ అను క్రిమి వలన కలుగు సుఖవ్యాధి. మూత్రకోశము, మూత్రపిండము (యురేత్రా, బ్లాడర్,

కిడ్నీ) మరియు ఇతర అవయవములకు హాని కలిగించును. యురెత్రా ఆక్యూట్ ఇన్‌ఫ్లమేషన్ వలన మూత్రములో మంట, మూత్రమార్గమున ఎర్రబడి వాయుట, మూత్ర విసర్జన సమయమున బాధ నొప్పి కలుగుట, మూత్రమార్గము నుండి మొదట రసిక తరువాత చీముతో కూడి రసిక వచ్చుట ఈ వ్యాధి లక్షణములు.

## వ్యాధి లక్షణములు

మూత్ర మార్గమున ఎర్రబడి వాచును. మూత్రవిసర్జన కాలము నందు బాధ నొప్పి కలిగించును. మార్గము నుండి మొదట రసిక కనిపించుట, తరువాత చీముతో కూడిన రసిక వచ్చును. తరువాత గనేరియా క్రిమి నెత్తూరులో ప్రవేశించి శరీరమంతా ప్రాకి విష పూరితము చేయవచ్చును. లేదా ఏదో ఒక కండరమునకు అపకారము కలుగజేయ వచ్చును. స్త్రీలయందు బిడ్డసంచికి ప్రాకవచ్చును. ఫెలోపియన్ ట్యూబులకు కూడ ప్రాకవచ్చును.

తగిన వైద్యము వెంటనే చేయించిన గనేరియా వ్యాధి నయమగును. చాలా కాలము అశ్రద్ధవహించినచో అది దీర్ఘవ్యాధిగ పరిణమించును. క్రిములు రక్తములో ప్రవేశించుట వలన అనేక వికారస్థితులు అనగా మూత్ర విసర్జన మార్గ నిరోధము. కీళ్ళనొప్పులునేత్రము మరియు గుండె వ్యాధులు మొదలగునవి కలిగించును.

దీనికి ప్రతిదినము ఉదయము సాయంత్రము అయోబీన్ మరియు మధ్యాహ్నము - రాత్రి నిదురకు ముందు "బ్రమడీన్" రెండు మాత్రల చొప్పున రెండు మాసముల వరకు మందు

సేవించవలెను. దీర్ఘవ్యాధి దశలో బలహీనత తొలగించుటకు అల్బోసాంగు వాడవలెను.

మూత్రములో మంట మరియు రసికకు హెమోప్లెక్స్ మాత్ర నాల్గు గంటలకొకసారి చొప్పున వాడిన చాలా ఉపయోగకరము. తరచుగా చీము మరియు కల్చర్ సెన్సిటీవిటికై మూత్ర పరీక్ష అవసరము. మూత్రములో చీము తగ్గినంత మాత్రమున చికిత్స మానకూడదు. స్త్రీలలో గనేరియా గర్భాశయ నాశనము వరకు వ్యాపించవచ్చును. దీనికి సత్వరమే శక్తిమంతమైన బాహ్య అభ్యంతర చికిత్స అవసరము. మెథీలాయిడ్‌తో దినమునకు రేండు మార్లు చేయుట, మరియు రోగగ్రస్త స్థాన పరిశుభ్రత పై శ్రద్ధ వహించుట ముఖ్యమైన బాహ్యచికిత్స. అభ్యంతర చికిత్స పైన వివరించిన ప్రకారమే (పురుషులకు సూచించినది).

క్రమబద్ధమైన ఆహారము (తేలికయైనది) గ్రహింపవలయును మద్యము పనికిరాదు.

## సిఫ్లిస్ (సవామేహము)

ఇది ట్రిపోనియామా పెరడమ్ అను సూక్ష్మక్రిముల వలన కలుగు సుఖవ్యాధి.

## వ్యాధి లక్షణములు

వ్యాధి ప్రారంభము చిన్న మచ్చగా బయలుదేరి జలపుట్టి గట్టిపడి క్రమముగా కురుపై పెద్దదగును. చుట్టుప్రక్కల నుండు

గ్రంథులు వాయును. ఇది మొదటి దశ **5** నుండి **8** వారములలో ఒళ్ళంతా మచ్చలు బయలుదేరి గొంతునొప్పి, అన్ని గ్రంథులలో నొప్పులు, జ్వరము వెంట్రుకలు రాలుట, ఎనీమియా, మొదలగు లక్షణములు. ఇది రెండవ, మూడవ దశలో శరీరములో అన్ని అవయువములను ప్రాకీ నరముల స్థానమునకు దోషము ఆపాదించును.

దీనిలో తీవ్రమైన దీర్ఘమైన కంజెనిటల్ వికారములు కలుగవచ్చును. తొలదిశలో ఇది పురుషాంగముపై స్త్రీ సంయోగము వలన కొద్ది రోజులలో చిన్న మచ్చగా కలిగి, పెరిగి గట్టిపడి, సన్నిహిత గ్రంథులను కూడ పెంచి గట్టి పరుచును. వానికి నొప్పికాని బాధకాని ఉండదు.

అయిదు నుండి ఎనిమిది వారముల తరువాత రెండవ దశ ఆరంభమగును. దీనిలో ఒడలియందు మచ్చలు బయలుదేరుట, జ్వరము, ఇతర గ్రంథులు ప్రభావితమగుట కనిపించును. మూడవదశలో శరీరములోని అన్ని అవయవములకు ప్రాకి నరముల స్థానమునకు దోషము ఆపాదించును. నరముల నొప్పి లేక పక్షవాత మును కలిగించును.

చికిత్స: దీనికి ఆయోబీన్ ప్రత్యేకమైన ఔషధము. అయోబీన్ బిళ్ళల రూపమున దినమునకు మూడు చొప్పున వాడ వచ్చును. హెమోప్లెక్స్ బిళ్ళలు కూడ దినమునకు మూడు చొప్పున సేవించుచు వ్యాధి లక్షణములు తగ్గ సూచనలున్నప్పుడు మోతాదు

కూడ తగ్గించి దినమునకు రెండు గ్రహింపవచ్చును. ఆ తర్వాత కొన్నాళ్ళ వరకు అయోబీన్ వాడుట మంచిది, అయోబీన్ తీవ్ర దీర్ఘ మరియు అంతర్గత దశలో ఉన్నపుడు వాడినను మేలు కలుగజేయును.

## రొమ్ము, ఊపిరితిత్తుల (శ్వాసకోశ) వ్యాధులు

ఇవి అన్ని వయోదశలలో కలుగు వ్యాధులు, దీనికి సంబంధించిన వ్యాధులివి. దగ్గు, ఉబ్బసము, నిమోనియా, క్షయ, కోరింత దగ్గు మొదలయినవి.

## శ్వాసనాళముల వాపు

ఇది శ్వాసకోశమునకు సంబంధించిన అంటువ్యాధి. సాధారణముగ ఆరంభదశలో రొమ్ము బిగబట్టినట్లుండును. మొదట పొడిదగ్గు బాధాకరముగ నుండి పిమ్మట జ్వరము వచ్చును. తరువాత పొడిదగ్గు మొదలగును. కళ్ళె పలుచబడి దగ్గు మరియు బాధతగ్గును. ఊపిరి సలుపక రొమ్ములో గురగురక ధ్వనులు వినబడును. ~~ఈ~~ స్థితిలో నాలుగు గంటలకొక పర్యాయము కాప్లిన్ ~~ఈ~~యవలెను. జ్వరము తీవ్రముగా నున్నచో హేమోప్లెక్స్ కలుపవచ్చును. రోగికి కొన్నాళ్ళ వరకు పడకమీదనే విశ్రాంతి అవసరము. అతనికి నీళ్ళు మరియు పాలు వంటి ద్రవరూపమైన ఆహారము ఇవ్వవలెను. రొమ్ముపైనను వెనుక భాగమునకు చెసాల్ లేక రబ్జాన్ రాచినచో త్వరగా గుణము కనిపించును. వీటిని రాచినచో కాపుకాయుట మొదలగు వానితో అవసరముండదు. దీర్ఘకాలిక వ్యాధి దశలో మెడిటాబ్ వాడుట మంచిది.

## వ్యాధి లక్షణములు

ఎద పై భాగమున రొమ్ము బిగబట్టినట్లుండును. మొదట బాధతో కూడిన పొడిదగ్గు, తర్వాత జ్వరాధిక్యత, దగ్గు తగ్గిన కొలది నొప్పి తగ్గును. జ్వరము అధికము కావచ్చును. ఉచ్వాస విశ్వాసము లతో అలసట, ఎదలో గురక ధ్వనులు వినబడును.

## శ్వాస కోశముల పొరకాపు (ప్లూరిసి)

సాధారణముగా ఈ వ్యాధి రొమ్ములో తీవ్రమైన పోటుతో కూడిన బాధతో మొదలై ఊపిరి పీల్చునపుడు కాని దగ్గినప్పుడు కాని బాధ, అధిక చలిజ్వరము (100 నుండి 101 వరకు) కలుగును. పొరలలో ద్రవము ఉద్భవించిన కొలది నొప్పి తగ్గి ఉచ్ఛ్వాస, విశ్వసబాధ హెచ్చును. ఈ వ్యాధియందు జ్వరముతో పాటు దగ్గు కూడ ఉ ండును. హెచ్చుతగ్గు జ్వరముతో చలి, చెమటలు ఉన్నచో పొరలలో చీము ప్రవేశించినదిని అనుమానింప వలయును. వైద్యుడు ఈ లక్షణముల వలన రోగమును గుర్తించగలిగినను ఎక్స్‌రేతో రొమ్ము పరీక్ష చేయించి వ్యాధిని ధ్రువపరచవచ్చును. పొరలో చీము ప్రవేశించినపుడు బలము తగ్గి రోగి దేహము కృశించుట ప్రారంభమగును. సూదిద్వారా చీమును వెలికి తీసి పొరలలో మరియు కండరములలో ఇంజక్షను ద్వారా ఆంటిబయాటిక్సు ప్రవేశింపచేసి చికిత్స తగ్గినంత కాలము చేయవలెను. హెమోప్లెక్సు మరియు అయోబిన్ ఈ వ్యాధి చికిత్స ముఖ్యమైన ఔషధములు. చెసాల్ పైన రాయుట వలన బాధ ఉపశమించి వాపును తగ్గించుటలో

తోడ్పడును. క్షయవ్యాధి చికిత్స కూడ ఈ వ్యాధికి తగినంత కాలము అవసరము. ఆల్బోసాంగు రోగికి శక్తి నిచ్చుటకు తోడ్పడును.

## ప్లూరసీ : వ్యాధి లక్షణములు

ఎదలో తీవ్రమైన నొప్పితో ఆరంభమై ఉచ్ఛ్వాస నిశ్వాసములు దగ్గుతో అధికమగును. జ్వరము 101 వరకు పెరుగును. ద్రవము పోయిన కొలది బాధ తగ్గును. కాని ఊపిరి పీల్చుటలో బాధ ఉండును. దగ్గుకూడ ఉండును. జ్వరము ఎక్కువై చెమటలు ఎక్కువగా పట్టినచో Empyema గా అనుమానించవచ్చును.

## క్షయ

ప్రారంభదశలో ఆకలి మందగించుట, నీరసము, చెమటలు కొద్దిగా దగ్గు కలిగి క్రమముగా దగ్గు జ్వరము సాయంసమయమున అధికమగును. బలము తగ్గును. రాత్రిపూట చెమటపట్టి రక్తము క్షీణించును. శరీరము కృశించును. ఆ తర్వాత దగ్గు బాధకరమైన తెరలు తెరలుగా వచ్చును. దగ్గుతో కళ్ళె విపరీతమై కొందరికి రక్తము కూడ పడుచుండును. క్షయరోగులు సానిటోరియములందు కెమోథిరాప్యూటిక్ మందులతో ప్రశస్తమైన చికిత్స పొందవచ్చును. ముఖ్యముగ జ్వరమున్నపుడు వీరికి సంపూర్ణ విశ్రాంతి, పోషకాహారము, మంచిగాలి అవసరము.

## వ్యాధి లక్షణములు

తొలి దశలో రోగి బలహీనత నొంది త్వరగా అలసట పొందును. చెమటలు ఎక్కువగా పట్టును. నోటి రుచి మందగించును. దగ్గు కలుగును. రక్త హీనత ఏర్పడును. రోగము

అధికమైన చో సాయంకాలం పూట జ్వరము హెచ్చును. చెమటలు ఎక్కువ పట్టును. దగ్గు బాధ అధికముగా ఉండును. కళ్లెలో రక్తము కాని, చీము కాని ఉండవచ్చును.

మొదటి దశలో **ఆల్ఫోసాంగ్** శరీరము కృశించకుండా కాపాడును. కెమో థెరపీకి ఇది తోడుగా పని చేయును. **మెడిట్యాబ్** పాలతోగాని, తేనెతో గాని, దగ్గు నివారణకోసం ఒకటి, రెండు మాత్రలు వాడవచ్చును. కళ్లెలో రక్తము నివారించుటకు **చినియంకో** మరియు **విటెస్సాన్** తోడ్పడును. తూకము తగ్గినచో బత్తాయి పండ్ల రసము, పాలు క్రమము తప్పక వాడవలెను.

## శ్వాసనిక జ్వరము - నిమోనియా

చలితో ప్రారంభించి వెంటనే 103, 104 జ్వరము హెచ్చుట, రొమ్ములో కాని, పొట్టలో కాని నొప్పి, నాడి తీవ్రత, ఉచ్ఛ్వాస నిశ్వాసములు హెచ్చి బాధ, పడుకొనలేక కూర్చుండుట, ముఖము తీండ్రించి భయంకరముగా నుండుట, నొప్పితో కూడిన పొడి దగ్గుతో బాధపడుట, అప్పుడప్పుడు ఎర్రగా కళ్లె పడుట, జ్వరము హెచ్చి రాత్రపూట సంధి దోషము కలుగుట ఈ వ్యాధికి సహజ అక్షణములు.

## వ్యాధి లక్షణములు

తీవ్రమైన బాధతో ఆరంభమై 103 డిగ్రీల వరకు జ్వరముండును. ఎదలో లేక ఒక్కొక్కసారి కడుపులో నొప్పి కలుగ వచ్చును. ఊపిరి త్వరత్వరగా సాగును. నాడ తీవ్రముగా నుండును.

రోగి ఎర్రబడిన ముఖముతో పడకపైన కూర్చొనును. ముఖముపై ఆవేదన, బాధ, దగ్గు తెర, ఎరుపెక్కిన కళ్లు వచ్చును. జ్వరము హెచ్చుగా నుండును. రాత్రిపూట ప్రలాపముండును.

యాంటీబయోటిక్స్ నిమోనియా వ్యాధిని నిర్మూలించును. **మెడిట్యాబ్** నాలుగు గంటలకు ఒకసారి ఇచ్చుచూ స్వరము అధికముగా ఉన్నయెడల **చెసాల్** రొమ్ముకు ముందు, వెనుక - ఉదయం, సాయంత్రం రాయవలెను. పూర్తి విశ్రాంతి, మంచి గాలి అవసరము. జ్వరము తగ్గు వరకు పాలు, ద్రవాహారము ఇవ్వవలెను. సంధికి, చిరాకులకు **విటెస్సాన్** వాడవలెను,

## కోరింత దగ్గు

ఇది సాధారణముగా బాల్య దశలో కలుగు అంటువ్యాధి. చిన్నచిన్న దగ్గు తెరలువరుసగా వచ్చి చివర గుక్కతిప్పుకొనలేక గాలిని నోటితో బొడ్డు లోనికి పెద్ద 'ఊఫ్' ధ్వనితో పీల్చును. ఇదే విధముగా తెరమీద తెర వచ్చి చివరికి కక్కటమో లేక కొద్ది తీగెలుగా సాగు కఫము ఉమ్మివేయటమో జరుగును. అప్పటికి కొద్ది విశ్రాంతి దొరుకును. ఈ దగ్గు తెర సాధారణముగా రాత్రులందు నిదురించుటకు ముందుగానో లేక ఆహారము తీసుకున్న తరువాతనో వచ్చును. దగ్గు తెర సమయమందు కనుగుడ్లు ఎక్కువగా ఉబ్బి ఎర్రబారి యుండును. వ్యాధి తీవ్రతను బట్టి దగ్గు తెరలు హెచ్చును. వాంతి అయినపుడు లేదా తీగలుగా కళ్లె సాగినపుడు మాత్రమే దగ్గు బాధ ఉపశమించును. ఇందులో కడుపు నొప్పి - ముక్కు

నుండి రక్తము పడుట, ఊపిరి ఆడక గొంతు బిగపట్టి నట్లుండుట, జలుబు మొదలగునవి కలుగవచ్చును.

**చికిత్స:**

చికిత్సతో పాటు వ్యాధి నిరోధమును దృష్టిలో ఉంచుకొన వలయును. పసిబిడ్డలు తొందరగా ఈ వ్యాధికి గురి అగుదురు. కనుక రోగిని జ్వరములో ఉన్నపుడు ఇతరులతో దూరముగ నుండ వలెను. రోగిని గాలి వెలుతురు చక్కగా ఉన్న గదిలో ఉంచవలెను. వాంతులు అధికముగా నున్నచో పాలవంటి ద్రవ ఆహారమే ఇవ్వ వలెను. పాలు లేక తేలిక ఆహారము వాంతిని తగ్గించును. **డ్యాంజైన్** ఈ వ్యాధికి తగిన ఔషధము. ఇది తెరలను ఆపును. కళ్లెను సులభముగా వెలికి లాగును. **విటెస్పాన్** కూడా తెరలు ఆపుటకు తోడ్పడును. **చెసాల్** రొమ్ముకు రాస్తే దగ్గుతెరలు కొంచెము తగ్గును. జరమున్నచో **డెసిల్** కూడా వాడవలెను.

## వ్యాధి లక్షణములు

బాల్యములో కలుగు అంటు వ్యాధి. జ్వరముతో చలి మరియు స్వల్పమైన దగ్గుతో ఆరంభమగును, మొదటి దశ వారం రోజుల వరకు ఉండును. ఆ తరువాత దగ్గు ధ్వని వినపడును. మెల్లగా గుర గుర ధ్వనితో ఆరంభమైన ఊఫ్ అను ధ్వనితో అధిక మగును. తెరలు తెరలుగా దగ్గు ఎన్నియో సార్లు వచ్చును. బంక వంటి కళ్లె వెలువడిన తర్వాత లేదా వాంతి అయిన తర్వాత దగ్గు ఉపశమించును. రాత్రి పూట నిదురకు ముందు, కొన్ని సార్లు

భోజనానికితరువాత దగ్గు తెరలు వచ్చును.. దగ్గు వచ్చినపుడు కళ్లు వాచి ఎర్రబడును. కడుపులో నొప్పి, ముక్కు నుండి కారుట, ఒక్కొక్కసారి దమ్ము మెసలక బాధ కలుగ వచ్చును.

## ఉబ్బసము (ఆస్త్మా)

ఇది సాధారణముగా త్వరగా గుర్తించుటకు వీలైన వ్యాధి. తెరలుగా వచ్చు దగ్గుతో పాటు ఆయాసము, ఊపిరి ఆడకుండా గుండె బిగపట్టుట (సాధారణముగా రాత్రిపూట) బాధ, రోగి ఊపిరి సలుపలేక కూర్చుండును. రోగి బాధను భరించలేక లేచి కూర్చుని కిటికీ తెరిచి గాలికై తపించుచు కూర్చుండును. మొదట రొమ్ము కదలిక తగ్గి ఉన్నా తరువాత దీర్ఘ ఉచ్ఛ్వాస నిశ్వాసములతో గురక వినపడును. ఈ వ్యాదికి ముఖ్యమైన కారణములు ఇవి: కొన్ని పదార్థములు సరిపడక పోవచ్చును. మానసిక ఆందోళన, సూక్ష్మక్రిములు. ఇన్‌ఫెక్షన్. దీనికి యాంటీ బయోటిక్స్ ద్వారా చికిత్స చేయవలెను. ఈ వ్యాధిలో ముఖ్యముగా తెరలు తెరలుగా వచ్చు ఉబ్బసము, శ్వాసకోశములోని వాపు ముఖ్య లక్షణములు. వాపువలన ఊపిరి సరిగా ఆడనందున సూక్ష్మక్రిముల ప్రభావము కలుగును. ఇది తీవ్ర లేక దీర్ఘ దశలో ఉండవచ్చును. దీర్ఘ దశలో ఉన్నపుడు గుండెపై ప్రభావము దుష్ప్రభావము చూపును. రక్తపు పోటు హెచ్చును. ఊపిరి తిత్తుల చిన్న సంచులు సాగిపోవును. కళ్లె వెళ్లిన కొద్ది బాధ తగ్గును. లేకున్న గురక చప్పుడు బాధ హెచ్చును. ఇటువంటి రోగులకు వ్యాధికి సంబంధించిన ప్రాథమిక విజ్ఞానము మరియు తగిన సూచనలు అవసరము.

ఈ వ్యాధికి కారణములు: ఆహారము లేక మందులు శరీరమునకు సరిపడక పోవుట, మత్తు పదార్థములు, గిట్టని వాసన, దృశ్యము, మానసిక ఆందోళన మొదలైనవి కావచ్చును. వివిధ పరీక్షలు అవసరము. అనగా ప్రేవులలో పురుగులకు మల పరీక్ష, చర్మ వ్యాధి మరియు రక్త పరీక్ష వలన ఇస్నోఫీలియా గుర్తించి రాబోవు బాధను నివారింప వచ్చును. ఇంతేగాక తన ఆరోగ్యము గూర్చి శ్రద్ధ, అలసట తగ్గించుకొనుట, మలబద్ధ నివారణ, తేలికైన ఆహారము భుజించుట, ముఖ్యముగా రాత్రి భోజనము సాయంకాలమే గ్రహించుట, శరీరమునకు సరిపడు ఆహారము తీసుకొనుట మొదలగునవి.

## వ్యాధి లక్షణములు

అప్పుడప్పుడుశ్వాస పీల్చుటలో శ్రమ, దగ్గు, తరచుగా వచ్చును. ఆయాసము, గుండె బరువు, ఊపిరి సలుపకుండుట గొంతు మరియు ఎద బిగపట్టినట్లు ఉండుట. రోగికి ఉబ్బసము సాధారణముగా రాత్రిపూట వచ్చును. రోగి శ్వాస పీల్చుట లో అధిక బాధ నొందును. ఊపిరి సలునలేక పడక నుండి లేచి స్వేచ్ఛగా గాలి పొందుటకై కిటికిలు తెరుచును. ప్రారంభ దశలో ఉఛ్వాస నిశ్వాసములు విడుచునపుడు శబ్ధములతో గురక వినపడును.

## చికిత్స

కారణమును బట్టి చికిత్స చేయవలసి ఉండును. తెరలుగా వచ్చు బాధను మొదట నివారించ వలయును. డెస్మా, **కాఫ్లిన్**

బిళ్లలు దీనిని నివారించి కళ్లె సులభముగా వెలికి వచ్చుటకు తోడ్పడును. **మెడిట్యాబ్** బాధ కలుగుటకు ముందు వాడుట ప్రయోజనకరము. **ఛెసాల్** రొమ్ముకు రాసినచో సహాయకారిగా నుండును. **ఆల్ఫోసాంగ్** సాధారణ ఆరోగ్యమును మెరుగు పరుచును. ప్రాణాపాయము వంటి ఉఛ్వాస నిశ్వాసలు, శారీరక శ్రమ సహకరించుటను, మానసిక ఉద్రేకము కలుగకుండ జాగ్రత్త పడవలెను.

## మధుమేహము (డయాబిటిక్స్)

ఇది పాంక్రియాటిస్ అను అవయవ దోషము వలన వచ్చు వ్యాధి. ఇది కొవ్వు, పిండి పదార్థములు మరియు మాంసకృత్తుల జీర్ణక్రియ దోషమువలన కలుగును. అధికదాహము, ఎక్కువ ఆకలి, అతి మూత్రము ఈ వ్యాధికి లక్షణములు. రక్తము నందు గ్లూకోజు పరిమితి అధికమై మూత్రము ద్వారా వెలువడును. అందుకే దీనిని మధుమేహము అని అందురు. ఇందు జీర్ణమగు శక్తి లోపించును. ఆకలి అతిగా ఉన్నను రోగి బలహీనుడిగనే ఉండును. కండబలము తగ్గును. చీకాకు హెచ్చి ఒక విధమైన మానసిక నీరసము కలగును. నోరు, నాలుక, పెదవులు ఆరిపట్టుండును. ఈ వ్యాధిలో తరచు రక్తపు పోటు, చూపు క్షీణించు లక్షణములు త్వరగా సంభవించును. నరములకు సంబంధించి వ్యాధులు కూడా అప్పుడప్పుడు కలుగ వచ్చును. మధుమేహమునకు చికిత్స మూడు విధములు.

1. పరిమిత ఆహారము.

2. నియమిత శారీరక శ్రమ

3. ఔషధ సేవ

శరీర తూకము మరియు వ్యాధి దశననుసరించి రోగి ఆహార పరిమితి నిర్ణయించ వలెను. కాయకష్టము చేయువారికి ఆహారము ఎర్కువ అవసరము. కాలినడక ఈ వ్యాధి కలవారికి సరియైన శారీరక వ్యాయామము. ఆహారములో మీగడ తీసిన పాలు (పంచదార లేకుండా) రొట్టి, చపాతి, కొవ్వుపదార్థములు మరియు అన్నము (మితముగా) గ్రహించవలెను. మూత్రములో గ్లూకోజు విసర్జనతగ్గు వరకు వ్యాధి లక్షణములు అంతరించు వరకు అన్నము, చక్కెర, మరియు పిండి పదార్థములు (ఆలుగడ్డ, అరటి పండ్లు, మామిడి పండ్లు) తిన కూడదు. బత్తాయి పండ్లు మాత్రము ఒకటి, రెండు తీసుకొన వచ్చును.

**మర్సినా** ఈ వ్యాధికి తగిన ఔషదము. ఒకటి నుంచి రెండు క్యాప్స్యూల్స్ రోజుకు 3 సార్లు వారము దినముల పాటు వాడవలెను. రక్తములో గ్లూకోజు తగ్గినపుడు ఈ క్యాప్స్యుల్స్ రోజుకు 2 సార్లు వాడుతూ క్రమముగా తగ్గించ వలెను. అప్పుడప్పుడు రక్త పరీక్ష చేయించు కుంటూ గ్లూకోజు పరిమితిని బట్టి మందుల మోతాదును అనుసరించ వలెను. చీకాకు, నీరసము ఉన్నపుడు నరముల పనితీరుపై శ్రద్ధ చూపవలెను. దీనికి **మర్సినా** తో పాటు **విటెస్పాన్** కలిపి ఇచ్చుట ఉపయోగకరము. శక్తి లేక శరీరము బరువు తగ్గినచో **అల్ఫోసాంగ్** మాత్రలు ఒకటి లేదా రెండు సార్లు వాడుట మేలు.

## వ్యాధి లక్షణములు

మొదట రోగికి దాహము అధికముగా ఉండును. మూత్రము అధికముగా వచ్చును, ఆకలి హెచ్చును. బలహీనముగా కనిపించును. కండరముల శక్తి క్షీణించును.నిరసము, చీకాకు ఎక్కువగా ఉండును. నోరు, పెదవులు, చర్మము ఎండిపోయినట్లు (ఆరిపోయినట్లు) ఉండును. మూత్ర పరీక్ష చేయించిన చక్కెర నిల్వలు కనిపించును.

## నంజు వ్యాధి (Dropsy)

రక్తములోని నీరు చర్మము క్రింద కాని, శరీర కణాలలో కాని చేరినప్పుడు కాళ్లు, కడుపు, ముఖము ఉబ్బి యుండును, దీనిని ఊబ (ఉబ్బు) వ్యాధి అందురు. మూత్ర పిండములు చెడినపుడు, కాలేయ (లివరు) జబ్బులందు లేదా గుండె జబ్బుల యందు ~~ఈ~~ వ్యాధి సంభవించ వచ్చును. ~~ఈ~~ వాపు కాళ్లపైన ఉన్నపుడు ఆ ప్రదేశములో ఒత్తినపుడు గుంటలు పడును. ముఖముపై వాపు మూత్రపిండాల వ్యాధిని సూచించును. కాళ్లపైన వాపు గుండెజబ్బును సూచించును. ఇది పోషక పదార్థముల లోపము వలన కలుగ వచ్చును, కడుపులో నీరుగల నంజు వ్యాధి కాలేయ వ్యాధి (లివరు జబ్బు) లందు కలుగును. పోషక పదార్థముల లోపమునకు విటమిను బి, ప్రొటీనులు గల ఆహార పదార్థములతో పాటు **ఆల్ఫోసాంగ్** వాడి చికిత్స చేయవచ్చును. మూత్రపిండాల వ్యాధిలో **తురాయికో** లివరు జబ్బులందు **కైనోటోమైన్,** గుండె జబ్బులందు **గ్రాండికో**

వాడవలెను. ఉబ్బు ఏ కారణమువల్ల సంభవించినను ఆహారములో ఉప్పు మాని పండ్ల రసములు ఎక్కువగా వాడుచూ విశ్రాంతి తీసుకొనుట వలన శీఘ్రముగా గుణము కలుగును. ఒత్తినపుడు గుంటలు పడు వాపు కూడా ఒక్కోసారి కనిపించును. ఇది మిక్సిడేమియా (థైరాయిడ్ లోపం) వలన కలుగునని గ్రహించ వలెను.

## గ్రంధుల వాపు (Swolen Glands)

**గ్రంధులు పెరుగుట:** 1. ఇవి వాపుల వలన పెరిగి నొప్పితో కూడి ఉండవచ్చును. తీవ్రదశలో గల గ్రంధుల వాపు, పెరుగుదలను యాంటీబయోటిక్ మందులతో చికిత్స చేయవలసి యుండును. 2. కొన్ని వ్యాధులలో గ్రంధులు నొప్పి లేకుండగనే పెరుగును. ఉదా: పుట్ట కురుపు, సూక్ష్మజీవుల వలన కలుగు ఇతర వ్యాధులు. (సరిగా పరీక్షించి, కారణము కనిపెట్టి, పరీక్షల ద్వారా రోగ నిర్ధారణ చేసి మందులు వాడవలెను) క్షయ వ్యాధిలో గ్రంధుల సమూహము కలిసి పోవును. ఇందులో క్షయవ్యాధి నివారణ మందులు వాడుతూ రోగికి సూర్యరశ్మి, మంచిగాలి, బలమైన ఆహారము, పాలు, పళ్ల రసాలు అదించుటతో పాటు **ఆల్ఫ్రే సాంగ్** ఇవ్వవలెను. హడ్జికిన్ వ్యాధిలో పెద్ద గ్రంధులు విడివిడిగా ఉండును, దీనికి తగు రీతిలో చికిత్స చేయవలెను. శస్త్ర చికిత్స పనికి రాదు. ఇవి గాయపడి చీము పట్టినట్లయితే ప్రతి రోజూ **రిపాంటో** తో కట్టు కట్టుట అవసరము. గాయము మానుటలో ఆలశ్యమైన చో **హీలింగ్ డస్ట్** పౌడరు వాడ

వలెను. ఎక్కువ కాలముగా ఉన్నపుడు **ఆల్ఫోసాంగ్,** పాలు, పండ్లు. పండ్ల రసాలు వాడుట మంచిది.

## క్షయ గ్రంధుల వ్యాధి లక్షణాలు

శిశువు సాధారణముగా రక్త హీనత కలిగియుండును. తరచూ జలుబు చేయుచుండును. బరువుతక్కువగా ఉండును. వ్యాధి సాధారణముగా ఒక గ్రంధుల సమూహముగా కేంద్రీకరించ బడి ఉండును. ఇది నెమ్మదిగా పాకును, గ్రంధులు వెంటనే కలిసి పోయి ముద్దగా ఏర్పడును.

## చర్మ వ్యాధులు

చర్మవ్యాధులు తరుణ వ్యాధులు (అప్పటికప్పుడు వచ్చునవి) గాను దీర్ఘ వ్యాధులుగాను ఉండును. తరుణ వ్యాధులుగా వచ్చు చర్మవ్యాధులకు యాంటిబయోటిక్స్ మరియు పై పూత మందులు వాడి నివారించ వలెను. శుభ్రముగా కట్లు కట్టుట అవసరము. చర్మ వ్యాధులు సాధారణముగా అంటు వ్యాధులయి ఉండును.

దీర్ఘకాల చర్మవ్యాధులకు పై పూతలకంటే శారీరక స్వాస్థ్యత చేకూర్చి లోపలి నుండి పనిచేయు **అయోబిన్, ఆల్ఫోసాంగ్, రిపాంటో** వంటి మందులు వాడుట అవసరము. **అయోబిన్** రక్త శుద్ధి చేయును. **అల్ఫో సాంగ్** రక్తాన్ని వృద్ధి పరుచును. **రిపాంటో** గజ్జి లేక దురదను కలిగించు చెడు చర్మము యొక్క బిరుసును తొలిగించును. **అయొబిన్** చర్మవ్యాధుల చికిత్సలో తోడ్పడునని ఇటీవలి పరీక్షల వలన వెల్లడయినది.

## గజ్జి (స్కెబిస్)

ఇది ఒక అంటువ్యాధి

ఇందులో దురద, గోకుడువలన వాపు సంభవించును. ~~ఈ~~ వ్యాధి సోకిన వారు సామాన్య ఆరోగ్యము, మరియు శుభ్రత గురించి శ్రద్ధ వహించ వలెను. పడక బట్టలు తరచూ మార్చవలెను. వ్యాధి మరల మరలా రాకుండా పరిశుభ్రత పాటించ వలెను. బాధ కలిగించే సబ్బులు వాడరాదు. పడుకొనుటకు ముందు **హార్బో సల్ఫ్ ఒక వంతు, రిపాంటో 10 వంతులు** కలిపి చర్మానికి పైపూతగా పూసి మరుసటి రోజు కడిగివేయవలెను.

## సోరియాసిస్

ఇది ఒక మొండి వ్యాధి. సన్నటి పొరలతో కూడిన మచ్చలు శరీరములోని ఏ భాగమునందైనను కలుగ వచ్చును. చికిత్స: ఉదయము స్నానము తరువాత, రాత్రి పడుకొనుటకు ముందు **స్కిన్‌మెంట్** రాయవలెను.

## తామర (రింగ్‌వర్మ్)

ఇది ఒక చర్మ వ్యాధి. శరీరమందలి ఏ భాగమందైనను ఇది కలగ వచ్చును. చిన్న మచ్చలా ప్రారంభమై గుండ్రని ఆకారములో పెరుగుతూ పోవును. చంకల్లో, గజ్జల్లో, గదుక్రింద, తలపైన కూడా కలుగ వచ్చును. ఇది ఏర్పడిన ప్రాంతములో

వెంట్రుకలు పలుచబారి వంకులు తిరుగును. ప్రతి రోజు **స్కిన్‌మెంట్** రాసి మరుసటి రోజు కడిగి వేయవలెను.

## ఎగ్జిమా

ఇందులో దురద క్రమముగా పెరుగుతూ రానురాను చర్మము మందమై నలుపెక్కును. ఒక్కోసారి క్రిమిసంపర్కమైన చిన్న చిన్న కురుపులు కలిగి అవి పగిలి చీము కారును, ఈ స్థితిలో **అయోబిన్** మాత్రలు వేసుకుంటూ **రిపాంటో** చర్మముపైన బాగా రుద్దవలెను. లేదా **హెర్బోసల్ఫ్** మాత్రలు మింగుతూ వీటినే **రిపాంటో** తో 1:5 నిష్పత్తిలో కలిపి వ్యాధి సోకిన చోట చర్మానికి రుద్దవలెను. లేదా **హీలింగ్ డస్ట్** వెన్న లేక నెయ్యిలో కలిపి ఉదయం స్నానం తరువాత, రాత్రి పడుకునే ముందు వ్యాదిసోకిన చోట వాడిన బాధ నివారణ యగును.

## వ్యాధి లక్షణములు

చర్మము మొదట వాపుగా ఎర్రగా ప్రారంభమై చివరకు పొక్కులుగా గాని, మచ్చలుగా గాని తయారగును. ఈ పొక్కులు రసితో కూడి పగులును. ఈ భాగములో తరువాత చీము కూడా చేరవచ్చును. చివరకు గట్టి చర్యము ఏర్పడి గుల్లగా తయారగును. దురద ఎక్కువగా నుండును. దీనిని గోకుట వలన తిరిగి వ్యాది ఇతరా ప్రాంతాలకు వ్యాపించును.

**స్కిన్ మెంట్** ఈ వ్యాధిలో చాలా బాగా ఉపయోగపడును. దీర్ఘకాల చర్మవ్యాధులలో మాంసకృత్తులుగా గల ఆహారము వాడుచూ బత్తాయి పళ్ల రసము త్రాగవలెను. **ఆల్ఫో సాంగ్** మరియు విటమిన్ 'సి' దేహదౌర్బల్యతను నివారించును.

## సీత పిత్తము (ఎలర్జీ)

ఇది తరచూ ఏదైనా ఆహార పదార్థము లేదా ఔషధము శరీరమునకు పడనపుడు సంభవించును. ఈ వ్యాధిలో పడని పదార్థములు తీసుకున్నపుడు చాలా దురద కలుగును. గోకిన చోట ఎర్రని పొక్కులు లేక మచ్చలు కలుగవచ్చును. ఇది ఒక్కొక్కప్పుడు కొద్దికాలమే ఉన్నప్పటికీ మళ్ళీ మళ్ళీ రావచ్చును. శరీరమునకు పడని ఆహార పదార్థములు (ఉదా: గ్రుడ్లు, చేపలు మొదలైనవి) లేక ఔషధములు నోటితోగాని, ఇంజక్షన్ ద్వారాగానీ వాసన ద్వారాగాని సేవించుట వలన లేక కీటకములు, క్రిములు తాకడం వలన గాని సంభవించును. దీర్ఘవ్యాధి రూపములో కారణము కనిపెట్టి దానిని తొలగించే ప్రయత్నము చేయవలెను. రోగకారకములైన ఆహార పదార్థములు, పానీయములు, మరి ఏ ఇతర పడరాని పదార్థములకు దూరముగా ఉండవలెను. రోగి ఆరోగ్య పరిస్థితిని అభివృద్ధి పరచవలెను. ఏదైనా క్రిమి కీటక సంబంధ దోషములున్నట్లయితే దానికి చికిత్స చేయవలెను. శారీరక, మానసిక శ్రమ కలుగ కుండా రోగిని కాపాడవలయును. **క్లైనోటోమైన్** మాత్రలు 3 - 4 చొప్పున ప్రతి దినము వాడినచో బాధానివారణ కలుగును. **హిూమోప్లెక్స్** ఒక మాత్ర తేనెతో లేదా వేడి నీటితో వాడిన మంచి లాభకరము.

దీనితో పాటు మలబద్ధకము దూరము చేయుటకు **స్పోలాక్స్** వాడవలెను. జీర్ణశక్తి, క్రమపద్ధతిలో మలవిసర్జన పట్ల శ్రద్ధ చూపవలెను. పైన చెప్పిన మాత్రలతోపాటు **ఆల్ఫోసాంగ్** వాడిన మంచి ప్రయోజనకరముగా ఉండును.

## వ్యాధి లక్షణములు

చర్మముపై చక్రము వలె ఎర్రటి పొక్కులు ఏర్పడును. దురదగా నుండును. తీవ్రమైనచో వాపు, బొబ్బలు ఏర్పడును.

## గాయములు, కోతలు

గాయము మరియు కోతలకు వెంటనే తగురీతిలో కట్టు కట్టవలెను. దీనికొరకు **రిపాంటో** వాడుట మేలు. గాయములు చీముతో కూడుకొని ఉన్నపుడు దానిని తొలిగించి కట్టు కట్టవలెను. **హెర్బోసల్ఫ్** గాయములు మాన్పుటకు పని చేయును. ఒకవేళ గాయము మానక పుండు పడి చీము ఏర్పడినపుడు **హీలింగ్ డస్ట్** వాడుట చాలా ఉపయోగకరము. ఏ చర్మవ్యాధి అయినను విషమించినపుడు **హెూమోప్లెక్స్** పూటకు ఒక మాత్ర చొప్పున రోజుకు మూడు సార్లు వాడవలెను.

## గోరుచుట్టు (Whitlow)

ఇది ముఖ్యంగా బొటన వ్రేలికి వచ్చు తీవ్రమైన బాధతో కూడిన వాపు. క్రిమి దోషమువలన విస్తరించి తీవ్ర బాధ కలిగించిన పక్షములో శస్త్ర చికిత్స చేయవలెను. బత్తాయి మొదలగు పండ్ల రసములు వాడవలెను.

## ఎముకల వ్యాధులు (Rickets Osteomalacia)

ఈ వ్యాధి విటమిన్ 'డి' లోపము వలన, క్యాల్షియం శరీరములో సరిగా ఇమడక పోవుట వలన కలుగును. ఇది పసిబిడ్డలలో పెరుగు దశలో సాధారణముగా కనపడును. గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులలో ఆహార లోపము వలన ఈ వ్యాది వచ్చుట వలన ఎముకలు వంకర తిరిగి పోవును. సూర్యరశ్మి సోకని ప్రదేశములలో కూడా ఈ వ్యాధి కలుగును. బిడ్డలకు ప్రారంభ లక్షణములు చిరాకు, తల మునుగునట్లు చెమట, అల్లరి, ఎముకల చివరి భాగములు మొద్దుబారుట, పళ్లు (దంతములు) ఆలశ్యముగా వచ్చుట, ఆలశ్యముగా నడుచుట, పొట్ట లావు, కాళ్లు వంకర, మోకాళ్ళు కొట్టుకొనుట మొదలగు లక్షణములుండును. **ఆల్ఫోసాంగు**మరియు **ఆల్ఫో కాల్** లో క్యాల్షియం ఉన్నందున ఈ వ్యాధిలో ఇవి చాలా ఉపయోగపడును. రోజు 2 సార్లు పాలతో ఇవ్వవలెను. తల్లి పాలు లేని పిల్లలకు ఇది చాలా అవసరము.

## వ్యాధి లక్షణములు

రాత్రిపూట అశాంతి, తలగడ తడిసిపోవునట్లు చెమట పట్టుట, చీకాకు, ఎముకల చివర లాగుట, బొద్దుగా నుండుట,పళ్లు (దంతములు) ఆలశ్యముగా వచ్చుట, ఆలశ్యముగా నడుచుట, పొట్ట లావు, కాళ్లు వంకర, మోకాళ్ళు కొట్టుకొనుట. పెరుగుదల సహజ క్రమములో పుండదు

## పుంస్త్వము, ఇంద్రియ సుఖము, స్ఖలనము

ఇంద్రియ సుఖము లేక కామవాంఛ ప్రాణి సహజమైనది. స్త్రీ పురుషులు స్వేచ్ఛగా ధర్మబద్ధముగా అనుభవించవచ్చు. అది ఇద్దరికి ఆరోగ్యదాయకము. అతిగాను, అసహజముగాను తీర్చుకొను పద్ధతులు పుంస్త్వ శక్తికి హాని కలిగించుచు మానసికమైన బలహీనతను కలిగించును.

ఇది శారీరకంగాను, నరముల బలహీనత వలన మానసిక కారణముల వలన రావచ్చును. లేక అంటువ్యాధుల వలన ఇతర విధమైన వికార స్థితివలన కలుగవచ్చు. అజీర్ణము, కాలేయదోషము, సుఖరోగముల (గనేరియా, సిఫ్లిన్ వంటివి) వలన ఇవి కలుగవచ్చు.

రోగి వ్యాధికి కారణములు, అతని చరిత్రను క్రమపద్ధతిలో పరిశీలించినపుడు తెలియును.పుంస్త్వశక్తికి పోషకాహారము ప్రాధాన్యము కలదు. అజీర్ణ దోషములను తొలగించవలయును. రోగి సరియైన శారీర పరిశ్రమ చేయవలయును. ధర్మబద్ధమైన ఇంద్రియ వాంఛను నెరవేర్చు కొనవలయును. సెంజైను ప్రధాన ఔషధము. అది ఇంద్రియ శక్తిని ఉత్తేజపరచును. దినమునకు మూడుసార్లు రెండు బిళ్ళల చొప్పున వాడవలెను. నరముల అలసట బలహీనతకు విటెస్సాన్ ఇవ్వవచ్చు. ఆల్బోసాంగును టానిక్కుగా ఉదయము మరియు సాయంకాలము పాలతో గ్రహించవచ్చును.

రాత్రులందు వారమునకొకసారి ఇంద్రియ స్కలనమైనచో గాభరా పడనవసరము లేదు. అది యవ్వన మందు దురభ్యాసమునకు లోనైన వారిలోను, ఆరోగ్యము చెడినవారిలోను జబ్బుగా పరిణమించును, ఈ సందర్భాలలో నిరుత్సాహ పడవలసిన అవసరము లేదు. చల్ల, నిమ్మరసము, బత్తాయి పండ్లరసము క్రమముగా గ్రహించుట వలన మాంసాహారమును తాత్కాలికముగా గ్రహింపకుండుట వలన దీనిని నివారింప వచ్చును. రోగి మద్యపానము చేయరాదు. ప్రొద్దున పాలతో ఆల్బోసాంగు వాడవలెను. పడుకొనుటకు ముందు నెవోస్ ఒకటి రెండు బిళ్ళలు గ్రహించవలెను. మలబద్ధకము కలుగకుండ జాగ్రతపడవలెను.

**మూత్రములో ధాతునష్టము, వీర్యనష్టము** Phosphatorrehea or Spearmatorreheas

మూత్రములో సాధారణముగా ఫాస్ఫేట్ అను లవణ పదార్థముండును. ఇది అమితంగా వున్నప్పుడు మూత్రము యొక్క రూపము, రంగు, వాసన మారును. ఇందులకు కారణము ధాతునష్టము లేక వీర్యనష్టమని తెలుసుకొని ఉపచారము చేయుట మేలు. విటెస్సాన్ మాత్ర రెండు లేక మూడుసార్లు నెవోస్ బిళ్ళలతో కలిపి పడుకోవడానికి ముందు వాడిన ఫాస్పేట్ పరిమాణము తగ్గను. మజ్జిగ పళ్ళరసము 'సెన్‌జైన్' చిన్న పరిమాణములో ఇచ్చిన నపుంసకత్వముతో సంబంధించిన వీర్యనష్టమును తొలగించును.

## **శిశువు లేక పసిబిడ్డల చికిత్స** Treatment of Babies & Children

వీరి చికిత్స గర్భిణీ స్త్రీల శిక్షణతో ప్రారంభమగును. వీరు ముందు తమ అలవాట్లను చక్కబరచుకొనవలెను. వీరికి సరి అయిన ఆహారము, వ్యాయయము కావలెను. వీరు పుచ్చుకొన్న ఆహారము సరిగా జీర్ణము అగునట్లు చూడవలెను. వీరికి శారీరక, మానసిక అలసట రాకూడదు. ఉద్రేక పరిస్థితులు రానియ్యకూడదు. మొదటి 3 మాసములు వరకు ఏ ఔషధము ఇయ్యాకూడదు. ఇచ్చిన పక్షమున వికార రూపమైన శిశువు జన్మించే అవకాశము కలదు. గర్భవృద్ధి నిమిత్తమై క్యాల్షియం, ఐరన్, ఫాలిక్ ఆసిడ్ కలిపిన మందులు అవసరము. ఆల్ఫోసాంగు చాలా ఉపయోగకరమైన మందు. దీనిని ఆరు మాసముల తర్వాత ఇతర టానిక్‌లతో కలిపి వాడవచ్చును. పసిబిడ్డ ఉనికి తల్లిదండ్రుల శరీర దారుఢ్యత, గర్భిణిగా వున్నపుడు తీసుకొనె మందులు, అప్పుడు సోకిన వ్యాధులు వాని చికిత్స గురించి వాడిన మందులు ప్రభావముపై ఆధారపడును. నెలలు నిండకముందే జన్మించిన శిశువు విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. వీరి అవయవములు సరిగా పెంపొందనందు వలన, వారి దిన చర్యలో అభ్యంతరము కలుగుటయే కాక అనేక కాంప్లికేషన్స్ కలుగును. వీరి ఔషధ మోతాదు వారి శరీరము యొక్క బరువును బట్టి తెల్చవలెను. లేకున్న సాధారణ మోతాదుకన్న తక్కువగానే ఇవ్వవలెను. పసిబిడ్డలకు క్రిమిసంబంధించిన వ్యాధి చాలా తొందరగా

సోకును. కనుక జాగ్రత్తగా నుండవలెను. వీరు విరేచన ఔషధం (ఆమువం), మంచిగా ఓర్చుకొనగలరు.

పాలిచ్చేతల్లి పసిబిడ్డలకు మల మూత్ర విసర్జన సరిగా ఉండునట్లు చూడవలెను. సులభముగా జీర్ణమగు పదార్థములను భుజింప చేసి, వాంతులు, విరేచనములు లేక ఇతర వ్యాధులు రాకుండ జాగ్రత్త పరుచవలెను. అనగా అమ్మవారు, మశూచిక, పోలియో, కోరింతదగ్గు, పెరిగే దశలో క్రిమిదోష వ్యాధులు పసిబిడ్డలకు సంభవిస్తే వారి పెరుగుదల స్థంభించిపోవును. కావున ఇటువంటి సందర్భములో వెంటనే ఉపచారము చేయుట ముఖ్యము. వీనిని చిన్నవయసులోనే సరి అయిన టీకాలు, మందులు ఇచ్చి నిరోధించవచ్చును.

పెరిగే బిడ్డలకు కూడ గర్భిణీ స్త్రీల వలె విటమినులు మరియు సులభంగా జీర్ణమయ్యే ఆహార పదార్థములు అవసరము. ఆల్ఫోసాంగు శరీరములో ఎముకలను వృద్ధిపరచుటలో తోడ్పడును కనుక ఇది పెరిగే బిడ్డలకు వాడుట మంచిది. మలబద్ధకమును దూరము చేయుటకు స్పోలెక్స్ మరియు జీర్ణశక్తిని పెంపొందించుటకు సాల్ఫాస్ వాడవలెను. **బయోసాల్** పసిబిడ్డలకు కడుపుబ్బరముగా వున్నప్పుడు వాడిన వాయువును తొలగించి బాధ నివారించును. ఆకలి మందగించినపుడు **హెర్‌బిటార్స్**తో చికిత్స చేయవలెను. చలిజ్వరము (మలేరియా) వలన కాలేయవ్యాధి సంభవిస్తే **కైనోటోమైన్** చిన్న మోతాదులో వాడి నివారించవచ్చును.

## Dentition

పసిబిడ్డలకు సుమారు 6వ మాసమందు పళ్ళురావడము ప్రారంభమగును. బలహీనతగల శిశువులకిది యొక్క క్లిష్ట పరిస్థితిగా తలంచ వలెను. వీరు ఈ సందర్భములో వాంతులు విరేచనములతో బాధ పడుదురు. నిర్ణీత సమయములో పళ్ళు రానట్లయితే ఇటువంటి బాలలకు **అల్ఫోసాంగు** చాల ప్రత్యేకమైన ఔషధంగా భావించవలెను. పసిబిడ్డలకు పెరిగేదశలో ఇది చాల ఉపయోగకరము. పోషక పదార్థములు లోపించిన వీరిని దోషపూరితమైన దంతములు కలుగును. పిల్లల తల్లులు తమ పిల్లల ఆరోగ్య విషయముపై ముఖ్యముగా దంతముల విషయముపై తగు శ్రద్ధ వహించుట మేలు. **(సాల్ఫాన్)** దంతములు వచ్చే సమయమందు వాడుట ఉపయోగకరము. నొప్పి నివారణకై వాడవచ్చును. పసిబిడ్డలు చీదర చేస్తుంటే లేక చీకాకుగా నుంటే **విటెస్పాన్** వాడవలెను.

## Bleeding

రక్తస్రావము ముక్కు బెదురుట లేక అరిసెమొలలు లేక గర్భ వ్యాధుల వలన కలుగవచ్చును. రక్తస్రావము అమితవముగా ఉన్నట్లయితే స్పృహ తప్పిపోవచ్చును. దీనిని నిరోధించుటకై **విటెస్పాన్** వాడి కొంత వరకు ఉపశమనము కలిగించవచ్చును. చినియంకో రక్తస్రావమునకు ప్రత్యేక ఔషధంగా వాడవలెను.

## Ear Infection

చెవికి సంబంధించిన వ్యాధులు రెండు విధములు. బయటి

చెవివ్యాధి, మరియు చెవి లోపలి భాగమునందుద్భ వించె వ్యాధి.

బయటి చెవి వ్యాధులకు తరచుగా చుక్కల మందు లేక చూర్ణము క్రిమి నివారణ నిమిత్తమై వాటి చికిత్స చేయుదురు. **హీలింగ్ డస్ట్** పొడరు ఇందులో చాలా ఉపయోగకరమైనది.

## చెవిలో చీము (Middle Ear Infection)

చెవి పోటుతో జ్వరము తీవ్ర దశగాను, చెవిలో చీము దీర్ఘవ్యాధి గాను భావించవలెను. ఇది పసిబిడ్డలకు తరచుగా కలగు వ్యాధి. చెవిపోటు తాత్కాలిక నివారణకై డెసిల్ ఉపయోగపడును. చెవిపొరకు రంధ్రం పడి చీము ప్రవహించి దుర్వాసన కలుగు దీర్ఘదశలో చెవుడు సంభవింప వచ్చును. ~~ఈ~~ అవస్థ (దశ)లో యాంటిబయోటిక్ మందులను చెవిలో చుక్కల మందులు వాడవలెను. **ఎంట్రాప్స్** చుక్కల మందు రోజుకు రెండు సార్లు మరియు **హెూమోప్లెక్స్** మాత్రలు రోజుకు 4 సార్లు వాడవలెను. **ఎంట్రాప్స్**తో పుక్కిలించి గొంతు శుభ్రము చేయుట అవసరము. శరీరారోగ్యత విషయముపై శ్రద్ధ వహించి బలహీనత దూరము చేయుటకు **ఆల్ఫోసాంగు** వాడవలెను.

## నేత్రవ్యాధులు

**రాస్‌జెంట్**ను కాచి చల్లార్చిన నీరు లేక వేడి నీటిలోగాని కలిపి కంటి వాపు నేత్ర బిందువులుగా ఉపయోగించ వచ్చును. ఎక్కువగా నొప్పి ఉన్న ఎడల **చినియంకో** కడుపులోనికి ఇవ్వవలెను.

## స్త్రీల వ్యాధులు

గర్భకోశమునకు చెందిన వ్యాధులు, అనగా గర్భకోశము, అండాశయము, జననాంగమునకు సంబంధించివ్యాధులు.

ఈ వ్యాధులు హార్మోనులు క్రమము తప్పుట వలన లేదా పైన చెప్పిన అవచములలో కలుగు చెడుపు వలన లేక, క్రమము తప్పిన బహిష్టు వలన ఏర్పడును. ఇవి స్త్రీలకు యుక్తవయసు వచ్చినప్పటి నుంచి ప్రారంభించి యవ్వన, ప్రౌఢ దశల వరకు (బహిష్టు దశ ఆగిపోయిన తర్వాత కూడ) కలుగవచ్చును. బహిష్టు ఆగిన తర్వాత కలుగు లక్షణములను తగిన హార్మోనుకల ఔషధములనిచ్చి తొలగించవచ్చును.

**ఋతుస్రావము**

ఇవి అమితముగను, స్వల్పముగను, క్రమముతప్పి, నొప్పిలేక, నొప్పితో కూడి కలుగవచ్చును. దీనికి కారణములను గుర్తించి తగిన చికిత్స చేయుట యుక్తము.

**ఋతుశూల**

ఋతుస్రావ సమయమున నొప్పి కలుగుట సాధారణముగ అవయవమునకు సంబంధించిన వ్యాధికంటె మానసిక కారణము వలననే కలుగును. తరుచుగ సంతానోత్పత్తితో ఇది తగ్గును. తెరలు తెరలుగా వచ్చు నొప్పికి **బ్రహ్మడీన్** మందు ప్రత్యేకముగా పనిచేయును. సత్వరముగ నొప్పి తొలగి గుణమునిచ్చుటకు మూడు నాలుగుగంటలకొకసారి **విటస్పాన్** బిళ్ళలు వాడవచ్చును. తీవ్రదశలో

**చినియంకో** లేక **అమిగ్లియా** వాడుట శ్రేయస్కరము.

రక్తక్షీణత, మలబద్ధకము ఉన్నచో వారికి ,చికిత్స చేయుచు సాధారణ ఆరోగ్యమును కాపాడుచుండవలయును.

## ఋతుబద్ధకము - అమెనోరియా

ఋతుస్రావము స్వల్పముగా కలుగును. **ఆరేటినమ్** దీనికి ప్రత్యేకమైన ఔషధము. ఒకటి రెండు మాత్రలు మూడుసార్లు వాడుట మంచిది.

అతిస్రావము - **మెనోరేజియా**

అకాలస్రావము - **మెట్రోరేజియా**

వీటికి "**చినయంకో**" తగిన ఔషధము. పొత్తికడుపులో నొప్పికి పైకి **రబ్జాన్** రుద్దవలయును.

## శ్వేతప్రదరము - లుకోరియా

దీనికి సరియైన కారణము తెలియదు. ఇది సాధారణముగ జీర్ణశక్తి లోపముచే కలుగవచ్చును. **ఆల్ఫోసాంగు** శక్తిని పెంచుటకు తోడ్పడును. **ఆల్ఫోసాంగు** శక్తిని పెంచుటకు తోడ్పడును. సామాన్య దశలో **బ్రహ్మీడిన్** వాడవలెను. తీవ్రదశలో **ఆరాటినమ్, చినియం-కో** కలిపి వాడవలెను. తెల్ల బట్ట సఖవ్యాధుల వల్ల కూడా కలగవచ్చును. ఇటువంటి వాటిలో యాంటీ సెప్టిక్ మందులటో జననాంగములను శుభ్రపరిచి కడుపులోనికి **ఆయోబిన్** మాత్రలు వాడవలెను.

## వ్యాధి లక్షణములు

వ్యాధి గ్రస్తురాలైన స్త్రీ జననాంగము నుండి తెల్లటి స్రావము స్రవించును. అది పలుచగా నుండ వచ్చును లేదా చీముతో కలిసి ఉండవచ్చును. సాధారణముగా అది బలహీనత వలన కలుగును. నరముల బలహీనత మహిళల్లో ఇది కలుగును.

## గర్భిణి

సాధారణముగా గర్భిణీ స్త్రీలలో పోషకాహార ఆవశ్యకత వుండును. ఈ దశలో **ఆల్ఫోవిట్** మరియు **ఆల్ఫోసాంగు** గర్భిణీస్త్రీ మరియు గర్భస్థ శిశువు యొక్క ఆరోగ్యాభివృద్ధికి తోడ్పడును. పాలిచ్చు తల్లికి కూడా ఈ మందులు వాడవచ్చును.

## ప్రసవము

ప్రసవము కొన్ని సమయములలో చాలా బాధాకరముగా నుండవచ్చును. సుఖ ప్రసవము కొరకు **ఆరాటినమ్** చాలా సహాయ పడును. నొప్పులు ఆగిపోయినచో నొప్పులు కలిగించి ప్రసవమునకు తోడ్పడును. ఉదయము **ఆరాటినమ్,**సాయంకాలం **చినియంకో** ఒక మాత్ర చొప్పున వాడవలయును. **విటెస్పాన్** ప్రసవ బాధను తగ్గించి సుఖ ప్రసవానికి తోడ్పడును. ప్రసవానంతరము స్రావము అధికమైనచో **చినియంకో** వాడవలెను. ఇది తరువాత వచ్చు పాల జ్వరమునకు కూడా బాగుగా పనిచేయును. బాలింత జ్వరమునకు ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. చికిత్స చేయనిచో క్షయ కలగు ప్రమాదము కలదు.

## జ్వరములు

అనేక కారణముల వలన జ్వరము రావచ్చును. ఉదా: ఎండ దెబ్బ వలన వచ్చు జ్వరమునకు విశ్రాంతి అవసరము. వీరికి పళ్ల రసము, నీరు ఎక్కువగా ఇవ్వ వలెను. ఇన్‌ఫ్లూయెంజా జ్వరము **డెసిల్** మాత్రలతో తగ్గును. శరీరములోని కండరములకు లేక నరములకు సంబంధించిన నొప్పులు మరియు జ్వరమునకు ఇది ఉపయోగపడును. వాతపు కీళ్ల నొప్పులతో కలిగిన జ్వరములకు డెసిల్ ఉపయోగపడును. దీని వలన జ్వరము మరియు నొప్పులు తగ్గును.

## ఇన్‌ఫ్లూయెంజా వ్యాధి లక్షణములు

హఠాత్తుగా విపరీతమైన నడుము నొప్పి, వళ్లు నొప్పులు, జలుబు వచ్చును. జ్వరముతో పక్క కుదరదు. బలహీనముగా నుండును. 2 నుండి 4 రోజులకు గాని జ్వరము తగ్గును. బాధ మాత్రము కొన్నాళ్లపాటు ఉండును. సరియైన విశ్రాంతి తీసుకొనక పోయిన జ్వరము మరల రావచ్చును.

## తలనొప్పి

అనేక విధములైన వ్యాధులలో తలనొప్పి యుండవచ్చును. ఇది కొద్దిగా లేదా తీవ్రముగా ఉండవచ్చును. సాధరణముగా జ్వరము లేదా జలుబు ప్రారంభ దశలో తేలికైన తలనొప్పి లేదా తీవ్రమైన తల నొప్పి రావచ్చును. మలబద్ధకము, పార్శ్వపు నొప్పి, రక్తపు పోటు, చెవి వ్యాధులు, దంతాల సమస్యలు, రక్తహీనత, బలహీనత,

మూత్రపిండాల వ్యాధులు మొదలగు వాటి వలన కూడా తలనొప్పి వచ్చును. ముఖ్యముగా కారణము గుర్తించి తగు చికిత్స చేయవలెను. **డెసిల్** తలనొప్పి నివారణకు ప్రత్యేకంగా ఇవ్వవలయును. తలపై **రబ్జాన్** రాసిన నొప్పి కొంతవరకు తగ్గును. **విటెస్పాన్** పడుకునే ముందు వాడిన నిదుర బాగుగా పట్టును.

## రక్తపు పోటు

ఇది సాధారణముగా వృద్ధాప్యములో లేక 40 సంవత్సరాలు వయసు పైబడిన వారికి వచ్చును. ఒక్కొక్కప్పుడు గర్భిణీ స్త్రీలకు (టాక్సేమియా ఆఫ్ ప్రగ్నెన్సీ) కలుగును. రక్తపు పోటు కలవారికి తలనొప్పి, దిమ్ము, ఆయాసము, గుండెదడ, నిద్రపట్టక పోవుట, చీరాకు మొదలగు లక్షణములు ఉండును. గుండె, మూత్ర పిండముల పనిపై దుష్ప్రబావము కలిగించుటయేగాక పక్షవాతము, అంధత్వము కలుగు ప్రమాదము ఉండును. విపరీత పరిస్థితిలో ఆసుపత్రిలో చేర్చి చికిత్స చేయుట మేలు. ఒక్కొక్కప్పుడు చిన్న వయసు కలవారికి కూడా రక్తపోటు వ్యాధి రావచ్చును. వీరికి సాధారణముగా మూత్రపిండాలవ్యాధి కలిగి యుండును. ఇది చాలా ప్రమాదకరమైనది. మానసిక వ్యాధుల వలన కూడా రక్తపు పోటు అధికము కావచ్చును. వీరికి మాత్రము రక్తపు పోటు తగ్గించు ఔషధము ఇవ్వకూడదు. దానికి బదులు **విటెస్పాన్** ఒక మాత్ర రోజుకు మూడు సార్లు ఇచ్చిన ఆందోళన, మానసిక వ్యధ తగ్గును, రక్తపు పోటు తగ్గినను, హెచ్చినను అన్ని సమయములందు **ఆల్ఫోసాంగు** టానిక్‌గా ఇవ్వ వచ్చును. మలబద్ధకానికి **స్పోలాక్స్** వలన తగ్గించ వచ్చును. ఆహారములో ఉప్పు తగ్గించుట మంచిది.

కాఫీ, టీ, కల్లు, సారాయి పనికి రాదు. బత్తాయి పండ్ల రసము, భోజన సమయమున నీరు త్రాగక భోజనానంతరం అరగంట తర్వాత త్రాగుట, రక్తపు పోటును కొంత వరకు అదుపులో నుంచును. ఇటువంటి ఆహారము, గుండె, మూత్రపిండము, కాలేయమునకు సంబంధించిన నంజు వ్యాధులలతో కూడా ఉపయోగపడును. పండ్ల రసము కూడా ఆహారముగా ఉపయోగపడుచు మలబద్ధకమును తగ్గించి మూత్రమును అధికము చేయును. దీని వలన రక్తపోటు తగ్గును.

## కామల లేక కామెరలు (జాండిస్)

ఈ వ్యాధి జ్వరము మరియు దురదతో ఆరంభమగును. కళ్లు మరియు చర్మము పచ్చబడి యుండి విరేచనము తెల్ల మట్టి రంగులో, మూత్రము ముదురు పసుపు రంగులో ఉండును. ఆకలి మందగించును. నాడి మందముగా ఉండును. కాలేయ స్థానమైన కుడి భాగములో బరువుగా ఉండి నొప్పిగా ఉండును. అస్వస్థతగా ఉండును. నిద్రలేచు సరికి నీరసము దీని లక్షణములు. ఇది వైరస్ వలన కలుగు అంటు వ్యాధి.

## వ్యాధి లక్షణములు

ఉదయము నిద్ర లేచుసరికి నీరసము తలనొప్పి, ఆకలి మందగించుట, శరీరము, కళ్లు పచ్చబడుట, విరేచనము మట్టి రంగులో, మూత్రము పిత్తము వలన ముదురు రంగులో

నుండును. విరేచనము లేకున్న మలబద్దకము, నాడి మందగ నుండును. ప్రారంభములో కొంచెము జ్వరము, ఒక విధమైన బద్ధకము, పొట్ట కుడు బాగములో బురువుగా నుండుట.

**చికిత్స**

కామెర్ల వ్యాధి ఎంత సామాన్యమైందో అంత కష్టతరము. అందుకే మొదటి దశలోనే రోగమును గుర్తించి తక్షణమే తగిన చికిత్స చేయుట చాలా అవసరము. ఇతరులకు ఇది వ్యాపించకుండా నివారించుటకు ప్రయత్నము చేయవలెను. నీరు మరియు ఆహార పదార్థములను పరిశుభ్రముగా నుంచి వాడుట ముఖ్యముగా గుర్తింపనగును. క్లోరినేటెడ్ నీరు అనగా కొళాయి నీరులో ఈ క్రిములు నశించవు. కావున నీటిని కాచి చల్లార్చి త్రాగుట మంచిది. సూక్ష్మ క్రిములు, ఎలిక పాములు, క్యాన్సరు, రాళ్లు లేక ఇతర కాలేయ వ్యాధుల వలన కూడా పిత్తనాళములు నిరోధింపబడి కామెర్లు కలుగును.

సిరోసిస్(కాలేయము పెరుగుట) లేక క్యాన్సర్‌కు తగిన చికిత్స కష్టము. కొన్ని ఔషధముల ప్రభావము వలన కూడా కామెర్లు కలుగవచ్చును. కామెర్లు చికిత్సతో రాబోయే వికారములను ఆపుట వైద్యుని ముఖ్య ధర్మము. **కైనోటోమైన్** ఒక మాత్ర రోజుకు మూడు సార్లు ఈయవలెను. పసిబిడ్డలకు మోతాదు తగ్గించవలెను. **హెర్బిటార్స్**ను పడుకొనుటకు ముందు ఇచ్చిన ప్రయోజనకరముగా

నుండును. బత్తాయి పండ్ల రసము, మంచినీరు ఎక్కువగా త్రాగుట వలన రోగ నివారణలో తోడ్పడును. ఈ వ్యాధిలో కొవ్వు పదార్థములు తీసుకొనుట నిషేధము. గేదె పాల బదులు పౌడరు పాలు (మీగడ లేని పాలు) లేక మజ్జిగ వాడవలెను. **అల్లోపాంగు** కోలుకొను సమయమున, ఆతరువాత కూడా కొన్నాళ్ల వరకు వాడుట మంచిది. పైన చెప్పిన పథ్యముతో పాటు రోగికి విశ్రాంతి అవసరము.

## మూత్రపిండాల శూల Renal Colic

ఇది తెరలు తెరలుగా వచ్చు మూత్ర పిండాలకు సంబంధించిన నొప్పి. ఇందులో నడుములో నొప్పి మొదలై అది ముందు వైపు కు కానీ, లేక మూత్రాశయము వైపుకు కానీ ప్రాకును. సాధారణముగా సన్నని ఇసుక వంటి రాతి కణములు మూత్రనాళము నుండి జారి మూత్రాశయములో నిలిచి పోవచ్చును. ఇవి చిన్నవైనపుడు మూత్ర విసర్జనలో బైటికి వెడలి పోవును. పెద్దవిగా నున్నపుడు మూత్రనాళమునకు అడ్డుపడుటయో, లేక కష్టముగా శూల(నొప్పి) కలిగించి బైట పడుటయో జరుగును. మూత్రము వెడలు సమయములో కటిస్థానమున నొప్పి కలిగి యుండి శూల కలిగించి మూత్రములో రక్తము కనుపించ వచ్చును. రాయి జారుట ప్రారంభించినపుడు భరింపరాని నొప్పి , బాధ కలుగును. కొన్ని సమయములలో నొప్పి భరించలేక రోగి క్రిందపడి దొర్లును. కొంత సమయము తర్వాత రాయి బైట పడినంతనే

హఠాత్తుగా బాధ తగ్గును. రాళ్లు పెద్దవిగా నున్నపుడు ఎక్స్ రేలో కనిపించును. అప్పుడు రోగికి ఆపరేషను అవసరమగును. సర్జను దగ్గరికి పంపవలెను. ఆహార దోషము మరియు మూత్రాశయములో కొన్ని క్రిమి దోషముల వలన ఈ రాళ్లు ఏర్పడును. రాయి ఒకసారి బైటికి వెళ్లి పోయిన తరువాత అది మరల ఏర్పడే అవకాశము ఉండును. దీనిని నివారించుటకు ఆహార నియమములు పాటించవలెను. మజ్జిగ, నిమ్మరసము, బత్తాయి లేక కమలా పండ్ల రసము ఒకటి తరువాత ఒకటి మార్చి మార్చి ఇచ్చుట వలన ఉన్న రాళ్లు పడిపోవుటయే గాక కొత్తగా రాళ్లు ఏర్పడకుండా నివారించును. **తురాయి-కో** దీని ముఖ్యమైన ఔషధము. దీనివలన మూత్రములో అల్బుమన్ విసర్జన తగ్గును. నడుములో, వెన్నులో నొప్పి నివారించటకై **తురాయికో** ఇచ్చుట మంచిది. నడుపైన **రబ్జాన్** తో మసాజ్ చేయుట వలన బాధ ఉపశమించును.

## వ్యాధి లక్షణములు

రెప్పల క్రింద వాపు, సాధారణముగా మూత్రము తక్కువగా వచ్చుట, మూత్రములో ధాతువు (అల్బుమిన్) కనబడును. నడుము నొప్పి, ఆకలి మందగించుట, తల నొప్పి ఉండును.

## నోరు, నాలుక, పండ్ల (Mouth, Tongue and Teeth) కు సంబంధించిన వ్యాధులు

నోటికి సంబంధించిన జబ్బులు సాధారణముగా కడుపు

లోని జబ్బుల వలన కలుగును. అనగా అవి అజీర్ణ వ్యాధి వలన కలుగును. నోటి పూత వచ్చినపుడు **ఎం(ట్రాప్స్** తో పుక్కిలించవలెను. చిన్న పిల్లలకు ఇందులో కొద్దిగా చక్కెర కలిపి పుక్కిలింపజేయవలెను.

జీర్ణ శక్తి సరిగా లేకపోవుట వల్లనే పళ్ళు, చిగుళ్ళు పాడగును. వీటిని నివారించుటకు ఔషధీకృత దంత చూర్ణము (మెడికేటెడ్ టూత్ పౌడర్) వాడవలెను. దీని వల్ల పళ్లు పీకించవలసిన అవసరము ఏర్పడదు. పళ్లు కూడా గట్టి పడును.

## చిగుళ్లలో చీము (Pyotthoea)

చిగురు, దంతము కలియు ప్రదేశములో ఇది నెమ్మదిగా చిన్న పుండు వలె ఇది ప్రారంభమగును. క్రమంగా చిగుళ్లు పైకి పోయి పళ్లు కదులుట ప్రారంభమగును. దీంతో నోటిలో దుర్వాసన బయలుదేరును. ఈ వ్యాధి వలన పళ్లు కదిలి సరిగా నమలలేక పోవుట వలన అజీర్తి వ్యాధి వచ్చుటయేగాక, ఈ చీము కడుపులోకి పోయి జీర్ణమగుట వలన శరీర ఆరోగ్యము కూడా చెడును. మా దంత చూర్ణము ఇట్టివి కలుగ కుండా నివారించును. ఆహారము తీసుకున్న వెంటనే పళ్ల పొడితో పళ్ళు శుభ్రము చేయుట మంచిది. పళ్లు ఊడిపోవు స్థితితో **ఎం(ట్రాప్స్** వాడిన ఈ జబ్బు నివారించుట సులభమగును. జీర్ణము, సాధారణ ఆరోగ్యము సరిగా నుండునటుల చూసుకొన వలెను.

## గొంతు (Throat)

గొంతు జీర్ణకోశమునకు సంబంధము కలిగి యుండును.గొంతులో నస, పొక్కుట, పూయుట ఉన్న ఎడల **ఎన్ట్రాప్స్** రోజుకు 2 లేదా 3 సార్లు పుక్కిలించ వలెను. **డెసిల్** కూడా వాడుట మంచిది. గొంతు సమస్య నవామేహము వలన స్పష్టముగా తెలిసినపుడు **అయోబిన్** వాడవలెను

## పంటి నొప్పి, చిగుళ్ల వాపు (Toothache & Gum Boil)

పంటి నొప్పి, చిగుళ్ల వాపును **డెసిల్** ద్వారా నివారించ వచ్చును. చిగురు వాపులో **ఎంట్రాప్స్** వాడితే నొప్పి, వాపు రెండూ తగ్గును. ఒక వేళ దీనివలన త్వరితముగా గుణము కనపడని ఎడల **విటెస్సాన్** ఇచ్చి ఉపశమింపజేయ వచ్చును. మలబద్ధము కూడా ఉన్నపుడు **స్పోలాక్స్ తో పాటు ఔషధీకృత దంత చూర్ణము** ఉదయము మరియు రాత్రి పడుకునే ముందు వాడవలయును. విటమిన్-సి, పళ్ల రసాలు ప్రతి దినము తీసుకొనవలెను, క్రిమి దోషములకు కూడా ఉన్నయెడల వాటి నివారణకు అవసరమైన మందులు వాడవలెను.

## ముక్కు

ముక్కు పడిశెము (జలుబు) వంటి వ్యాధి ఒక్కోక్కప్పుడు చాలా బాధించును. ఈ స్థితిలో శ్వాస అడకపోవడం మరియు టాన్సిల్స్ లేక పార్శ్వపు నొప్పి వంటి వ్యాధులు సంబవించ వచ్చును. ఈ పరిస్థితుల్లో **ఎంట్రాప్స్** రోజుకు 3 సార్లు వాడిన దీర్ఘ వ్యాధి

బారినుండి కూడా నివారణ కలుగును, ఒక వేళ మలబద్ధము కూడా ఉన్నయెడల దానితో పాటు **స్పోలాక్స్** వాడవలెను. అదే విదంగా శ్వాసకోశములకు సంబంధించి ఉచ్ఛ్వాస, నిశ్వాస వ్యాయామము రోజు ఉదయము, సాయంత్రము 5 నిముషలముల పాటు చేయవలెను. ఆహార నియమములు పాటించవలెను.

## మొలలు (Piles)

గుదములో గాట్లు పడినపుడు మొలలుగా భావించి ఉపచారము చేస్తున్నారు. కనుక మొదట వ్యాధిని సరిగా గుర్తించవలెను. సక్రమంగా ప్రతి దినము విరేచనానికి పోకుండా మలబద్ధకముతో బాధపడుట, నీరు తక్కువగా త్రాగుట, విరేచన సమయములో ముడ్డిలేక ప్రేవులపై వత్తిడి తెస్తూ బాధపడుట లేక రాళ్ల వలె గట్టిబడిన మల విసర్జన మగుట మొదలగు కారణముల వలన మొలలు కావచ్చును. ఆ తదుపరి ప్రత్యేక రక్తనాళములు గాయపడి తీవ్ర స్రావముగా వచ్చును. మొలలు లోపల ఉన్నంత కాలము ప్రేవులలో ఒక బరువుతనము, బైటకువెళ్లునపుడు నొప్పి, గాయపడి రక్త స్రావము అయినపుడు తీవ్ర పరిస్థితి ఏర్పడును. దీర్ఘ కాలపు మొలల వలన రక్త హీనత కలుగును.

## వ్యాధి లక్షణములు

బయటకు కనిపించని మొలలు. ఇవి చిన్నవిగను, గట్టిగను, వాచి యుండును. ఎర్రబడి నొప్పి చేయును. లోనలి మొలలు:

విరేచనమగునపుడు ఆసనము బరువగా నుండుట, విసర్జన సమయమున మొల ఎక్కువ బాధ కలిగించును. రక్త స్రావమైనచో బాధ అధికమగును.

## బైటకు కనిపించు మొలలు ( External Piles)

బైటకు కనిపించు మొలలు సాధారణముగా చిన్నవిగను, ఒక్కోక్కప్పుడు పెరిగి పెద్దవిగను అగును. వీని మధ్యగల రక్తానాళములలో రక్తము గడ్డకట్టి వాచి చాలా బాధ కలిగించును. ఇది ఆసనము చుట్టు ఏర్పడ వచ్చును. ఈ స్థితిలో యాంటి బయోటిక్ ఔషదముల వాడుట మరియు శస్త్ర చికిత్స చేయుట అవసరము. కేవలం రక్తస్రావము అరికట్టుటలతో చికిత్స పూర్తి కాదు. విషమించిన స్థితికల మొలలు మూడవ లేక నాలుగవ దశ (అనగా మెలలు ఆసనము బైటికి వచ్చు లోనికి పోని స్థితి) కలిగినపుడు చాలా బాధకలుగును. కనుక దీనికి శస్త్ర చికిత్స తప్ప వేరు మార్గము లేదు. ప్రధమ దశలో ఉన్న మొలలను మలబద్ధకము లేకుండా చేయుటకై **స్పోలాక్స్** వాడి ప్రేవుల చలనము క్రమపరచ వలెను. కాని వ్యాధిలో ప్రేవులకు తీవ్రంగా ఒరిపిడి కలిగించే విరేచనకారి ముందులు వాడకూడదు. రక్తస్రావము కలిగినచో **చినియంకో** రోజుకు రెండుసార్లు ఇవ్వ వలెను. **రిపాంటో** పై పూతగా పడుకొనుటకు ముందు లేక విరేచనము తర్వాత చేతికి రబ్బరు తొడుగు వేసి వేలితో అసనము లోపలి భాగములో రాయవలెను. దీని వలన నొప్పి నివారణ అగును. రక్తస్రావము

తగ్గును. అసనము లేదా ముడ్డి లో గాట్లుగా ఏర్పడిన ఫిస్టులా అందురు. ఈ వ్యాధిలో **రిపాంటో** రోజుకు రెండు సార్లు వాడవలెను. మలబద్ధకము కలుగకుండా చూడవలనెను. ఆలివ్ దీకి ఆయిల్, లిక్విడ్ ప్యారాఫిన్ తప్ప మరి ఏ విరేచనకారి ఔషధము వాడకూడదు.

## **గుద భ్రంశము ( Prolapsus Ani)**

ముడ్డి ప్రేగు బయుటకు వచ్చుట. ఈ వ్యాధి సాధారణముగా పోషకాహారము సరిగా అందని పిల్లలకు, గ్రహిణి, అతి విరేచనము కలిగినపుడు సంభవించును. ఇది స్వయముగా లొనికి పోనపుడు **రిపాంటో** వేలికి రాసుకొని లోనికి నెట్ట వలెను. ఆతర్వాత విరేచనానంతరము మరియు పడుకొనుటకు ముందు మళ్లీ రిపాంటో పై పూతగా రాయవలెను.

## **మొటిమలు ( Pimples)**

**రాస్‌జెంట్** 1గ్రైన్ చొప్పున ఉదయము, సాయంత్రము భోజనానంతరము కడుపులోనికి ఇవ్వవలెను. **గీగీ సిరప్** 2 లేదా 3 చెంచాలు రోజుకు 2 సార్లు ఇవ్వ వలెను. విరేచన బద్ధకము లేకుండా చూడవలెను. మొటిమలు కురుపులుగా గడ్డలుగా మారితే **రాన్ జెంట్, ఆల్బ్రో సాంగుతో పాటు హెూవెూప్లెక్స్** భోజనానంతరము ఇవ్వ వలెను. ఇవి పగిలి చీము మొదలైనవి కారినపుడు **రిపాంటోను హీలింగ్ డస్ట్** తో కలిపి కట్టు కట్టవలెను.

మొండి వ్యాధిలో ఆహార నియమాలు పాటించవలెను. రోగి క్రొవ్వు పదార్థములు ఎక్కువగా తీసుకొనకూడదు. మీగడ తీసిన మజ్జిగ, బత్తాయి, నిమ్మ రసము మొదలగునవి వాడవచ్చును. ప్రతి రోజు విహారార్థమై కొంత దూరము నడుచుట అలవాటు చేసుకొన వలెను.

## వాత జ్వరము లేక తీవ్ర కీళ్ల వాతము ( Rheumatic Fever or Acute Rheumatism)

ఈ వ్యాధిలో బాగుగా జ్వరము హెచ్చి కీళ్ల వాపు లేక ఒక్కొక్కప్పుడు హృద్రోగము కూడా సంభవించును. గొంతు నొప్పితో ఇది ప్రారంభమగును. ఆహారము మ్రింగుట కష్టముగా నుండును. టాన్సిల్స్ ఉబ్బి వాపు ఎక్కువై ఎర్రబారును. శ్వాసలో దుర్వాసన కలిగి యుండును. గదువ క్రింది గ్రంధులు ఉబ్బి బాధ పెట్టును. ఇటువంటి రోగులకు **డెసిల్** మాత్రలు రోజుకు 2 లేదా 3 సార్లు **హెూమోప్లెక్స్**తో సహా వాడవలెను. **ఎంట్రాప్స్** నీళ్ళతో కలిపి పుక్కిలి పట్ట వలెను. **రబ్జాన్ మరియు చేసాల్** పై పూతగా రుద్ద వలెను. వాపులు ఉన్నపుడు ఈ మందులు వాడిన ఎడల వెంటనే బాధ నివారణ యగును. జీర్ణము మరియు ప్రేవుల దినచర్య విషయములో తగు శ్రద్ధ తీసుకొనుట అవసరము. రోజుకు ఒక సారి **రిమోరిస్** మాత్రలు వాడిన చాలా అనుకూలముగా నుండును.

## తుంటి నొప్పి ( Sciatica)

ఇది తుంటిలోగల స్కియాటికానరము యొక్క వాపు లేక సమీపములో గల కండరములు మొదలగు వాటి వ్యాధుల ప్రభావము వలన కలుగును. కారణము కనిపెట్టి తగిన చికిత్స చేయవలెను. తాత్కాలిక బాధా నివారణకై **డెసిల్** వాడవచ్చును. **రబ్జాన్** వంటి మందు పైపూతగా బాగా రుద్ది కాపడము పెట్టవలెను. నిద్ర రావడానికి **విటెస్పాన్** వాడవలెను.

## నడుము నొప్పి ( Lumbago)

ఇది నడుము వద్ద పై కండరములు లేక వెన్నుపూసలో గల నరములకు సంబంధించిన వ్యాధి. కండరములకు సంబంధించిన నొప్పిని **డెసిల్** తో నివారించ వచ్చును. కానీ నొప్పికి గల కారణములను గుర్తించి తగిన చికిత్స చేయుట మేలు. **డెసిల్** తాత్కాలిక బాధ నివారణకై వాడి **రబ్జాన్** పైపూతగా వాడవలెను.

## గొంతు నొప్పి వాపు ( Throat Infection)

ఈ వ్యాధిలో గొంతు దురద లేక నొప్పి, వాపు కలిగినపుడు **ఎంట్రాప్స్** నీళ్లతో కడిగి పుక్కిలించవలెను.

వాడు విధానము: ఒక టీ స్పూను మందు తీసుకొని నీళ్లతో కలిపి రోజుకు 2 లేదా 3 సార్లు పుక్కిలించుటకు (పుక్కిలి పట్టుటకు) వాడుచు లోనికి **డెసిల్** క్రమం తప్పకుండా వాడవలెను.

## టాన్సిల్స్ వాపు ( Tonsilities)

ఇది పసిబిడ్డలకు తరచూ వచ్చును. గొంతులో వాపు,

నొప్పి కలిగి ఆహారము, పానీయాలు మ్రింగుట దుర్లభమగును. జ్వరము హెచ్చును.

## వ్యాధి లక్షణాలు

గొంతు పచ్చి పుండువలె నుండును. మ్రింగునపుడు నొప్పి, జ్వరము రావచ్చును. టాన్సిల్స్ వాచి యుండును. నాలుక తెల్లగా నుండును. నోటి నుండి దుర్వాసన వచ్చును. దవడ మూల గ్రంథులు పెద్దవిగా అగును. బాధ ఉండును.

## అతి మూత్రము ( Frequent Urination)

మూత్రకోశ వ్యాధుల వలన, లేదా నరముల బలహీనత వలన రావచ్చును. **నెవోస్** మాత్రలు నరముల బహీనతకు ఇవ్వవలెను. అతిమూత్రము మధుమేహములో కూడా సంభవించును. దానికి **మెర్సినా** మాత్రలు ప్రత్యేక ఔషధము. మూత్రములో శుక్లము పోవుచున్నపుడు **సెంజైన్** మాత్రలు వాడవలెను. మూత్రము బిగుసుకుపోయి నొప్పి కలిగినచో (ఆగినచో) **చినియమ్‌కో** మరియు **తురైకో** మార్చి మార్చి వాడవలెను.

## నిద్రలో మూత్ర విసర్జన

ఇది తరచూ పిల్లలకు వచ్చును. ఇది మంచి అలవాటు కాదు. ఇది నరముల బలహీనత వలన కలుగ వచ్చును. **విటెస్పాన్** భోజనానంతరము రెండు సార్లు వాడి, పడుకొనుటకు ముందు **నెవోస్** వాడవలెను. పిల్లలను బెదిరించుట, తిట్టుట, కొట్టుట మాని

బుజ్జగించి లాలించుట వలన ఈ అలవాటును మాన్ప వచ్చును. రాత్రిపూట నిద్రకు కనీసం 3 గంటల ముందు ఆహారము నివ్వవలెను. మూత్ర విసర్జన చేయించ వలెను.

## పార్శ్వపు నొప్పి

పార్శ్వపు నొప్పిని ఒంటి కణత నొప్పి అనికూడా అంటారు. కొందరికి ఇది తీవ్ర రూపముగా పరిణమించును.

## పార్శ్వపు నొప్పి లక్షణములు

ఇది తలనొప్పి, నొసటికి తాకినచో బాధ కణత మరియు చెక్కిళ్లకు వ్యాపించును. ఒక్కొక్కప్పుడు నొసలు, చెక్కిళ్లు, ముక్కుకు సంబంధించిన ఎముకల్లో (సైనస్) చీము చేరి వాపును (సైనుసైటిస్) కలిగించును. ఈ నొప్పి ఉపశమనమునకై **డెసిల్** దినమునకు మూడుసార్లు - పూటకు రెండు మాత్రల చొప్పున ఇచ్చుట వలన మంచి ఫలితము కలుగును. **విటెస్పాన్** కొద్ది విరామముతో ఇచ్చిన యెడల తాత్కాలిక బాధ నివారణ అగును. బాధ తీవ్రమైనప్పుడు రోగిని చీకటి గదిలో ఉంచవలయును. మలబద్ధకము నివారించ వలయును. మానసిక శారీరక శ్రమ లేకుండ చూడవలయును. కొవ్వు పదార్థములు లేదాసరిపడనిఇతర పదార్థములు తీసికోకుడదు. నిదుర రాని పక్షమున **విటెస్పాన్** ఈయ వచ్చును. తెరలు తెరలుగా వచ్చునపుడు దానిని నివారించుటకు అప్పుడప్పుడు **గ్యాస్ట్రోమోన్** మరియు **విటెస్పాన్** ఒక్కొక్క మాత్ర కలిపి దినమునకు మూడు సార్లు ఈయవలెను. **హెర్బిటార్స్** క్రమము తప్పకుండా ఇచ్చినచో రోగము మరల

రాకుండ నిరోధించును. దృష్టి దోషములు కూడ దీనికి కారణము కావచ్చును. అట్టి సందర్భంలో తగిన కళ్ళజోడు వాడవలెను. **సైనుసైటిస్** ఉన్నచో ముక్కు, గొంతు, చెవి **( ENT Surgeon)** సర్జనును సంప్రదించి ఆంట్రన్ వాష్ చేయించవలెను.

## వ్యాధి లక్షణములు

వాకర, వాంతి, దృష్టిలో అంతరాయము, వికారముతో కూడిన ఒక విధమైన తలనొప్పి ఇది. ఇది మాటి మాటికి తీవ్రరీతిలో వచ్చుచుండును. మొదట సాధారణముగ ఒకవైపు కణత భాగమున నుండి తర్వాత రెండవ వైపు వ్యాపించును. సాధారణముగ తలనొప్పికి ముందు ఏవో ఆకారములు లేదా మిధ్యా జ్ఞానము భాసించవచ్చును. లేక అస్వస్థత కలుగవచ్చు. ఒక్కొక్కప్పుడు ఏమియు లేకనే ఈ నొప్పి రావచ్చు. ఈ విధముగ బాధపడువారిలో చాలా మందికి నిదుర వచ్చినచో తలనొప్పి బాధ తగ్గి నిదుర లేచినంతనే స్వస్థత కలుగును. నొప్పి కలుగు విరామ సమయములో మార్పు కూడ కలుగవచ్చు.

# చతుర్థ భాగము
# వ్యాధుల వర్గీకరణము - ఔషధములను నిర్ణయించు విధానము

**వ్యాధుల వర్గీకరణము.**

అ) 1. శారీరక, మానసిక వ్యాధులని రెండు విధములు. మానసిక వ్యాధులకు ఓదార్పు, సలహాలు, అనుకూల వాతావరణ కల్పనము. చిత్తశాంతిని కల్పించే ఔషధములు అవసరము.

2. శారీరక వ్యాధులు - వివిధ అవయవములు - మూత్రపిండము కాలేయము - గ్రంథులు మొదలగువానికి ఉపద్రవము కలిగినచో అవి సక్రమముగా పనిచేయవు. దీనికి ఔషధ చికిత్స అవసరము.

ఆ) తీవ్ర వ్యాధులు, దీర్ఘవ్యాధులు

తీవ్ర వ్యాధులలో నిమోనియా, అతివిరేచనము మొదలగునవి. వీటికి తక్షణమే చికిత్స చేయవలెను.

దీర్ఘ వ్యాధులు అంతగా తీవ్రదశలో నుండనివి. శరీరమున ఇవి దీర్ఘకాలము వరకు నిలిచియుండును. తీవ్ర ఉపద్రవమును సంభవింపజేయును. మేహవ్యాధి, క్షయవ్యాధి.

ఇ) పుట్టుకతో వచ్చు వ్యాధులు

అంగవైకల్యము, గర్భిణీ స్త్రీలకు మూడు నెలలలోపల ఔషద

సేవ  వలన సంభవించు దోషములు.

పుట్టుక తర్వాత వచ్చు వ్యాధులు

ఎ) గాయములు (దెబ్బల వలన లేక కాలుట వలన కలిగినవి)

బి) క్రిముల దోషముల వలన కలుగు అంటువ్యాధులు: క్షయ, నిమోనియా, ఎలిక పురుగులు - విరేచనాలు మొదలగునవి.

సి) వాపునకు సంబంధించిన రోగములు

కీళ్ళనొప్పులు

డి) పోషక ఆహార లోపము వలన కలుగు వ్యాధులు విటమిన్ లోపము వలన కలుగునవి బెరిబెరీ, స్కర్వీ, రేచీకట్లు.

ఇ) ప్రోటీనుల లోపము వలన కలుగునది కాళ్ళు, ముఖము ఉబ్బుట.

ఎఫ్) క్యాన్సరుకు సంబంధించిన వ్యాధి, ల్యుకేమియా.

జి) గ్రంథులకు సంబంధించిన వ్యాధులు.

మధుమేహము, థైరాయిడ్ హెచ్చు తగ్గు.

హెచ్) ఔషధములు దుర్వినియోగము వలన కలుగునవి

1. అనుచితముగా వాడుట

2. మోతాదును ఎక్కువ లేక తక్కువగా వాడుట.

3. అవసరమునకు మించిన ఔషధ సేవ.

4. అనవసరముగా మందులు వాడుట.

వీటి వలన కొన్ని దేహ వికారములు కలుగును మూత్ర పిండము,

కాలేయము, ఎముకలకు ఉపద్రవము కలుగుట.

ఈ) శరీరాంగములకు సంబంధించినది.

1) చర్మ సంబంధించిన వ్యాధులు ఉ॥ పుండ్లు, గడ్డలు, ఇతర చర్మవ్యాధులు.

నేత్ర వ్యాధులు, విరేచనములు, మూత్రవ్యాధులు

2) సిస్టమ్‌కు సంబంధించినవి.

కడుపు పేగులకు సంబంధించినవి.

అన్నద్రవశూల, సరములకు సంబంధించినవి, మూర్ఛ, రక్తపోటు.

గుండెకు సంబంధించినవి - గుండెపోటు.

3) ఊపిరితిత్తులు - ఉబ్బసము, క్షయ

మూత్రపిండాల వ్యాధి - నంజు, ముఖము ఉబ్బుట

కాలేయ వ్యాధి - కడుపులో నీరు, నంజువ్యాధి.

ఎముకలకు సంబంధించిన వ్యాధి - రక్తహీనము, రికెట్సు

గర్భకోశ వ్యాధి - ఋతుశూల, అతిస్రావము.

కుసుమ వ్యాధి.

చెవి, ముక్కు, గొంతు వ్యాధులు - (ఇ.ఎన్.టి.)

స్త్రీ పురుష వ్యాధులు.

**ఔషధముల నిర్ణయించు విధానము**

తీవ్ర దశలో తక్షణ చికిత్స అవసరము. లేనిచో ఉపద్రవములు సంభవించి దీర్ఘవ్యాధులుగా మారవచ్చు.

ప్రమాదకరమైన రోగ పరిస్థితిలో నిమోనియా, గనేరియాకు స్వల్పకాల చికిత్స సరిపోవును (వారముదినముల వరకు)

దీర్ఘవ్యాధులలో - చికిత్స నెలల తరబడి అవసరము.

క్షయలో ఒటిన్నర సంవత్సరములు.

కుష్ఠువ్యాధి 4 నుండి 8 సంవత్సరములు. ప్రత్యేక కిమోథెరఫీ చేయవలసి ఉండును.

అన్ని దీర్ఘవ్యాధులలో బలహీనత కలుగును. కనుక టానిక్, మందులు, సులభముగా జీర్ణమగు ఆహారము, బలవర్ధక ఔషధములు కోలుకొను స్థితిలో అవసరము.

మందు అవసరమైనంత కాలము వరకు తగిన మోతాదులో వాడనిచో ఎన్నియో ఉపద్రవములు కలుగవచ్చును.

**సూచన**

1. బలవర్ధక ఔషధములలో **ఆల్ఫోసాంగు** ముఖ్యమైనది.

2. జీర్ణక్రియపై ప్రబావము కలిగించు మందులు.

**చినియంకో, డయాసిస్, గ్యాస్ట్రోమోన్, హెర్‌బిటార్స్, కైనోటోమిన్, మ్యాగాసైన్, సాల్ఫాస్, స్ఫోలాక్స్**

**3.** నరముల వ్యవస్థపై పని చేయు ఔషధములు

**ఆగార్క్యో, ఎమిగ్లియా, డెసిల్, నెవోస్, సెన్‌జైన్, విటెస్పాన్**

4, రక్తము పై ప్రభావము కలిగించెడు ఔషధములు

**ఆల్ఫోసాంగు, హెమో ప్లెక్స్ అయోబిన్, మెడిట్యాబ్,**

**రాస్‌జెంట్ హెర్బ్పెసల్ఫ్**

**5.** శ్వాస కోశము పై పనిచేయు ఔషధములు

**డాంజీన్, డెస్మా, కాఫ్లీన్ , మెడిట్యాబ్**

6. మూత్రకోశము పై పని చేయునవి: **నెవోస్, తురైకో**

7. రక్త ప్రసారముపై పనిచేయునవి

**ఎమిగ్లియా, ఆరేటినం, గాంఢ్రికో**

8. గర్భకోశమును ప్రభావింతము చేయునవి

**ఆరేటినం, బ్రహ్మడిన్, చినియంకో**

**గమనిక:** తీవ్ర వ్యాధులలో మందులను విడిగా కానీ, వేరే మందులతో కలిపి గానీవాడినచో నివారణయగును. తీవ్ర వ్యాధి వలన శరీరము క్షీణించినచో పోషకాహారయు మరియు జీర్ణశక్తి, కోలుకొను సమయములో గమనించుట అవసరము.

ఔషధముల ప్రభావము, శరీర తత్వము, అవయవములు పని చేయు శక్తి, పోషకాహారము పై ఆధారపడి ఉండును. వైద్యుని కృషి, సాఫల్యత, శాస్త్రీయ విజ్ఞానము, రోగ తత్వ పరిజ్ఞానము, ఔషధ గుణముల పరిజ్ఞానము, రోగ చికిత్సకు తగిన ఔషధముల నిర్ణయముపై ఆధారపడి యున్నది.

**వైద్యము ఒక శాస్త్రము కానీ చికిత్స ఒక నైపుణ్యము**

వైద్యుడు శాస్త్ర, సిద్ధాంత, ఆచరణ ప్రయోగ పరిజ్ఞానము కలిగి యుండవలెను.

చికిత్సకు ముందు రోగకారణ పరిజ్ఞానము అవసరము. సమగ్ర పరీక్ష, పరిశీలనా దృష్టి, రోగ తీవ్ర దశలో అధికమైన శ్రద్ధ అవసరము.

**మందులిచ్చుట:**

రోగి వయసును బట్టి మోతాదును నిర్ణయించవలెను.

పిల్లలకు లివర్ ఎన్‌జైము సిస్టం సరిగా పని చేయదు కనుక మోతాదు తగ్గించ వలెను. ఇదే విధముగా వృద్ధులకు కూడా.

రెండవ భాగములో నిర్ణయించబడిన మోతాదు 20 నుండి 60 ఏళ్ల వయసుగల వ్యక్తులకు వర్తించును.

పది సంవత్సరముల వయసు వారికి అందులో సగము వాడవలెను.

ఐదు సంవత్సరముల వయసు వారికి అందులో 1/4 వంతు వాడవలెను.

పసిబిడ్డలకు మాత్రలుగాని చూర్ణము గానీ యధాతథము గా ఇవ్వకూడదు. వాటిని బలవంతముగా ఇచ్చినను వాంతి కావచ్చును. అందువలన వారికిఇచ్చు ఔషధములో తేనె లేదా

సిరప్ కలిపి ఇవ్వవలెను. విరేచనములకు ప్రత్యేక ఔషధములు ఇచ్చి డీ హైడ్రేషన్ టాక్సీమియా వైపు శ్రద్ధ వహించవలెను.

పైపై నొప్పులకు (తలనొప్పి, కీళ్ల నొప్పులు) **డెసిల్,** అయితే తెరలు తెరలుగా వచ్చు కడుపు నొప్పికి, విరేచనములకు, టైఫాయిడ్ కు **డెసిల్** వాడకూడదు. 12 సం॥ లోపు పిల్లలకు అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలోనే **డెసిల్** వాడవలెను.